అనుదినం... జనస్వరం
www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం17-10-2024
సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 288 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు చుక్కెదురు

డీవోపీటీ ఆదేశాలకనుగుణంగా రిలీవ్ కావాల్సిందే



పిటిషన్లు కొట్టివేత

రిలీవైన వారి స్థానాల్లో పలువురు ఐఏఎస్‌లకు అదనపు బాధ్యతలు

వివరాలు 14లో

ఇచ్చేదెంత..పెట్టేదెంత?

అర్ధాకలితో గురుకుల విద్యార్థులు

సర్కారు ధరలకు, మార్కెట్ రేట్లకు భారీ వ్యత్యాసం

సప్పిడి భోజనం..నీళ్లచారే దిక్కు

పౌష్టికాహారలోపంతో అనారోగ్య సమస్యలు

మెనూ ఘనం-వడ్డించేది శూన్యం



గురుకులాల్లో సీటురాగానే విద్యార్థుల తల్లిదండ్రులు ఎగిరి గంతేస్తారు. తమ బిడ్డల భవిష్యత్‌ను కండ్లముందు ఊహించుకుంటారు. బాగా చదువుకొని, ఉన్నత స్థితిలో ఉండాలని ఆకాంక్షిస్తారు. ఇక్కడి వరకు ఓకే. కానీ గురుకులాల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయి? విద్యార్థుల కష్టాలేంటి? వీటిని తెలుసుకొనేందుకు 'నవతెలంగాణ ప్రతినిధి' క్షేత్రస్థాయి పర్యటన చేశారు. అక్కడి వాస్తవ పరిస్థితుల్ని చూసి, గుండె చెదిరి కన్నీళ్లుసుడిగుండాలుగా మారాయి. విద్యార్థులకు పెడుతున్న తిండి మొదలు, వాష్‌రూంల వరకూ అన్నీ సమస్యలే. ఎక్కడ తింటున్నారు...ఎక్కడ కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు...ఎక్కడ పడుకుంటున్నారో పరిశీలిస్తే హృదయం బరువెక్కడం ఖాయం. గురుకులాల్లో విద్యార్థులకు పెట్టే తిండికి సర్కారు ప్రత్యేక మెనూను రూపొందించింది. అది అక్కడి గోడలమీద రాసి ఉంటుంది. చూసినవాళ్లు 'ఆహా' అనుకోవడం ఖాయం. కానీ ఆ మెనూ గోడమీది రాతకే పరిమితం. విద్యార్థులకు పెట్టే అల్పాహారం, భోజనం వేరు. సప్పిడి భోజనం, నీళ్లచారే అక్కడి విద్యార్థుల కడుపులు నింపుతున్నాయి. ఫలితంగా ఎదిగే వయసులో ఉన్న విద్యార్థులు తీవ్రమైన పౌష్టికాహారలోపంతో అస్వస్థతల పాలవుతున్నారు. ఇది కొత్తగా వచ్చిన సమస్య కానేకాదు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి ఇదే పరిస్థితి. పేరుకోసం, ఏదో చేశామని గొప్పలు చెప్పకోవడం కోసం కనీస సౌకర్యాలు, వసతులు లేని భవనాల్లో గురుకులాలను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు గురుకులాల మెనూ మారలేదు. కానీ ఉప్పు, పప్పు సహా నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం నాలుగింతలు పెరిగాయి. పాత రేట్లకే వండి పెట్టాలంటే, అక్కడి 'మాస్టర్ల'కు చుక్కలు కనిపిస్తున్నాయి.

ఎస్.వెంకన్న

రాష్ట్రంలో ఆరేండ్ల కాలంలో నిత్యావసర సరుకుల ధరలు జెట్‌స్పీడ్‌తో దూసుకెళ్లాయి. బహిరంగ మార్కెట్‌లో ఏది ముట్టుకున్నా మండిపోతున్న పరిస్థితి. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థుల మెనూ చార్జీలు మాత్రం ఆరేండ్లుగా పెరగలేదు. 2018లో నిర్ధారించిన 'డైట్'నే ఇప్పటికీ కొనసాగించటం ఆందోళన కలిగించే అంశం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల విద్యార్థులకు నెలవారీ డైట్ చార్జీలను పెంచుతూ 2018లో అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఐదు నుంచి ఏడో తరగతి విద్యార్థులకు నెలకు రూ. 950గా నిర్ధారించింది. అంటే ఒక్కో విద్యార్థికి రోజుకు కేటాయించింది రూ. 31 మాత్రమే. ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి ఒక్కో విద్యార్థికి నెలకు రూ.1100 అని ప్రకటించింది. ఒక్కో విద్యార్థికి ఇక్కడ రూ.35కి మించి కేటాయించలేదు. ఇంటర్ విద్యార్థులకు నెలకు రూ.1500 అని చార్టులో పేర్కొంది. దాని ఆధారంగానే విద్యార్థులకు ప్రతి రోజు మెనూలో ఏమేం వడ్డించాలి అనే విషయంపై మార్గదర్శకాలు విడుదల చేసింది. ఆరేండ్ల నాటి డైట్ చార్జీల ఆధారంగానే నేటికీ అదే తరహా మెనూను వడ్డించటం నిర్వాహకులకు కత్తిమీది సాములా తయారైంది. వాస్తవానికి చిన్న హోటల్‌కెళ్లి టిఫిన్ చేయడానికి కూడా రూ.30 సరిపోవడం లేదు. దాంతో పిల్లలకు రోజులో రెండు పూటలా భోజనం, టిఫిన్, పాలు అందించడం ఎలా సాధ్యమో ఏలికలే చెప్పాలి.

విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్ధారించిన మార్గదర్శకాలకనుగుణంగా డైట్ చార్జీలను పెంచాలనే ఆలోచన సర్కారు చేయటం లేదు. దీంతో ఆహార నాణ్యతపై ప్రభావం పడుతున్నది. ఫలితంగా సాయంత్రం స్నాక్స్, అరటిపండ్లు, గుడ్లు, చికెన్‌ను అందించాల్సిన దానికంటే తక్కువగా ఇస్తున్నారు. చాలాచోట్ల మెనూ నుంచి వాటిని తప్పించారు. కేటాయించిన డబ్బులు, పెరిగిన ధరల మధ్య తీవ్ర వ్యత్యాసం ఉండటంతో ఏరోజుకారోజు నెట్టుకురావటమే నిర్వాహకులకు అలవాటుగా మారింది. ఆదివారం- టిఫిన్‌లో పూరి, ఉల్లి, బఠానీ కుర్మాతో పాటు వేరుశనగ చిక్కీ, మధ్యాహ్నం భోజనంలో చికెన్ కర్రీ, తాలింపు అన్నం, పెరుగు, గోంగూర ...6లో

ఈ ధరలతో మెనూ ఎలా?

నిత్యావసర సరుకులు(కేజీ/లీటర్)	సర్కారు ఇస్తున్న రేటు	మార్కెట్‌లో ప్రస్తుత ధరలు
మంచినూనె	రూ.64	రూ.120 -రూ.140
ఉల్లి	రూ.13	రూ.60
కూరగాయలు	రూ.15	రూ.60(ఇంతకు తక్కువ ఏదీ లేదు)
చికెన్	రూ.140	రూ.260
మటన్	రూ.340	రూ.800
గుడ్లు	రూ.3	రూ.6
కందిపప్పు	రూ.70	రూ.160
కారంపొడి	రూ.150	రూ.350
పాలు	రూ.42	రూ.60 (ప్యాకెట్ పాలు)
వంటగ్యాస్ (కమర్షియల్)	రూ.500	రూ.1200

ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్

ఆరు పంటలకు ఎంఎస్పీ



రూ.2,642 కోట్లతో వారణాసిలో రైల్-రోడ్ బ్రిడ్జ్ : కేంద్ర మంత్రివర్గం ఆమోదం

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. అనంతరం నేషనల్ మీడియా సెంటర్ (ఎన్ఎంసి)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మంత్రివర్గ నిర్ణయాలు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం (డీఏ), పింఛన్ దారులకు డియర్ నెస్ రిలీఫ్ (డీఆర్)ల అదనపు వాయిదా (ఇన్‌స్టాల్‌మెంట్)ను జులై 1 నుంచి ...13లో



ఆధునిక మీడియాలో కంటెంటే కీలకం

ప్రజాసమూహాలతో మెరుగైన సంబంధాలుండాలి

టెక్నాలజీని అందిపుచ్చుకుంటేనే రాణించడం సులువు

సృజనాత్మక ఆలోచనలతోనే ప్రత్యేక గుర్తింపు : నవతెలంగాణ వర్క్‌షాపులో మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్

5లో..



డీ ఫాల్టర్లకు ధాన్యం కేటాయించం

డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డీ ఫాల్టర్లకు ఈ సీజన్లో ధాన్యం కేటాయించబోమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ధాన్యం కొనుగోలుపై సబ్ కమిటీ రెండవ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ డీఫాల్టర్లు బియ్యాన్ని మొత్తం త్వరితగతిన ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. వారి విషయంలో కఠిన వైఖరి అవలంబించాలని నిర్ణయించినట్టు తెలిపారు. సన్న వడ్లు 100 కేజీలు మిల్లింగ్ చేస్తే 58 కిలోల బియ్యం వస్తుందనీ, 100 కేజీల దొడ్డు ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే 67 కేజీల బియ్యం వస్తుందని మిల్లర్లు తెలిపారు. రవాణా, కస్టడీ, మిల్లింగ్ చార్జీల విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించిందని మిల్లర్లు సబ్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. కమిటీ సభ్యులైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబులు ఆన్‌లైన్‌లో సమావేశమయ్యారు. కార్యక్రమంలో ...13లో

నెలాఖరుకు రేషన్ కార్డు లేని రైతుల రుణమాఫీ

ఆయిల్‌పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

24 గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించే ఏర్పాటు : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండలో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వివరాలు 13లో

10 నెలల్లో రూ.80,500 కోట్ల అప్పులు



హామీలు తీర్చలేదు! ప్రాజెక్టులు కట్టలేదు!!

తెస్తున్న అప్పు ఎవరి జేబుల్లోకి వెళ్లినట్టు?

రేవంత్‌రెడ్డి సర్కారు పదినెలల పాలనపై కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రేవంత్ కుర్చీ ఎక్కిన రోజు నుండి తెచ్చిన మొత్తం అప్పులు రూ. 80,500 కోట్లు. 10 నెలల్లో 80,500 కోట్ల రికార్డు అప్పులు! అప్పు- తప్పు అన్నోళ్లని ఇప్పుడు దేనితో కొట్టాలి? ఎన్నికల హామీలేవీ తీర్చలేదు! ఏ కొత్త సాగునీటి ప్రాజెక్టు కట్టలేదు!! మరి ముఖ్యమంత్రి తెస్తున్న అప్పు ఏమైనట్టు ? రూ.80 వేల కోట్ల ధనం ఎవరి జేబులోకి వెళ్లినట్టు ? బడా కాంట్రాక్టర్ల బిల్లులకే ధారాదత్తం చేస్తున్నారా ? కమీషన్ల కోసం కక్కుర్తి పడే అప్పులు తెస్తున్నారా? అప్పు శుద్ధ తప్పు అని ప్రచారంలో ఊదరగొట్టి.. అవే అప్పుల కోసం ముఖ్యమంత్రి పాకులాడటమేంటి?' అంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కె.తారకరామా రావు రేవంత్‌రెడ్డి సర్కారు పదినెలల పాలనపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టారు. బుధవారం ఈ మేరకు ఎక్స్‌వేదికగా ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో అప్పులు తీసుకుని ప్రాజెక్టులు కట్టామనీ, ప్రతిపైసాతో మౌలిక సదుపాయాలు పెంచామని తెలిపారు. తీసుకున్న రుణంతో దశాబ్దాల కష్టాలు తీర్చామని పేర్కొన్నారు. 'ముఖ్యమంత్రి తెస్తున్న అప్పుల "అడ్రస్" ఎక్కడ? రుణమాఫీ చేయకుండా, రైతుభరోసా వేయకుండా, ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టకుండా, నెలలపాటు జీతాలు ఇవ్వకుండా ఇన్ని వేల కోట్ల రూపాయలను ఏం చేశారు? అని ప్రశ్నించారు. ఆ డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయని నిలదీశారు. రాష్ట్ర సంపద ...13లో



మేం తీసుకున్న రుణాలు రూ.49,618 కోట్లు

బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు, వడ్డీలకు రూ.56,440 కోట్లు చెల్లించాం


కావాలంటే లెక్కలు చూసుకో : మాజీమంత్రి కేటీఆర్ కు డిప్యూటీ సీఎం భట్టి కౌంటర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలో (ఈ నెల 15 వరకు) తీసుకున్న మొత్తం రుణాలు రూ.49,618 కోట్లని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పాత అప్పులు, వడ్డీల కోసమే ఇప్పటి వరకు రూ.56,440 కోట్లు చెల్లించినట్టు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అప్పులు, చేపట్టిన ప్రాజెక్టులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మాజీమంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం ఘాటుగా సమాధాన మిచ్చారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు చేసిన అప్పులు, ఖర్చు తదితర అంశాలను భట్టి విక్రమార్క ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన మూలధన వ్యయం రూ.21,881 కోట్లని డిప్యూటీ సీఎం చెప్పారు. రుణమాఫీ, రైతు భరోసా, చేయూత, విద్యుత్, బియ్యం, గ్యాస్ రాయితీలు, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, స్కాలర్‌షిప్‌లు, ఆర్టీసీ, కల్యాణలక్ష్మి పథకాల కోసం రూ.54,346 కోట్లు ఖర్చు చేసినట్టు వివరించారు. ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగుల జీతాల చెల్లింపులు చేస్తున్నట్టు తెలిపారు.

ఒమర్ అనే నేను..

జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం



డిప్యూటీ సీఎంగా సురిందర్ కుమార్..ఐదుగురు మంత్రులతో క్యాబినెట్

హాజరైన సీపీఐ(ఎం) అగ్రనేత ప్రకాశ్ కరత్, సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా, రాహుల్, ప్రియాంక, అఖిలేశ్, కనిమొళి

శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో ఐదుగురు మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వారితో ప్రమాణస్వీకారం చేయించారు. మొత్తం ఆరుగురు మంత్రులలో ఒమర్ సహా ముగ్గురు కాశ్మీర్ ప్రాంతానికి, మిగిలిన వారు జమ్మూకు చెందిన వారు. శ్రీనగర్‌లోని షెరీ కాశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సీపీఐ(ఎం) అగ్రనేత ప్రకాశ్ కరత్, సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా, సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్, డీఎంకే నుంచి కనిమొళి తదితరులు హాజరయ్యారు. ప్రమాణస్వీకారం చేసిన మంత్రులంతా నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన వారే. కాంగ్రెస్‌కు ఒక మంత్రి పదవి ఇవ్వజూపగా ఆ పార్టీ ...3లో

శుభకార్యానికి వెళ్లి తిరిగొస్తూ..

అతివేగంతో చెట్టును ఢీకొట్టి వాగులో పడిన కారు

అక్కడికక్కడే ఏడుగురు మృతి

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గేటు సమీపంలో ఘటన

13లో.



శామ్‌సంగ్ కార్మికుల పోరాటం చారిత్రాత్మక విజయం



కార్మికుల డిమాండ్లకు ప్రభుత్వం అంగీకారం

సమ్మె విరమణ

కార్మికులకు సీఐటీయూ అభినందనలు

వివరాలు 3లో

ఆరోగ్య బీమాపై జీఎస్టీ పిడుగు

18 శాతం వసూలు చేస్తోన్న కేంద్రం | తగ్గించాలంటున్న ప్రజలు, ప్రతిపక్షాలు

నవంబర్ 24న జీఎస్టీ కౌన్సిల్ భేటీలో చర్చ ?



మన దేశంలో ఆరోగ్య బీమా పాలసీదారులపై జీఎస్టీ పిడుగు పడనుంది. పాలసీ తీసుకోవాలంటేనే మధ్య తరగతి ప్రజానీకం ఆమడ దూరం పారిపోతున్నారు. పాలసీదారులు తమ ప్రీమియం చెల్లింపులపై ఏకంగా 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి రావడమే దీనికి కారణం. అమెరికా, బ్రిటన్, దక్షిణాఫ్రికా దేశాలలో ఆరోగ్య బీమా పాలసీలపై చెల్లిస్తున్న పన్ను కంటే ఇది చాలా ఎక్కువ. ఉదాహరణకు మన దేశంలో వార్షిక ప్రీమియం రూ.52,076 అయితే దానికి అదనంగా జీఎస్టీ రూపంలో రూ.9,374 చెల్లించాల్సి వస్తోంది. ఆరోగ్య బీమా అవసరమే. అయితే దానిని ప్రభుత్వం అత్యంత ఖరీదైనదిగా, సామాన్యులు భరించలేనిదిగా మార్చేస్తోంది. ఆరోగ్య, టర్మ్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై ఈ స్థాయిలో జీఎస్టీని వసూలు చేయడాన్ని ప్రజానీకం సామాజిక వేదికల ద్వారా నిరసిస్తోంది. వచ్చే నెలలో జరిగే జీఎస్టీ మండలి సమావేశంలో దీనిపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

న్యూఢిల్లీ : మన దేశంలో ఆరోగ్య బీమా చేయించుకునే వారి సంఖ్య తక్కువగానే ఉంటోంది. వయసు పెరిగిన కొద్దీ ప్రీమియం కూడా పెరుగుతుంటుంది. దీంతో చాలా మంది దాని వైపు దృష్టి సారించడం లేదు. ప్రస్తుతం జీడీపీలో బీమా ప్రీమియం నాలుగు శాతంగా ఉంది. 2021-22లో అది 4.2 శాతంగా ఉండేది. అప్పుడు ప్రపంచ సగటు 7 శాతం. దీనిని బట్టి చూస్తే భారత్‌లో జీడీపీలో బీమా ప్రీమియం రేటు చాలా తక్కువగా ఉన్నదని అర్థమవుతుంది. మన దేశంలో ప్రజలకు సామాజిక భద్రత లభించడం లేదు. ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్య సదుపాయాలు స్థిరంగా ఉండవు. ఆరోగ్య, టర్మ్ ఇన్సూరెన్స్‌పై అదనంగా 18 శాతం పన్ను విధించడంతో బీమా చేయించుకునే వారి సంఖ్య మరింత తగ్గిపోతోంది. బీమా ఉత్పత్తులపై జీఎస్టీ రేటును తగ్గిస్తే ఇన్సూరెన్స్ ప్రీమియంలపై పెట్టే ఖర్చు బాగా తగ్గుతుందని పన్ను నిపుణుడు సందీప్ అగర్వాల్ చెప్పారు.

చర్చోపచర్చలు జరిగినా...

టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలు కేవలం బీమాకు మాత్రమే పరిమితమవుతాయి. యూనిట్‌తో అనుసంధానమైన బీమా పాలసీల (యూఎల్ఐపీలు) మాదిరిగా అవి ఎలాంటి రిటర్న్‌లు ఇవ్వవు. బీమా పాలసీలపై 18 శాతం జీఎస్టీ విధించడాన్ని ప్రతిపక్షాలు, సాధారణ ప్రజలు వ్యతిరేకిస్తున్నప్పటికీ బీజేపీ ప్రభుత్వం మాత్రం దానిని తొలగించడం కానీ లేదా తగ్గించడం కానీ చేయడం లేదు. బీమా ప్రీమియంలపై జీఎస్టీ అధికంగా ఉండడాన్ని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కూడా వ్యతిరేకించారు. ఇది జీవితంలో ఎదురయ్యే అనిశ్చితులపై పన్ను విధించడంతో సమానమని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాసిన లేఖలో గడ్కరీ వ్యాఖ్యానించారు. 2017 జులై1న జీఎస్టీ విధానం అమలులోకి వచ్చింది. రేట్లను తగ్గించే విషయంపై అనేక దఫాలుగా సంప్రదింపులు జరిగినప్పటికీ పెద్దగా ప్రయోజనం కలగలేదు.

పన్ను చెల్లింపుదారులను పట్టించుకోరా?

జీఎస్టీ విధింపును 'పన్ను ఉగ్రవాదం'గా పలువురు ప్రతిపక్ష ఎంపీలు అభివర్ణించారు. గత మూడు సంవత్సరాలలో ఆరోగ్యం, రీఇన్సూరెన్స్‌లపై జీఎస్టీ రూపంలో కేంద్రానికి రూ.24,500 కోట్ల ఆదాయం సమకూరింది. బీమా పాలసీదారులపై మాత్రం ఆర్థిక భారం పడింది. గత నెల 9న జరిగిన జీఎస్టీ మండలి సమావేశంలో ఈ అంశంపై చర్చ జరుగుతుందని భావించినప్పటికీ అది వాయిదా పడింది. వచ్చే నెల 24న జరిగే తదుపరి సమావేశంలో ఈ అంశం చర్చకు వచ్చే అవకాశం ఉంది. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారికి ఐదు లక్షల రూపాయల వరకూ వైద్య ఖర్చులు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీ పీఎం-జేఏవై) పథకాన్ని తీసుకొచ్చింది. ఆదాయంతో నిమిత్తం లేకుండా దీనిని 70 సంవత్సరాలు, ఆ పైబడిన వృద్ధులందరికీ వర్తింపజేస్తూ ...13లో

తొలిసారిగా ప్రభుత్వాస్పత్రుల్లో ఐవీఎఫ్ సేవలు

- వంద జంటల్లో 30 జంటలకు సంతానలేమి సమస్యలు
- మారిన జీవనశైలితో స్త్రీ, పురుషుల్లో పెరుగుతున్న ఇబ్బందులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలో తొలిసారి ప్రభుత్వ దవాఖానాల్లో ఐవీఎఫ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. గాంధీ హాస్పిటల్‌లోని ఫర్టిలిటీ సెంటర్‌లో ఐవీఎఫ్ సౌకర్యాన్ని వైద్యారోగ్యశాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం వంటి ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోనూ ఫర్టిలిటీ సెంటర్లను, ఐవీఎఫ్ సేవలను ప్రారంభించేందుకు కసరత్తు చేస్తోంది. సంతానలేమి సమస్యతో బాధపడుతున్న దంపతులకు ఇది ఓ రకంగా భారీ శుభవార్త అని డాక్టర్లు చెబుతున్నారు. లక్షల రూపాయలు ఖర్చయ్యే ఐవీఎఫ్ సేవలు, ఉచితంగా అందనుండడమే ఇందుకు కారణం అంటున్నారు. రాష్ట్రంలో యువతకు సంతాన సమస్యలు పెద్ద తలనొప్పిగా మారాయి. ప్రతి వంద జంటల్లో 30 నుంచి 40 జంటలు ఏదో ఒక స్థాయి ఇన్‌ఫర్టిలిటీ సమస్యను ఎదుర్కొంటున్నాయి.

ప్రభుత్వ దవాఖాన్లలో ఇన్‌ఫర్టిలిటీకి ట్రీట్‌మెంట్ అందించే సౌకర్యాలు లేకపోవడం, ప్రయివేటు హాస్పిటళ్లలో రూ.లక్షల్లో చార్జీలు వసూలు చేస్తుండడంతో ఎంతో మంది మానసికంగా, ఆర్థికంగా కుంగిపోతున్నారు.

మారిన జీవనశైలితో ఆడ, మగ ఇద్దరిలోనూ ఇన్‌ఫర్టిలిటీ ప్రాబ్లమ్స్ పెరిగాయి. పిల్లలు పుట్టకపోవడంతో కొత్త జంటలు మానసిక వేదనను అనుభవిస్తున్నాయి. ఈ సమస్య తీవ్రత దృష్ట్యా ప్రభుత్వ దవాఖాన్లలో ఫర్టిలిటీ సెంటర్లు పెడుతామని 2017లో గత ప్రభుత్వం ప్రకటించింది. 2023 వరకూ ఒక్క గాంధీలో మాత్రమే ఫర్టిలిటీ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఐవీఎఫ్ చేయడానికి కావాల్సిన రీఏజెంట్స్, మెడిసిన్ ఇవ్వకపోవడం, ఎంబ్రయాలజిస్టును నియమించలేదు. దీంతో ఈ సెంటర్ ఒక్కరికి కూడా ఐవీఎఫ్ చేయలేకపోయింది. నెల రోజుల క్రితం గాంధీ హాస్పిటల్‌లో పర్యటించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా దృష్టికి అధికారులు ఈ విషయాన్ని తీసుకొచ్చారు. దీంతో ఆయన ఎంబ్రయాలజిస్టును నియమించాలనీ, అవసరమైన పరికరాలు, ఔషధాలు కొనుగోలు చేయాలని హెల్త్ సెక్రెటరీని ఆదేశించారు. అంతేకాదు, సమస్య తీవ్రత దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా ఫర్టిలిటీ, ఐవీఎఫ్ సేవలను అందుబాటులో తీసుకొచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గాంధీతో పాటు పేట్లబుర్జు హాస్పిటల్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లా కేంద్రాల్లోని హాస్పిటళ్లలోనూ సెంటర్ల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ సెంటర్లు ప్రారంభించాక, మిగిలిన ఉమ్మడి జిల్లా కేంద్రాలకూ ఫర్టిలిటీ, ఐవీఎఫ్ సేవలను విస్తరించే యోచనలో ప్రభుత్వం ఉందని అధికారులు చెబుతున్నారు.

కనీసం ఏడాది పాటు లైంగిక జీవితం గడిపినా, గర్భం దాల్చకపోతే ఇన్‌ఫర్టిలిటీ సమస్య ఉన్నట్టుగా డాక్టర్లు చెబుతున్నారు. మన దేశంలో ఈ సమస్య వేగంగా పెరుగుతోంది. దంపతులపై ఇది సామాజికంగానే కాకుండా ఆర్థికంగా కూడా ప్రభావం చూపుతోంది. అయితే, ఇంతకుముందు సంతానలేమి సమస్యకు మహిళలను మాత్రమే కారణంగా చూసేవారనీ, పెరిగిన అవగాహన కారణంగా సమస్య ఎవరిలో ఉందో తెలుసుకోవడం కోసం ప్రస్తుతం పురుషులు కూడా ముందుకు వస్తున్నారని డాక్టర్లు చెబుతున్నారు. జనాలకు ఉన్న ఈ సమస్య ప్రయివేటు ఫర్టిలిటీ సెంటర్ల దోపిడీకి ఆసరాగా మారి వారికి కాసులవర్షం కురిపిస్తున్నది. ప్రభుత్వ దవాఖాన్లలో అసలు ఫర్టిలిటీ చికిత్స అందుబాటులో లేకపోవడం వీరికి మరింత కలిసొచ్చింది. ఫర్టిలిటీ ట్రీట్‌మెంట్ పేరిట ప్రత్యేక ప్యాకేజీలు పెట్టి మరీ బాధితుల వద్ద రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు. రూ.50 నుంచి 80 వేల ఖరీదులో పూర్తయ్యే ఐవీఎఫ్ చికిత్సకు, రూ.3 నుంచి 6 లక్షలు చార్జ్ చేస్తున్నారు. ఇంత ఖర్చు చేస్తున్నా, సగం మందికి ఫలితం దక్కడం లేదని తెలుస్తున్నది.. అయినప్పటికీ ప్రయివేటు హాస్పిటళ్లు మార్కెటింగ్ ట్రిక్స్‌తో బాధిత దంపతులను మభ్యపెట్టి లక్షల్లో దండుకుంటున్నాయి. ఈ దందాపై దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

కాంగ్రెస్ సర్కారుతో అన్ని వర్గాలకు అన్యాయం

మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మకు రెండు చీరలు ఇస్తామని హామీ ఇచ్చి, ఉన్న చీర పంపిణీని ఆపేశారని విమర్శించారు. రైతుబంధు రూ.15 వేలు ఇస్తామని వచ్చే రూ.10 వేలు రాకుండా చేశారన్నారు. కేసీఆర్ కిట్‌ను బంద్ చేసి, చేప పిల్లలకు టెండర్ పిలవకుండా ముదిరాజ్, గంగపుత్రులకు తీవ్రమైన అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ చేపపిల్లల కోసం రూ.100 కోట్లు ఖర్చు చేస్తే కాంగ్రెస్ బడ్జెట్‌లో రూ.16 కోట్లు మాత్రమే పెట్టిందని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్‌కు భూసేకరణ ఎందుకు ఆలస్యమవుతున్నదని ప్రశ్నించారు. ఉత్తర భాగంలో యుద్ధ ప్రాతిపదికన రైతులకు మార్కెట్ విలువ ప్రకారం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. దక్షిణ భాగంలో ప్రముఖుల భూములున్నాయనీ అలైన్‌మెంట్‌ను మార్చారని విమర్శించారు. ఒకసారి ఫైనల్ చేసిన అలైన్‌మెంట్ మారిస్తే నేషనల్ హైవే అథారిటీ ఒప్పుకోదని తెలిసి కూడా చేశారన్నారు. ఆ అథారిటీ ఒప్పుకోకుండా రూ.20 వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించేందుకు సిద్ధమైందనీ, కేవలం కాంట్రాక్టర్ల లాభం కోసమే ఇదంతా చేస్తున్నారని తప్పుబట్టారు. రుణమాఫీ కోసం అప్పు పుట్టని సర్కారుకు, హైవే నిర్మాణం కోసం రూ.20 వేల కోట్లు అప్పు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఏసీడీపీ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ ఆల్ టైం రికార్డు

రాష్ట్రంలో 2014లో 5 మెడికల్ కాలేజీలు, 2,850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే ప్రస్తుతం 34 మెడికల్ కాలేజీలు, 8,490 సీట్లున్నాయని హరీశ్‌రావు ట్వీట్ చేశారు. కేసీఆర్ ఆల్ టైం రికార్డుతో వైద్యవిద్యలో దేశంలోనే తెలంగాణను అగ్రస్థానానికి చేర్చిన రికార్డును మార్పు పేరుతో చెరిపేయలేరని ఎద్దేవా చేశారు.

నిమ్స్‌లో 10 నెలల్లో 101 కిడ్నీ మార్పిడి సర్జరీలు

- ఆరోగ్యశ్రీ కింద పూర్తిగా ఉచితం : దాక్టర్లు, సిబ్బందిని అభినందించిన మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



10 నెలల్లోనే వందకుపైగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు చేసిన ప్రభుత్వ దవాఖానగా నిమ్స్ హాస్పిటల్ అరుదైన రికార్డు సొంతం చేసుకుంది. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకూ 101 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు చేశామని నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప ప్రకటించారు. బుధవారం నిమ్స్ ఆస్పత్రిలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో 55 కిడ్నీలను బాధిత పేషెంట్ల కుటుంబ సభ్యులు దానం చేయగా, ఇంకో 46 కిడ్నీలను బ్రెయిన్ డెత్ కేసుల నుంచి సేకరించి పేషెంట్లకు అమర్చినట్టు వివరించారు. 4 లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు, ఒక హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ కూడా చేశామని ఆయన వెల్లడించారు. ఈ సర్జరీలు అన్నీ ఆరోగ్యశ్రీ కింద పూర్తి ఉచితంగా చేశామన్నారు. పేషెంట్లకు అవసరమైన మెడిసిన్ కూడా ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అందిస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పూర్తి సహకారంతో తాము ఈ ఘనత సాధించగలిగామని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్యాకేజీల ధరలను కూడా సవరించడంతో, పేషెంట్లకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించగలుగుతున్నామని ఆయన చెప్పారు.

మంత్రి అభినందనలు

ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు చేసి వందల మందిని కాపాడిన నిమ్స్ డాక్టర్లు, సిబ్బందిని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు. నిమ్స్‌తో పాటు, గాంధీ, ఉస్మానియా హాస్పిటల్స్‌లోనూ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు చేసేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ ప్యాకేజీలను సవరించి, ట్రాన్స్‌ప్లాంటేషన్ పేషెంట్లకు జీవితకాలం అవసరమైన మెడిసిన్‌ను ఉచితంగా అందజేస్తున్నామని మంత్రి గుర్తు చేశారు.

కులగణనను స్వాగతిస్తున్నాం

ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కులగణనను స్వాగతిస్తున్నట్టు తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, దాని ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని సూచించారు. బీఆర్ఎస్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ఏమైందోనని కోదండరాం విమర్శించారు.

మూసీ నది పునరుద్ధరణ అవసరమైన అద్భుతమైన కార్యక్రమమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించారు. నదులు, చెరువుల పునరుద్ధరణతో కలిగే ప్రయోజనాలు అందరికీ అందించాలని, ప్రజా సంక్షేమానికి ఇది ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు.

చిలగాని సంపత్ కుమార్ స్వామి చేరిక

తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు చిలగాని సంపత్ కుమార్‌స్వామి బుధవారం టీజేఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సమక్షంలో టీజేఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బైరి రమేష్, పల్లె వినయ్ కుమార్, యూత్ రాష్ట్ర అధ్యక్షులు సలీమ్ పాష, టీజేఎస్ గ్రేటర్ హైదరాబాదు జిల్లా అధ్యక్షులు నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టల రాంచందర్, పార్టీ కార్మిక విభాగం నాయకులు ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వానలు

- పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ
- నేడు పుదుచ్చేరి-నెల్లూరు మధ్య వాయుగుండం తీరం దాటే అవకాశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న తెలిపారు. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఉత్తర తమిళనాడు-దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాన్ని పుదుచ్చేరి-నెల్లూరు మధ్యలో దాటే అవకాశముంది. ఎల్లో హెచ్చరిక జారీ చేసిన జిల్లాల జాబితాలో ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, కామారెడ్డి, వనపర్తి జోగులాంబ గద్వాల జిల్లాలున్నాయి. ఆ జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు అక్కడక్కడా పడే సూచనలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో వచ్చే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడే అవకాశముంది. బుధవారం ఉదయం 8 :30 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు 266 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. 20 చోట్ల మోస్తరు వర్షం కురువగా..మిగతా ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడ్డాయి. జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరులో అత్యధికంగా 3.15 సెంటీమీటర్ల వాన పడింది.


ఒమర్‌తో సుప్రియాసూలే, ఫరూఖ్ అబ్దుల్లా, కనిమొళి


ఒమర్‌తో రాహుల్ , ప్రియాంక గాంధీ


అఖిలేశ్ యాదవ్, ఫరూఖ్ అబ్దుల్లా, డి. రాజా, ప్రకాశ్ కరత్‌తో ఒమర్

ఒమర్ అనే నేను..

(మొదటిపేజీ తరువాయి)

తిరస్కరించిందని వార్తలు వచ్చాయి. అయితే దీనిని ఒమర్ ఖండిస్తూ కూటమిలో అంతా సజావుగా ఉన్నదని చెప్పారు. క్యాబినెట్‌లో మరో మూడు ఖాళీలు ఉన్నాయని, వాటిని రాబోయే వారాలలో భర్తీ చేస్తామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సురిందర్ కుమార్ చౌదరి ఇటీవలి శాసనసభ ఎన్నికలలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ రైనాను నౌషేరా నియోజకవర్గంలో ఓడించారు.

నానాటికి తీసికట్టు...

మోడీ హయాంలో మసకబారుతున్న ఐఏఎస్‌ల ప్రాభవం | సంయుక్త కార్యదర్శులలో వారు మూడో వంతే



న్యూఢిల్లీ : స్వాతంత్య్రం వచ్చిన తర్వాత అనేక దశాబ్దాల పాటు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్) అత్యంత ప్రతిష్టాత్మకమైన, గౌరవనీయమైన సివిల్ సర్వీసుగా పేరు తెచ్చుకుంది. దేశంలో సుమారు 24 సివిల్ సర్వీసులు ఉన్నప్పటికీ ఐఏఎస్ అంటే ఆ గౌరవమే వేరు. రాష్ట్రాలలో జిల్లా మెజిస్ట్రేట్లుగా, ప్రధాన కార్యదర్శులుగా ఉన్నా...కేంద్రంలో సంయుక్త కార్యదర్శులు, కార్యదర్శులుగా ఉన్నా వారి ప్రభ వెలిగిపోయేది. అయితే నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పది సంవత్సరాల కాలంలో ఆ సర్వీసుల ఆధిపత్యానికి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే గండి కొట్టింది. ఆర్‌టీఐ కింద 'ది ప్రింట్' పోర్టల్ సంపాదించిన సమాచారం ప్రకారం సంయుక్త కార్యదర్శులుగా పనిచేస్తున్న 236 మంది అధికారులలో కేవలం 80 మంది మాత్రమే ఐఏఎస్‌లు. మరో మాటలో చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న సంయుక్త కార్యదర్శులలో మూడో వంతు మంది...అంటే 33 శాతం మంది మాత్రమే ఐఏఎస్ అధికారులు. కేంద్రంలో జరిగే విధానపరమైన నిర్ణయాలలో ప్రముఖ పాత్ర పోషించేది సంయుక్త కార్యదర్శులే.

ఆ రోజులు వేరు

కేంద్రంలో రెండవ అత్యున్నత ర్యాంకు అధికారులైన అదనపు కార్యదర్శుల స్థాయిలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. పది సంవత్సరాల క్రితం ఈ బాధ్యతలలో ఐఏఎస్‌లు కాని అధికారులను గుర్తించడం కష్టంగా ఉండేది. మరి ఇప్పుడో? 112 మంది అదనపు కార్యదర్శులలో 37 మంది ఐఏఎస్‌లు కాని వారే. సంయుక్త కార్యదర్శుల స్థాయిలో ఐఏఎస్‌లు కాని అధికారుల సంఖ్య పెరుగుతుంటే అదనపు కార్యదర్శులు, కార్యదర్శుల స్థాయిలోనూ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కేంద్రంలో గతంలో ఉన్న విధంగా అధికార గణం ఇప్పుడు లేదని ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి వాపోయారు.

కేంద్రం దృష్టిలో అది పాత వ్యవస్థ అవశేషం

కేంద్ర సర్వీసులలోకి రావడానికి ఐఏఎస్‌లు ఆసక్తి చూపకపోవడమే ఈ పరిస్థితికి కారణమని ప్రభుత్వం చెబుతోంది. కానీ దీనికి అనేక కారణాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఒక విషయం మాత్రం సుస్పష్టం. మోడీ ప్రభుత్వ పాలనలో ఒక ఐఏఎస్ అధికారి బ్యూరోక్రసీలో అత్యున్నత స్థాయికి చేరతాడన్న గ్యారంటీ ఏమీ లేదు. ఐఏఎస్‌ల సంఖ్యను తగ్గించేందుకు మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ప్రయత్నాలు చేస్తోందని కొందరు అధికారులు చెప్పారు. మోడీ ప్రభుత్వం ఐఏఎస్‌ను పాత వ్యవస్థ అవశేషంగా భావిస్తోందని, అందుకే దానిని పూర్తిగా తొలగించాలని చూస్తోందని ఓ రిటైర్డ్ అధికారి తెలిపారు. రైల్వేలు, రెవెన్యూ, అకౌంట్స్ తదితర విభాగాల నుండి అధికారులను రప్పించి వారితో కేంద్ర సర్వీసులను నింపేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో పనిచేసి కేంద్రానికి వస్తున్న ఐఏఎస్ అధికారులను అనుమానిస్తున్నారని మరో రిటైర్డ్ ఐఏఎస్ వాపోయారు.

ఉత్సవ విగ్రహాలుగా..

ఐఏఎస్‌లపై ప్రధాని మోడీ 2021లోనే పార్లమెంటులో తన అక్కసును వెళ్ల గక్కారు. 'బాబుల సంస్కృతి'ని ఆయన విమర్శిస్తూ అది విడిగా ఓ అధికార కేంద్రంగా తయారైందని ఆరోపించారు. లేటరల్ ఎంట్రీ సంస్కరణల పేరుతో ఐఏఎస్ అధికారుల ఆధిపత్యాన్ని దెబ్బ తీయాలని కూడా ప్రభుత్వం ప్రయత్నించింది. అధికారాలు లేని హోదా ఎందుకంటూ కొందరు ఐఏఎస్‌లు కేంద్ర సర్వీసులలోకి రావడానికి ఇష్టపడడం లేదు. అన్ని నిర్ణయాలు ఉన్నత స్థాయిలో జరుగుతుంటే ఉత్సవ విగ్రహాలుగా మిగలడం ఎందుకని వారు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో చాలా మంది ఐఏఎస్‌లు రాష్ట్రాలలోనే పని చేసేందుకు ఇష్ట పడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు దెబ్బ తింటున్న వాతావరణంలో అధికార యంత్రాం గం కూడా రాజకీయ మయం అయి పోయిందని ఓ అధికారి చెప్పారు. కేంద్ర డిప్యుటేషన్ కోసం అధికారు లను రిలీవ్ చేయడానికి కూడా రాష్ట్రాలు ఇష్టపడడం లేదు.



'మేడారం'అభివృద్ధికి కృషి

దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

సకుటుంబ సమేతంగా వనదేవతలను దర్శించుకున్న కొండా దంపతులు

నవతెలంగాణ-తాడ్వాయి

సమ్మక్క-సారలమ్మలు కొలువుదీరిన మేడారంలో సౌకర్యాలు, అభివృద్ధి కోసం దేవాదాయ శాఖ మంత్రిగా తాను, గిరిజన బిడ్డ, మంత్రి సీతక్క.. కృషి చేస్తున్నామని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. బుధవారం ములుగు జిల్లాలోని మేడారం వనదేవతలు సమ్మక్క-సారలమ్మలను మంత్రి కొండా సురేఖ-మురళీధర్‌రావు దంపతులతో పాటు వారి కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్, మనవడు శ్రీయాన్ష్ మురళీకృష్ణతో కలిసి దర్శించుకున్నారు. గద్దెల వద్ద తమ మనవడి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకొని, నిలువెత్తు బంగారం సమర్పించారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు ఆలయ సంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం ఆధ్వర్యంలో పూజారులు, ఎండోమెంట్ అధికారులు ఆమెకు శాలువాలు కప్పి ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. సమ్మక్క-సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు వదలదని తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన జాతరను దిగ్విజయవంతంగా చేపట్టిందని గుర్తు చేశారు. తమ కులదైవమైన సమ్మక్క-సారలమ్మను ప్రతేడాది దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతిబాటలో పయనించాలని, రాష్ట్ర ఆర్థిక కష్టాలు గట్టెక్కాలనీ కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీఓ శ్రీధర్‌రావు, సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య, దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతాచారి, అసిస్టెంట్ కమిషనర్ సునీత, ములుగు జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, మేడారం రేంజ్ ఆఫీసర్ దండు ఎల్లయ్య, పూజారులు, తదితరులు పాల్గొన్నారు.



శామ్‌సంగ్ కార్మికుల పోరాటం

చారిత్రాత్మక విజయం

కార్మికుల డిమాండ్లకు ప్రభుత్వం అంగీకారం

● సమ్మె విరమణ ● కార్మికులకు సీఐటీయూ అభినందనలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

చెన్నైలో శామ్‌సంగ్ కార్మికుల పోరాటం చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. కార్మికుల డిమాండ్లకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఈ సందర్భంగా సీఐటీయూ శామ్‌సంగ్ కార్మికులకు అభినందనలు తెలిపింది. కార్మిక వర్గ పోరాటాల సమకాలీన చరిత్రలో శామ్‌సంగ్ ఇండియా కార్మికుల పోరాటం దుష్టపాలనకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప ప్రత్యక్ష కార్మిక వర్గ చర్య అని సీఐటీయూ పేర్కొంది. వేతనాలు పెంచాలని, యూనియన్‌ను గుర్తించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు సెప్టెంబర్ 11న సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మెకు సీఐటీయూ మద్దతుగా నిలిచింది. అలాగే సీపీఐ(ఎం)తో సహా ఇతర వామపక్షాలు సమ్మెకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాయి.

తమిళనాడులోని కాంచీపురం జిల్లా శ్రీపెరంబుదూర్ ప్లాంట్‌లో 37 రోజుల పాటు సాగిన శామ్‌సంగ్ కార్మికుల వీరోచిత పోరాటం ప్రభుత్వంతో చర్చల తరువాత విజయవంతమైంది. బుధవారం జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో కార్మికులు సమ్మెను విరమించాలని నిర్ణయించారు. కార్మికులందరూ గురువారం (అక్టోబర్ 17) విధుల్లో చేరాలని పేర్కొన్నారు. శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్‌గా ఏర్పడిన ఈ మొత్తం ఐదు నెలల కాలంలో వేతనం కోల్పోవడమే కాకుండా యాజమాన్య బెదిరింపులు, పోలీసుల అరెస్టులు, చిత్రహింసలను విరోచితంగా, ధైర్యంగా ఎదుర్కొన్న ఉద్యోగులందరికీ సీఐటీయూ విప్లవాత్మక శుభాకాంక్షలు తెలిపింది. చెన్నైలోని శ్రీపెరంబుదూర్‌కు చెందిన శామ్‌సంగ్ వర్కర్స్ చెరగని అధ్యాయాన్ని సృష్టించారని, దేశ శ్రామిక వర్గ ఉద్యమం అద్భుతమైన చరిత్రకు నాంది పలికిందని తెలిపింది. అలాగే సీఐటీయూ నేతృత్వంలోని శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ (ఎస్ఐడబ్ల్యుయూ) కార్మికులు సాధించిన విజయానికి అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) విప్లవాభినందనలు తెలిపింది. ఈ విరోచిత పోరాటానికి నాయకత్వం వహించిన సీఐటీయూకి ఏఐకేఎస్ అభివందనాలు తెలిపింది. ఈ మేరకు బుధవారం ఏఐకేఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ దావలే, విజూ కృష్ణన్ ప్రకటన విడుదల చేశారు.

శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ నాయకుడు ఈ.ముత్తుకుమార్ మాట్లాడుతూ "పెరిగిన వేతనాలు, వైద్య బీమా, మెరుగైన సౌకర్యాలు వంటి అన్ని కీలక డిమాండ్లపై కార్మికులతో చర్చలు జరపాలని శామ్‌సంగ్ యాజమాన్యం నిర్ణయించినందున నిరసనను విరమించాలని నిర్ణయించుకున్నాము. కాబట్టి ఆ చర్చలు కొనసాగుతాయి" అని ఆయన చెప్పారు. మంగళవారం తమిళనాడు కార్మిక శాఖ అధికారులతో నిరసన తెలుపుతున్న కార్మికుల ప్రతినిధులు సమావేశమయ్యారు. సమావేశం అనంతరం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిఆర్‌బి రాజా మాట్లాడుతూ సమ్మెలో ఉన్న కార్మికులు వెంటనే విధుల్లో చేరాలని నిర్ణయించుకున్నారని, సమ్మెలో పాల్గొన్నందుకు కార్మికులను బలిపశువులను చేయకూడదని శామ్‌సంగ్ అంగీకరించిందని తెలిపారు. యాజమాన్యానికి పూర్తిగా సహకరించేందుకు కార్మికులు అంగీకరించారని, వారు దాఖలు చేసిన డిమాండ్ల చార్టర్‌పై శామ్‌సంగ్ లిఖితపూర్వక సమాధానం దాఖలు చేస్తుందని ఆయన అన్నారు. సమ్మెను విరమించాలన్న సీఐటీయూ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు శామ్‌సంగ్ ఒక ప్రకటన విడుదల చేసింది. "సమ్మెలో పాల్గొన్న కార్మికులపై మేము చర్యలు తీసుకోం. చెన్నై ఫ్యాక్టరీని పని చేయడానికి గొప్ప ప్రదేశంగా మార్చడానికి మా కార్మికులతో కలిసి పని చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని ప్రకటన పేర్కొంది.

శాంసంగ్ కార్మిక లోకానికి ఏఐకేఎస్ విప్లవాభినందనలు



న్యూఢిల్లీ : చారిత్రక విజయాన్ని సాధించిన శాంసంగ్ కార్మికులకు అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) విప్లవాభినందనలు తెలియచేసింది. సీఐటీయూ నేతృత్వంలోని శాంసంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ (ఎస్ఐడబ్ల్యుయూ) ఆధ్వర్యంలో 37 రోజులు పాటు పెద్ద ఎత్తున సమ్మె నిర్వహించిన కార్మికులను అభినందించింది. పోలీసు బలగాలను ఉపయోగించి, నేతలను అరెస్టు చేసి, వారిని వేధింపులకు గురి చేసి వంటి పలు అణచివేత చర్యల ద్వారా సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి యాజమాన్యం అనేక ప్రయత్నాలు చేసినా లొంగక కార్మికుల తమ డిమాండ్లను సాధించుకున్నారని పేర్కొంది. ఈ పోరులో వారు చూపిన తెగువ, ధైర్యసాహసాలు భవిష్యత్ పోరాటాలకు స్ఫూర్తినిస్తాయని పేర్కొంది. ఎన్ని చర్యలు తీసుకున్నా కార్మికులు వెనుకంజ వేయకపోవడంతో, కార్మికుల డిమాండ్ల పత్రాన్ని ఆమోదిస్తున్నట్లు, యూనియన్‌ను గుర్తిస్తున్నట్లు కంపెనీ యాజమాన్యం అంగీకరించాల్సి వచ్చింది. శాంసంగ్, సీఐటీయూ నేతల మధ్య చర్చలు ఏర్పాటు చేయడానికి ఐదుగురు కేబినెట్ మంత్రులతో కూడిన ప్రతినిధి బృందాన్ని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం పంపింది. అలాగే ఇంతవరకు సమ్మె చేసిన కార్మికులపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని కూడా కంపెనీ ప్రకటించింది. మరింత మెరుగైన వేతనాలు కావాలని, పని గంటలు తగ్గించాలని, తమ యూనియన్‌కు లాంఛనంగా గుర్తించాలని కోరుతూ కార్మికులు సెప్టెంబరు 9 నుండి సమ్మె ప్రారంభించారు. యూనియన్ గుర్తింపు ప్రక్రియ కోర్టుకు చేరింది. 45రోజుల్లోగా పూర్తి కావాల్సి వుంది. కంపెనీ యాజమాన్యం ఇచ్చిన హామీల నేపథ్యంలో బుధవారం యూనియన్ జనరల్‌బాడీ సమావేశం జరిగింది. చర్చల్లో కుదిరిన ఒప్పందం మేరకు సమ్మె విరమించాలని నిర్ణయించింది. వర్కర్లందరూ గురువారం నుంచి విధులకు హాజరవుతారు. దేశంలో సమకాలీన పారిశ్రామిక పోరాటాల చరిత్రలో 1500మంది శాంసంగ్ కార్మికులు వీరోచితంగా చేసిన సమ్మె పోరాటం నిలిచిపోతుంది. వేతనాలు పెంచేందుకు కంపెనీ అంగీకరించినా సీఐటీయూ నేతృత్వంలో యూనిన్ తమ పారిశ్రామిక యూనిట్లలో పనిచేయడం నచ్చలేదు. దాంతో సమస్య మొదలైంది. కార్మిక వర్గం సాధించిన అద్భుతమైన విజయాన్ని భారత రైతాంగ విప్లవ సంఘంగా ఎఐకెఎస్ హృదయపూర్వకంగా స్వాగతిస్తోందని పేర్కొంది.



నాగార్జున సాగర్‌కు పెరిగిన ఇన్‌ఫ్లో

8 గేట్ల ద్వారా నీటి విడుదల

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి వరద ప్రవాహం పెరగడంతో బుధవారం 8 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేశారు. మూడ్రోజులుగా కృష్ణానది పరివాహక ప్రాంతంలో వర్షాలు కురుస్తున్నాయి. ఉదయానికి సాగర్ జలాశయ నీటిమట్టం 590 అడుగుల పూర్తిస్థాయికి చేరడంతో రెండు గేట్ల ద్వారా నీటిని విడుదల చేసిన అధికారులు.. మధ్యాహ్నానికి 8 గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తారు. ప్రస్తుతం శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 1,09,246 క్యూసెక్కుల నీరు వస్తోంది. సాగర్ జలాశయం నుంచి కుడి కాలువ ద్వారా 6,253 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 6,022 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 28,903 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ద్వారా 2,400 క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా 400 క్యూసెక్కులు, మొత్తం1,09,246 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

అందరికీ ఆహారం అందని ద్రాక్షే

శాపంగా ప్రకృతి వైపరీత్యాలు, మానవ తప్పిదాలు

ఆరోగ్యకరమైన ఆహారానికి 280 కోట్ల మంది దూరం

ప్రపంచ జనాభాలో మూడో వంతు మందిలో పోషక లోపాలు



న్యూఢిల్లీ : ప్రపంచంలో 280 కోట్ల మంది ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం లభించడం లేదు. అన్ని రకాల పోషకాహార లోపాలకూ ఇదే ప్రధాన కారణం. ప్రపంచవ్యాప్తంగా బుధవారం ఆహార దినోత్సవాన్ని జరుపుకున్నారు. మెరుగైన భవిష్యత్తు కోసం మెరుగైన జీవితం అవసరం. అలాంటి జీవితం గడపాలంటే ప్రతి ఒక్కరికీ చాలినంత ఆహారాన్ని పొందే హక్కు ఉండాలి. ఈ విషయాన్నే ప్రపంచ ఆహార దినోత్సవం గుర్తు చేస్తోంది. అయితే ఈ హక్కు వాస్తవరూపం దాలుస్తోందా అంటే లేదనే చెప్పాలి. తగినంత ఆహారం లభించడం పైనే మనం ఎందుకు ఆలోచించాలి? ఆ ఆహారం వైవిధ్యంగా ఉండాల్సిన అవసరం కూడా ఉన్నది కదా.

వాతావరణ సంక్షోభం

వాతావరణ సంక్షోభం కూడా ప్రపంచ ఆహార భద్రతకు ముప్పుగా పరిణమించింది. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు పంటలకు, ప్రజల జీవనభృతికి నష్టం కలిగిస్తున్నాయి. ఏదేమైనా ఈ పోరాటం ప్రభుత్వం వల్ల మాత్రమే సాధ్యం కాదు. సమాజం మొత్తం కదలి వచ్చి ఆకలిపై యుద్ధం ప్రకటించినప్పుడే ఆశించిన ఫలితాలు చేకూరుతాయి.

ఉత్పత్తి పెరిగినా...

కేలరీల విషయానికి సంబంధించినంత వరకూ వివిధ దేశాలలోని రైతులు ప్రపంచ జనాభాకు అవసరమైన ఆహారం కంటే అధికంగానే ఉత్పత్తి చేస్తున్నారు. అయినప్పటికీ ప్రకృతి వైపరీత్యాలు, మానవ తప్పిదాలకు సంబంధించి ఘర్షణలు, వాతావరణ మార్పులు, అసమానతలు, ఆర్థిక మందగమనం వంటి కారణాలతో 73 కోట్ల మంది ఆకలితో బాధపడుతున్నారు. ప్రపంచ జనాభాలో 280 కోట్ల మందికి ఆరోగ్యకరమైన ఆహారం అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రపంచ జనాభాలో మూడో వంతు మంది పోషకాలు, సూక్ష్మ పోషకాలను పొందలేకపోతున్నారు. మానవ మనుగడకు ఇవి ఎంతో అవసరం. దీనిని బట్టి చూస్తే ప్రపంచ జనాభాలో సగం మంది ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచాల్సిన అవసరం ఉన్నదని అర్థమవుతోంది.

ఎఫ్ఏఓ కృషి

జనాభాకు వివిధ రకాల పోషకాలు, అందుబాటు ధరలో ఆహారం లభించాల్సిన అవసరం ఉంది. ఆహార హక్కు అనేది కేవలం కడుపు నింపుకోవడానికే పరిమిత కాకూడదు. ఘర్షణలు జరుగుతున్న ప్రాంతాలలో ఆహార పదార్థాల సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. ఫలితంగా ప్రజలు ఆకలి, పోషకాహార లోపంతో తల్లడిల్లుతున్నారు. ఇలాంటి ప్రదేశాలలో ఐరాస ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) పలు చర్యలు చేపడుతోంది. వ్యవసాయానికి సంబంధించిన మౌలిక సదుపాలను పునర్నిర్మించి అందరికీ ఆహారం లభించేలా చేయడంతో పాటు దీర్ఘకాలిక ఆహార భద్రతను కల్పించడానికి కృషి చేస్తోంది.

అనేక ప్రాంతాలలో ఆహారపు అలవాట్లలో వస్తున్న మార్పులు, ప్రపంచీకరణ కారణంగా జరిగిన మార్కెట్ ఏకాగ్రత వల్ల ఆరోగ్య సమస్యలు అధికమయ్యాయి. ఊబకాయం, మధుమేహం వంటి వ్యాధులు వస్తున్నాయి. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వంటివి వర్తింపజేస్తుండడంతో కొన్ని సవాళ్లను అధిగమించగలుగుతున్నారు. మత్స్య సంపదను పెంచేందుకు ఎఫ్ఏఓ చర్యలు చేపడుతోంది. అందుకోసం మత్స్యకారులు, స్థానిక ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తోంది. ద్రవ్యోల్బణం కారణంగా ఆహార ధరలు అందుబాటులో లేకుండా పోతున్నాయి. కొన్ని ఆఫ్రికా దేశాలలో పేద కుటుంబాల వారికి ఎఫ్ఏఓ నగదు బదిలీలు చేస్తూ అధిక ద్రవ్యోల్బణం బారి నుండి వారిని కాపాడుతున్నాయి.

సంపాదకీయం

మంటల్లో మధ్య ప్రాచ్యం!



మధ్య ప్రాచ్యంలో ఎప్పుడేమౌతుందో తెలియదు. ఇజ్రాయిల్, దానికి నిస్సిగ్గుగా మద్దతు ఇస్తున్న "అపర మానవాతా వాద" పశ్చిమ దేశాలు ఇంకా ఎన్ని ప్రాణాలు బలిగొంటాయో, ఎంత మంది పసిపిల్లల రక్తం తాగుతాయో చెప్పలేము. అక్టోబరు ఒకటవ తేదీన ఇరాన్ జరిపిన క్షిపణిదాడుల్లో భారీగా నష్టపోయినట్లు భావిస్తున్న ఇజ్రాయిల్ ప్రతీకార చర్యలకు పాల్పడతామని ప్రకటించింది. ఇరాన్ మిలిటరీ స్థావరాలతో పాటు దాని చమురు, అణుకేంద్రాలపై దాడులకు దిగుతా మన్నది. అయితే మూడు వారాలు కావస్తున్నా అదేమీ జరగలేదంటే దాని అర్థం తోకముడిచి నట్లు కాదు. ఇరాన్, హిజ బుల్లా దాడుల తరువాత ఇప్పటి వరకు రక్షణగా ఉందని చెబుతున్న ఉక్కు పైకప్పు లేదా క్షిపణి నిరోధక వ్యవస్థలకు ఉన్న పరిమితులు అర్థమయ్యాయి. దాంతో అమెరికా స్వయంగా రంగంలోకి దిగింది. అత్యా ధునిక థాడ్ క్షిపణి రక్షణ వ్యవస్థలను ఇజ్రాయిల్‌కు తరలిస్తామని వాటిని తమ సైనికులే నిర్వహిస్తారని ప్రకటించింది. అవి దారి మధ్యలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇవేకాదు ఇంకా అనేక ఆధునిక ఆయుధాలను మధ్యప్రాచ్యానికి తరలిస్తున్నారు. ఇప్పటికే మధ్యధరా సముద్రం, ఎర్రసముద్ర ప్రాంతంలోని తమ నౌకాదళాన్ని అమెరికా అప్రమత్తం గావించింది. భారీ ఎత్తున ఆయుధాలు సమకూర్చుకొనేందుకు, వ్యూహాలు పన్నేందుకు అవసరమైన వ్యవధి కోసమే ఇజ్రాయిల్ ప్రతిదాడులు ఆలస్యం అయినట్లు చెప్పవచ్చు.

> ప్రస్తుతం ఇజ్రాయిల్‌ను వ్యతిరేకిస్తున్న ఎమెన్‌లోని హౌతీల దాడులు ఎర్ర సముద్ర ప్రాంతలో నౌకల రవాణా మీద తీవ్ర ప్రభావం చూపుతూ ఆఫ్రికా ఖండంలోని గుడ్ హోప్ అగ్రం గుండా తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇరాన్ గనుక యుద్ధంలోకి దిగితే ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా, యుఏయి, ఓమన్‌లను తాకుతూ ఓమన్-ఇరాన్ మధ్య అరేబియా సముద్రంతో కలిసే పర్షియన్ గల్ఫ్ లేదా హోర్ముజ్ జలసంధి దిగ్బంధనమైతే, నౌకలు ముఖ్యంగా ప్రపంచంలో రోజూ జరిగే చమురు రవాణాలో 21శాతానికి తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని భయపడుతున్నారు.

ఇంతే కాదు మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం ఇరాన్ ఇంధన, అణుకేంద్రాల మీద దాడులు జరిపితే అది పూర్తిస్థాయి ప్రాంతీయ యుద్ధానికి దారితీయవచ్చని జో బైడెన్ వద్దని వారించినట్లు, నెతన్యాహు సరే అన్నట్లు చెబుతున్నారు. ఇది కూడా నమ్మశక్యం కాదు.ఇరాన్ నాతంజ్ అణుకేంద్రంపై దాడికి బైడెన్ అంగీకరించినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే కొద్ది గంటల్లోనే ఇజ్రాయెల్ వెనక్కు తగ్గినట్లు వాషింగ్టన్ పోస్టు రాసింది. ఇదంతా చూస్తుంటే జనాన్ని గందరగోళపరిచేందుకు ఆడుతున్న ఒక నాటకంగా కనిపిస్తోంది. నవంబరు ఐదవ తేదీన జరిగే అమెరికా ఎన్నికల వరకు అలాంటిదాడులు చేయ వద్దని బైడెన్ కోరినట్లు కూడా చెబుతున్నారు. ఉద్రిక్తతలు, యుద్ధ సమయంలో వాస్తవాల కంటే కుట్ర సిద్ధాంతాలు, ప్రచారదాడి కూడా పెద్ద ఎత్తున జరుగుతుంది. మరోవైపున గాజాలో మారణకాండ కొనసాగుతూనే ఉంది. లెబనాన్ దక్షిణ ప్రాంతంపై ఇజ్రాయిల్ దాడులు, ఆక్రమణ కొనసాగుతూనే ఉంది. వీటన్నింటినీ చూస్తే బలాబలాలను సమీక్షించుకొనేందుకు, మరిన్ని మారణాయుధాలను సమకూర్చుకొనేందుకు ఇజ్రాయిల్ పూనుకున్నట్లు కూడా చెప్పవచ్చు. అందుకే మధ్య ప్రాచ్యంలో ఎప్పుడేం జరిగేదీ ఎవరూ చెప్పలేని స్థితి.

ప్రస్తుతం ఇజ్రాయిల్‌ను వ్యతిరేకిస్తున్న ఎమెన్‌లోని హౌతీల దాడులు ఎర్ర సముద్ర ప్రాంతలో నౌకల రవాణా మీద తీవ్ర ప్రభావం చూపుతూ ఆఫ్రికా ఖండంలోని గుడ్ హోప్ అగ్రం గుండా తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇరాన్ గనుక యుద్ధంలోకి దిగితే ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా, యుఏయి, ఓమన్‌లను తాకుతూ ఓమన్-ఇరాన్ మధ్య అరేబియా సముద్రంతో కలిసే పర్షియన్ గల్ఫ్ లేదా హోర్ముజ్ జలసంధి దిగ్బంధనమైతే, నౌకలు ముఖ్యంగా ప్రపంచంలో రోజూ జరిగే చమురు రవాణాలో 21శాతానికి తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని భయపడుతున్నారు. రోజుకు రెండు కోట్ల పదిలక్షల పీపాల ముడిచమురు ఆసియా ఖండ దేశాలకు సరఫరా అవుతున్నది. ఒక నెల రోజుల పాటు రవాణా స్తంభించినా చమురు ధరలు అనూహ్యంగా పెరుగుతాయి. దీనిగుండానే కతార్ ఎల్ఎన్‌జి పైప్‌లైన్ కూడా నడుస్తున్నది. అందువల్ల గ్యాస్ ధరలు కూడా ఆకాశాన్నంటవచ్చు.

అదే గనుక జరిగితే ప్రస్తుతం 75డాలర్లకు అటూ ఇటూగా ఉన్న ముడి చమురు ధర 300డాలర్లకు పెరగవచ్చని కొందరు అంచనా వేశారు. ఇది అతిశయోక్తిగా కనిపించినా 2008 సంక్షోభనాటి 150డాలర్లయినా మనవంటి ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలమవుతాయి. ప్రపంచ యుద్ధంతో నిమిత్తం లేకుండానే అంతటి తీవ్రనష్టం, ఈతి బాధలు తలెత్తుతాయి. ఇలా జరగకూడదని అందరూ కోరుకుంటున్నారు. అయితే అనూహ్యంగా జరిగితే మాత్రం దీనికి ఇజ్రాయిల్ దానికి మద్దతుదారులుగా ఉన్న అమెరికా, ఇతర పశ్చిమదేశాలే కారణం అవుతాయి. లెబనాన్‌లోని శాంతి పరిరక్షక దళ కేంద్రం మీద దాడి ద్వారా ఐరాసను కూడా వదిలేది లేదని ఇజ్రాయిల్ చెప్పకనే చెప్పింది. దానికి అంత కండకావరం ఎక్కిందంటే అమెరికా, ఇతర పశ్చిమదేశాలు దానికి అండగా ఉండటమే కారణం. అందుకే ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో పాటు అమెరికా కుట్రలను కూడా యావత్ సమాజం ఎలుగెత్తి ఖండించాలి.

యుపిఎ హయాంలో వామపక్షాల కృషితో సాధించుకున్న చట్టాల్లో సమాచార హక్కు చట్టం-2005 ఒకటి. ఈ చట్టం. వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మార్గదర్శిగా నిలిచింది. గ్రామపంచాయతీ మొదలుకొని పార్లమెంట్ వరకు ఒక్క దరఖాస్తుతో కావలసిన సమాచారం పొందే హక్కును కల్పించింది. కానీ అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం ఒకపక్క చట్టాన్ని చట్టుబండలు చేస్తుండగా మరోపక్క ప్రజా సమాచార అధికారులకు మొట్టికాయ వేసి సమాచారం ఇప్పించాల్సిన తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయం సిబ్బంది లేక ఇరవై నెలలుగా ఖాళీగా ఉంది. దీంతో సామాన్యుడికి సమాచారం అందడం గగనంగా మారింది. ప్రస్తుతం రాష్ట్ర సమాచార కమిషన్‌లో అనేక దరఖాస్తులు, ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండటమే దీనికి నిదర్శనం.

చట్టం సాక్షిగా 'సమాచార హక్కు' సమాధి!



సమాచార హక్కు చట్టం పార్లమెంట్‌లో 12 అక్టోబర్ 2005న ఆమోదించబడింది. రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం 15(1) ప్రకారం సమాచార కమిషన్ 2017 సెప్టెంబర్ 13న ఏర్పడింది. ప్రధాన కమిషనర్‌గా రాజాసాధారం, కమిషనర్‌గా బుద్ధ మురళిని అప్పటి ప్రభుత్వం నియమించింది. 2020 ఆగస్టులో రాజాసాధారం పదవి విరమణ పొందడంతో ప్రధాన కమిషనర్‌గా మురళిని నియమించింది. ఆ తర్వాత 2022 సెప్టెంబర్‌లో ఐదుగురు కమిషనర్లుగా నియమించబడ్డారు. 2023 ఫిబ్రవరి 24 నాటికి అందరూ పదవి విరమణ పొందడంతో సమాచార కమిషన్ ఖాళీ అయింది. ఆ తర్వాత గత ప్రభుత్వం 2023 జులైలో నోటిఫికేషన్ జారీచేయగా దాదాపుగా 350 దరఖాస్తులొచ్చాయి. ఎన్నికలు రావడంతో ఆ ప్రక్రియ అంతటితో ఆగిపోయింది. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ఇంతవరకు సమాచార కమిషనర్ల నియామకం గురించి పట్టించుకోలేదు. దీంతో సమాచార కమిషన్లు అప్పీల్స్, ఫిర్యాదులు కొండల్లా పెరిగిపోతున్నాయి.

సమాచారం తెలుసుకోవడం పౌరుల హక్కు. సమాచార హక్కు చట్టం సెక్షన్ 6 కింద దరఖాస్తు చేస్తే సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలి. కానీ రాష్ట్రంలో సింహభాగం ప్రభుత్వ కార్యాలయాల్లో మొదటి అప్పీల్ చేసినా స్పందన ఉండటం లేదు. అలాగే సమాచార హక్కు చట్టంలోని సెక్షన్4(1)బి అన్నది చట్టానికి గుండెకాయ వంటిది. ఇందులో 17 అంశాలు ఉంటాయి. ప్రతి ప్రభుత్వ కార్యాల యంలోని అధికారుల వివరాలు, వారి విధులు నిర్వర్తించాల్సిన బాధ్యతలు, ఆ కార్యాలయానికి వస్తున్న నిధులు వాటి ఖర్చు వివరాలు వీటిని అన్నిటి సంబంధిత ప్రభుత్వ యంత్రాంగమే ప్రజలకు స్వచ్ఛందంగా ఈ అంశాల ద్వారా తెలియజేయాలి. రాష్ట్రంలో దాఖలవుతున్న సహ దర ఖాస్తుల్లో 60 శాతం ఈ సెక్షన్ పరిధిలో సమాచారం కోరుతూ వస్తున్నవే. కానీ జిల్లా మండల స్థాయిలలో ప్రజా సమాచార అధికారులు 4(1) బిని సరిగా అమలు చేయడం లేదు. ప్రతి ఏడాది 17 అంశాలను అప్‌డేట్ చేయడం లేదు.

కొన్ని జిల్లాల్లో సమీకృత కలెక్టర్ భవన సముదాయంలోని వివిధ ప్రభుత్వ యంత్రాంగాలు వారి కార్యాలయం ముందు కనీసం స.హ.బోర్డులు కూడా ఏర్పాటు చేయడం లేదు. స.హ. చట్టంపై జిల్లాస్థాయిలో మూడు నెలలకు ఒకసారి సమీక్ష చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఉత్తర్వు నంబర్ 1185 ప్రకారం జిల్లా స్థాయిలో సమాచార హక్కు చట్టం పక్కాగా అమలుపరచడం కోసం అధికారులు సహోద్యమకారులతో జిల్లా కమిటీలు ఏర్పాటు చేయాలి. కానీ రాష్ట్రంలో ఎక్కడ కూడా జిల్లా కమిటీలు ఇంతవరకు ఏర్పడలేదు. సమాచార కమిషనర్ల నియామకం జరిగి అప్పీళ్లు, ఫిర్యాదులు విచారణకు వచ్చినప్పుడే ప్రజా సమాచార అధికారులు సకాలంలో సమాచారం అందించగలుగుతారు. అలాగే జిల్లా స్థాయిలో సమాచార హక్కుచట్టంపై అధికారులు ఎప్పటి కప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ సామాన్యులకు సమాచారం ఇప్పించే ఏర్పాటు చేసినప్పుడే సమాచార హక్కుచట్టం మనుగడ సాధ్యం.

- అంకం నరేష్

మళ్లీ క్షీణిస్తున్న రూపాయి విలువ-ప్రజలపై భారాలు!



పి.సతీష్
9441797900



అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి మారకం విలువ మళ్లీ దిగజారుతోంది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కనిష్ఠ స్థాయికి, అంటే రూ.84.10కి దిగజారింది.భారతీయ కరెన్సీ రూపాయి 2022 లో దారుణంగా పతనమైంది. ఆసియాలోనే అత్యంత ఎక్కువగా పతనమైన కరెన్సీగా అప్పుడు రికార్డుల్లో నిలిచింది. 2024 లో అంతకంటే పతనమై సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చాక మన దేశంలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థ పేరుతో పెట్టుబడిదారీ వ్యవస్థనే పాలక వర్గాలు పాదు కొల్పాయి. దీంతో ప్రజల కొనుగోలు శక్తి ఆశించినంత పెరగలేదు.అమెరికా డాలర్‌ను అంతర్జాతీయ కరెన్సీకి ప్రామాణికంగా తీసుకోవడానికి అంటే, 1966కి ముందు భారత రూపాయి విలువను బ్రిటిష్ పౌండ్‌తో పోల్చి చూసేవారు. 1949లో పౌండ్ విలువ పతనమైంది. దీంతో రూపాయి విలువ దాంతో దాదాపు సమానంగా ఉండేది. 1966లో తొలిసారి భారత రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే పతనమైంది. ఆ కాలంలో భారత్ తీవ్రమైన ఆర్థిక, రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కోవడమే దీనికి కారణం. రుతుపవనాలు ముఖం చాటేయడంతోపాటు కరవు ఏర్పడి పంటల దిగుబడి తగ్గింది, పారిశ్రామిక ఉత్పత్తి కూడా మందగించింది. ద్రవ్యోల్బణం పెరగడంతో ప్రపంచంలోని మిగతా దేశాలతో పోలిస్తే మన దగ్గర ధరలు భారీగా పెరిగాయి.చైనా, పాకిస్థాన్‌లతో భారత్ యుద్ధాలు చేయాల్సి వచ్చింది. దీనికి కరవు తోడవడంతో ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడింది. స్థూల ఆర్థిక సూచీకలు బలహీనపడటంతో రూపాయి విలువ పడిపోయింది. 1996, జూన్ 6న ఇందిరాగాంధీ ప్రభుత్వం డాలర్‌తో రూపాయి మారకం రేటును ఒకేసారి రూ.4.76 నుంచి రూ.7.50కి తగ్గించింది.

1991లో భారత్‌కు ఫిక్స్‌డ్ ఎక్స్ఛేంజ్ సిస్టమ్ ఉండేది. ఆ సమయంలో భారత రూపాయి విలువ మన దేశంతో వాణిజ్యం జరిపే దేశాలతో పోలిస్తే దాదాపు ఒకే విలువను కలిగి ఉండేది. 1991 చివరి నాటికి భారత్ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో పడింది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు అడుగంటడంతో చెల్లింపులు కూడా కష్టమయ్యాయి. 1966 నాటి పరిస్థితులు పునరావృతమయ్యాయి. ద్రవ్యోల్బణం పెరగడం, బడ్జెట్ లోటు అంతరాలు, చెల్లింపులు జరపలేని స్థితిలోకి భారత ఆర్థిక వ్యవస్థ దిగజారింది. దీంతో పీవీ నర్సింహారావు ప్రభుత్వం పరిస్థితులను చక్కదిద్దడం కోసం ఆర్థిక సంస్కరణలకు తెరతీసింది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెండు సార్లు రూపాయి విలువను భారీగా తగ్గించింది. 1991 జులై 1న 9 శాతం, రెండు రోజుల అనంతరం 11 శాతం చొప్పున రూపాయి విలువను తగ్గించింది. దీంతో ఆ ఏడాది జూన్ 30న రూపాయితో పోలిస్తే 21.14గా ఉన్న డాలర్ విలువ మరుసటి రోజుకు రూ.23.04కు చేరింది. జులై 3న ఆర్బీఐ మరోసారి రూపాయి విలువ తగ్గించడంతో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారక రేటు రూ.25.95కి పడిపోయింది. మూడు రోజుల వ్యవధిలోనే రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 18.5 శాతం, పౌండ్‌తో పోలిస్తే 17 శాతం పతనమైంది.1991 నుంచి రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే ఏటా 3.74 శాతం చొప్పున (3.74 సీఏజీఆర్) పతనమైంది.

2000-2007 మధ్య ఒక డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.44-48 మధ్య దాదాపు నిలకడగా ఉంది. 2007 చివర్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 39 రూపాయలకు చేరుకుంది. దేశంలోకి విదేశీ పెట్టుబడుల నిలకడగా రావడమే దీనికి కారణం. కానీ 2008 ఆర్థిక మాంద్యం తర్వాత విదేశీ పెట్టుబడిదారులు మన దేశంలో పెట్టిన పెట్టుబడులను తమ దేశాలకు మళ్లించుకోవడంతో రూపాయి విలువ పతనమైంది. 2009 తర్వాత డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ వేగంగా పతనమై రూ.46.5 నుంచి రూ.79.5కి పడిపోయింది. 2013 ఆరంభంలో రూపాయి విలువ 27శాతం పతనమైంది.పెద్దనోట్ల రద్దు, అసంబద్ధంగా జీఎస్టీ అమలు, కరోనా సంక్షోభం కారణంగా గత కొన్నేళ్లుగా దేశంలో ఆర్థిక పరిస్థితులు అస్తవ్యస్తంగానే ఉన్నాయి. రూపాయి విలువ క్రమేపీ పడిపోతూనే ఉంది.

రూపాయి పడిపోయేందుకు చాలా కారణాలు ఉన్నాయని చెప్ప వచ్చు. అయితే అందులో ప్రధానంగా అంతర్జాతీయంగా పెరుగుతున్న క్రూడ్ ఆయిల్ ధరలు, దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను ఇతర దేశాల మార్కెట్లలోకి తరలించడం వంటివి మన దేశ కరెన్సీ రూపాయి విలువపై ఒత్తిడి పెంచుతు న్నాయని చెప్పొచ్చు. దీంతో నేడు జీవన కాల కనిష్ఠ స్థాయి అయిన రూ.84.10ని చేరింది అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక కరెన్సీకి ఉండే డిమాండ్, దాని సప్లయ్‌ని బట్టి విలువ పెరుగుతూ తగ్గుతూ ఉంటుంది.ఒక దేశానికి చెందిన వస్తువులు, సేవలకు ఇతర దేశాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంటే ఆ దేశ కరెన్సీ విలువ పెరగడమో, తగ్గడమో జరుగు తుంది.ఆర్థిక వ్యవస్థలో ఇంధన వనరులది కీలక పాత్ర. మనదేశ ఇంధన ఉత్పత్తి, ఉత్పాదకత, ఉత్పత్తి సామర్థ్యం చాలా తక్కువ.భారత్ తన ముడి చమురు అవసరాల్లో 85శాతం దిగుమతుల పైనే ఆధారపడుతోంది. దేశ మొత్తం దిగుమతుల్లో ముడి చమురు వాటా సుమారు 28శాతం. రూపాయి బలహీనతకు ముడిచమురు ధర చాలా ప్రభావం చూపుతున్నది. మన దేశానికి ఇరాన్‌తో చాలా మంచి సంబంధాలు ఉండటం వల్ల వర్తక వాణిజ్యం, మరీ ముఖ్యంగా చమురు దిగుమతులు ఎక్కువగా ఆ దేశం నుంచి గతంలో చేసుకున్నాం.

ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్- ఇజ్రాయిల్ మధ్య భీకర యుద్ధం నడుస్తోంది. దీంతో క్రూడ్ ఆయిల్ ధరలు ఒక్కసారిగా పెరిగి గరిష్ఠ స్థాయికి ఎగబాకాయి. కొద్ది రోజుల క్రితం గ్లోబల్ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 70 డాలర్ల వద్ద ఉండగా.. అది ఇటీవలే దాదాపు పది శాతానికి పైగా పెరిగింది. దీంతో క్రూడ్ ఆయిల్ దిగుమతుల కోసం ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సి వస్తోంది. ఎక్కువ మొత్తం చెల్లించి డాలర్లు కొనుగోలు చేయాల్సి వస్తుండడంతో రూపాయి విలువ పతనమవుతోంది. మరోవైపు అమెరికాలో విడుదలైన సీపీఐ డేటా సైతం రూపాయి విలువ పడిపోయేందుకు కారణమైందని నిపుణులు భావిస్తున్నారు. దీంతో అమెరికా కేంద్ర బ్యాంక్ ఫెడరల్ రిజర్వ్ మరోమారు వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. వచ్చే డిసెంబర్ నెలలో మరో 25 నుంచి 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లు తగ్గించ వచ్చనే అంచనాలున్నాయి. వచ్చే డిసెంబర్‌లో వడ్డీ రేట్ల కోతకు బ్రేకులు పడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.చైనాలో రియల్ ఎస్టేట్ సంక్షోభం ఒక కొలిక్కి వచ్చిందని, మళ్లీ చైనా మార్కెట్ లు పుంజుకున్నాయనే వార్తలతో దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి గ్లోబల్ ఇన్వెస్టర్లు తమ వాటాలను విక్రయిస్తూ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. ఇది కూడా రూపాయి విలువ పతనమయ్యేందుకు కారణమవు తున్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు.

పెట్టుబడులు వెనక్కి వెళ్లిపోవడం వల్ల రూపాయి విలువ క్షీణిస్తున్నది.2008 ఆర్థిక సంక్షోభంలో సైతం మన దేశం నుంచి 11.8 బిలియన్ డాలర్లు విదేశీ పెట్టుబడులు బయటికి వెళ్తే,2022 లోనే దాదాపు 30 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు దేశం దాటి వెళ్లాయి.స్థూల విదేశీపెట్టుబడులు 2022-23 లో 85 బిలియన్ డాలర్లు ఉండగా,2023-24 నాటికి 71 బిలియన్ డాలర్లకు పడిపోయింది. 2021-22 తో పోలిస్తే ,నికర విదేశీ పెట్టుబడులు 2023-24 లో 28 బిలియన్ డాలర్లు పైబడి పడిపోవడం గమనార్హం! విదేశీ సంస్థాగత మదుపు దారులు గత ఏడాది ఏప్రిల్-జులై మధ్య కాలంలో 20.5 బిలియన్ డాలర్లు మనదేశంలో పెట్టుబడులు పెట్టగా,ఈ ఏడాది అదేకా లానికి అది కేవలం 6.5 బిలియన్ డాలర్లకు పరిమితం అయ్యింది. పరిమాణంలో రాజస్థాన్ రాష్ట్రంతో పోల్చగలిగే వియత్నాం దేశం ఈ ఏడాదిలో ఇప్పటివరకు 14.15 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు ఆకర్షించగలిగింది. అమెరికాలో వడ్డీరేట్లు పెంచితే అక్కడే పెట్టుబడులు పెడతారు. మనదేశంలో పెట్టే పెట్టుబడుల పై వడ్డీ కన్నా అమెరికాలో బాండ్ల మార్కెట్ పై ఎక్కువ లాభం వస్తోంది. దీంతో పెట్టుబడులు పెద్ద ఎత్తున తరలిపోతున్నాయి. కరోనా విజృంభణ తరవాత ఈజీ మనీ చలామణీ పెరగటం, ప్రపంచంలో మాంద్యం తాలూకు పరిస్థితులు కూడా డాలర్ మెరుగుపడటానికి కూడా ఒక కారణం అయ్యాయి.ఆసియాలో థారు బట్, మలేసియా రింగిట్, దక్షిణ కొరియా వాన్, ఫిలిప్పైన్స్ పెసో, ఇండోనేషియా రూపయ్యా, చైనా యువాన్ కరెన్సీలు రెండేళ్ళ క్రిందట తీవ్రంగా ప్రభావితమ య్యాయి. వీటన్నిటికంటే ఎక్కువగా భారతీయ రూపాయి దెబ్బతింది.

ఒక దేశ అప్పు గణనీయంగా పెరిగితే, దాని ప్రభావం దేశంలోకి వచ్చే పెట్టుబడులపై పడుతుంది.మన దేశ స్థూల జాతీయోత్పత్తి లో 82శాతం నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అప్పులు ఉండడం గమనార్హం.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ మొత్తం అప్పులు రూ.185 లక్షల కోట్లు! ఈ ఏడాది చేస్తున్న కొత్త అప్పులు రూ.14 లక్షల కోట్లు.కడుతున్న వడ్డీలు రూ.11.9 లక్షల కోట్లు. ఇది కూడా విదేశీ పెట్టుబడులు రాకపోవ దానికి ఒక పెద్ద కారణం. ఎగుమతుల కన్నా దిగు మతుల విలువ ఎక్కువగా ఉంటే వాణిజ్యలోటు ఏర్పడుతుంది. వాణిజ్యలోటు పెరిగినంత కాలం రూపాయి పతనమవుతూనే ఉంటుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆగస్ట్, 24 నాటికి 29,733 కోట్ల డాలర్ల వాణిజ్య లోటు ఏర్పడి మరింతగా రూపాయి పతనానికి దారితీసింది. రాబోయే రోజుల్లో ప్రపంచంలో అనిశ్చిత పరిస్థితులు వెంటాడే అవకాశముందని ఆర్థిక నిపుణుల అంచనా. ప్రపంచ వృద్ధిరేటు మందగిస్తున్న నేపథ్యంలో 2024-25లో ఎగుమతుల్లో జోరు నెలకొంటుందా? అనేది సందేహాస్పదమే.ప్రపంచంలో అనేక దేశాలు మాంద్యంకు గురికావడం ,పశ్చిమాసియా తో బాటు ప్రపంచమంతా యుద్ధ మేఘాలు అలుముకుంటున్న నేపథ్యంలో వాణిజ్యలోటు మరింత పెరిగి రూపాయి ఇంకా పతనం కావచ్చు.

మన దేశ ఆర్థికమంత్రి మాత్రం ఇది రూపాయి పడిపోవడం కాదు, డాలర్ బలపడటమే అంటారు. మరి, రూపాయి విలువ పతనానికి దారితీసే ఆర్థిక పరిస్థితులను చక్కబెట్టే బాధ్యత ప్రభుత్వానికి ఉందా, లేదా? డాలర్‌తో పోల్చినప్పుడు మన దేశంతోపాటు ఇతర దేశాల కరెన్సీలు కూడా బలహీనపడ్డాయని మన ప్రభుత్వం వాదిస్తోంది.అయితే, సామాజిక భద్రత కనిష్టంగా ఉన్న మన దేశంలో రూపాయి మారకపు విలువ తగ్గడం వల్ల సమాజంలో దాదాపు అన్ని వర్గాలమీద విపరీతమైన ప్రభావం పడుతుంది.మన అవసరాల్లో దాదాపు సగం దిగు మతుల వల్లే తీరుతున్నాయి. కాబట్టి ఆ మేరకు పన్నులన్నీ కలపడం వల్ల సామాన్య ప్రజానీకంపై తీవ్ర భారం చూపుతుంది. ముఖ్యంగా ముడి చమురు ధరలు పెరగడంతో దానికి సంబంధించిన అన్ని రకాల సేవలపై దీని ప్రభావం ఉంటుంది. ప్రయాణ చార్జీలు, కూరగాయల ధరలు పెరగడంతో ద్రవ్యోల్బణం అధికమవుతుంది. ప్రజల జీవన వ్యయం పెరగడం వల్ల ఆదాయపు విలువ తగ్గి ప్రజలకు తీవ్ర భారంగా మారుతుంది.

ఇలాంటి పరిస్థితి తలెత్తినప్పుడు ప్రభుత్వాలు, ఆర్‌బీఐ కలిసి కొన్ని కర్తవ్యాలతో ముందుకు సాగాల్సిన అవసరమున్నది. మన ఎగుమతులను, ఉత్పాదకత, సామర్థ్యాలను పెంచుకోవాల్సి ఉంది. దేశంలో నిరుద్యోగం నిరుద్యోగం తాండవిస్తోంది. ప్రభుత్వాలు ఉద్యోగ కల్పన, మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి.దేశానికి ఉపయోగపడే రంగాలలో విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులను ఆకర్షిం చాలి.ఎగుమతిదారులకు పన్ను రాయితీలివ్వాలి. ఎగుమతి రుణాలు సులభంగా లభ్యమయ్యేలా చూడాలి. టెక్స్‌టైల్స్, తోలు వస్తువులు, హ్యాండీక్రాఫ్ట్ ఎగుమతులు ఇటీవల తగ్గాయి. దీన్ని పరి గణించి మళ్లీ ఎగుమతులు పెంచాలి. రూపాయి విలువ పతనం వలన మొత్తం భారం సామాన్య వినియోగదారులపై పడుతుంది. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేస్తే, ప్రభుత్వానికి అదనపు నిధులు,డీవిడేండ్లు సమకూరుతాయి.వాటిని ప్రణాళికాబద్ధమైన వ్యూహంతో వినియోగిస్తే ,మౌలిక సదుపాయాలు పెరుగుతాయి. మౌలిక వసతుల కల్పన జరిగి, శాంతి భద్రతలు మెరుగుపడితే ,పొరుగు దేశాలతో శాంతి నెలకొల్పితే దేశంలో విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచవచ్చు.దాంతో దేశానికి విదేశీ మారక ద్రవ్యం పెద్ద ఎత్తున సమకూరుతుంది. కనుక, సరైన చర్యలు చేపట్టి ఆర్‌బీఐ, కేంద్ర ప్రభుత్వాలు రూపాయి పతనాన్ని నిరోధించాలి. ■

> దేశానికి ఉపయోగపడే రంగాలలో విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులను ఆకర్షించాలి. ఎగుమతిదారులకు పన్ను రాయితీలి వ్వాలి. ఎగుమతి రుణాలు సులభంగా లభ్యమయ్యేలా చూడాలి. టెక్స్‌టైల్స్, తోలు వస్తువులు, హ్యాండీక్రాఫ్ట్ ఎగుమతులు ఇటీవల తగ్గాయి. దీన్ని పరి గణించి మళ్లీ ఎగుమతులు పెంచాలి. రూపాయి విలువ పతనం వలన మొత్తం భారం సామాన్య వినియోగదారులపై పడుతుంది. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేస్తే, ప్రభుత్వానికి అదనపు నిధులు,డీవిడేండ్లు సమకూరుతాయి. వాటిని ప్రణాళికాబద్ధమైన వ్యూహంతో వినియోగిస్తే, మౌలిక సదుపాయాలు పెరుగుతాయి.మౌలిక వసతుల కల్పన జరిగి, శాంతి భద్రతలు మెరుగుపడితే ,పొరుగు దేశాలతో శాంతి నెలకొల్పితే దేశంలో విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచవచ్చు.దాంతో దేశానికి విదేశీ మారక ద్రవ్యం పెద్ద ఎత్తున సమకూరుతుంది. కనుక, సరైన చర్యలు చేపట్టి ఆర్‌బీఐ, కేంద్ర ప్రభుత్వాలు రూపాయి పతనాన్ని నిరోధించాలి

మాయావాదాన్ని అల్లుతున్నారు



బి.వి.రాఘవులు



ప్రధాని నరేంద్ర మోడీ, 'సనాతన ధర్మానికి' తన మద్దతును బహిరంగంగా ప్రకటించినప్పుడే అసలు గుట్టు బయటపడింది. సామాజిక న్యాయాన్ని, సమానత్వ భావనను 'సనాతన ధర్మం' తిరస్కరిస్తుందని ఉదయనిధి స్టాలిన్ గతేడాది సెప్టెంబరులో చాలా పదునైన, విమర్శనాత్మక వ్యాఖ్యలు చేసినప్పుడు, మోడీ ఆ సనాతన ధర్మాన్ని గట్టిగా సమర్థించారు. 'సనాతన ధర్మ' వినాశనమే లక్ష్యంగా ఓ రహస్య ఎజెండా నడుస్తోం దంటూ తమ వ్యతిరేకులను తీవ్రంగా నిందించారు. 'సనాతన ధర్మ' విరోధులపై ఎదురుదాడి చేయడానికి హిందూత్వ ప్రచారదళంలో భాగస్వాములయ్యేలా మంత్రుల్ని, తన పార్టీ సభ్యుల్ని సైతం పురిగొల్పారు. ఒకవైపు సామాజిక న్యాయం కోసం, దళితుల గౌరవ ప్రతిష్ఠల కోసం తాను కట్టుబడి వున్నట్టు పదే పదే మోడీ చేస్తున్న ప్రకటనలు బూటకమని, అంబేద్కర్‌పై ఆయన కురిపిస్తున్న ప్రశంసలు, సంత్ రవిదాస్ విగ్రహం పట్ల ఆయన చూపిస్తున్న భక్తి యావత్తూ ఒట్టి డొల్ల మాత్రమేనని మోడీ తాజా ప్రకటన తేటతెల్లం చేస్తోంది.

"భారత దేశాన్ని వేల ఏండ్ల పాటు ఐక్యంగా ఉంచిన ఆలోచనలు, విలువలు, సాంప్రదాయాలు అన్నీ కలిసి 'సనాతన ధర్మం'గా ఉన్నట్టు మోడీ ప్రకటించారు. అయితే 'ప్రాచీన', 'శాశ్వత', 'సార్వత్రిక సత్యాలు లేదా ధర్మాలు' లాంటి అస్పష్టమైన పదాలను తప్ప, 'సనాతన ధర్మం' చెప్పే ఆలోచనలు, విలువలు, సాంప్రదాయాలు ఏమిటి అన్న సంగతిని మోడీగానీ, ఎదుటివారిని తిట్టిపోయడమే పనిగా పెట్టుకున్న ఆయన అనుచరగణం గాని వివరించలేదు. 'సనాతన ధర్మం' యొక్క మౌలికమైన, ప్రత్యేకమైన 'వర్ణ లేదా కుల వ్యవస్థ' లక్షణాన్ని మరుగుపరచడం కోసమే ఏ వివరణా ఇవ్వలేదు.

అన్ని హంగులూ కలిగి వున్న అతగాడి సేనానులు తమ మాటల గారడీతో సనాతన ధర్మానికి కొమ్ము కాయడానికి తయారయ్యారు. లోకజ్ఞానం, మానవ విలువలు, వ్యక్తిగత విధులు, బాధ్యతలు, ప్రవర్తనా ప్రమాణాలు, నైతిక విలువలు లాంటి మాటల ముసుగులో దాని అసలు సారాంశాన్ని కప్పిపుచ్చుతున్నారు. 'సనాతన ధర్మం' యొక్క నిజ స్వభావాన్ని దాచిపెట్టడానికి దాని చుట్టూ ఆధ్యాత్మిక మాయావాదాన్ని అల్లుతున్నారు. దీనిని సద్గురు వాసుదేవ్ లాంటి ప్రముఖులిచ్చిన వివరణల్లో మనం చూడవచ్చు. "ఈ సనాతన ధర్మం అనే ప్రక్రియ నీలో ప్రశ్నలు రేకెత్తించడం కోసమే ఉంది. ఆ ప్రశ్నల లోతుల్లోకి పోయి దీనంతటికీ మూలం ఏమిటో నువ్వే సహజంగా తెలుసుకుంటావు". ఇలాంటి మరొక గురువు 'సనాతన ధర్మం' "అందర్నీ ప్రేమించి, అందర్నీ కలుపుకొని పోతుందని" వ్యాఖ్యానించాడు. ఒకవేళ మనం ఈ వాదనలను 'సనాతన ధర్మం' యొక్క సారంగా అంగీకరించినా, ఇలాంటి శాశ్వతమైన సత్యాలే మనకు అన్ని మతాల్లోనూ కనిపిస్తాయి. కాని, అమానవీయ కుల, లింగ వివక్షతను ఎదుర్కొంటున్న దళితులు, ఇతర బలహీన కులాల వారి దైనందిన జీవితానుభవాల నుండి తలెత్తే ప్రశ్నలకు ఇట్లాంటి వాదనలు ఏ సమాధానాన్నీ ఇవ్వగల పరిస్థితి లేదు.

ఇంతకూ సనాతన ధర్మం ప్రత్యేకత ఏమిటి? ఏ మాత్రమూ సమర్థించుకోలేని స్థితిలో ఉన్న హిందూత్వ తత్వవేత్తలు తప్పించుకోవడానికి ఇచ్చే వివరణలు, వ్యక్తం చేసే ధర్మాగ్రహం మాట ఎలా వుందన్న దానితో నిమిత్తం లేకుండా వారు సనాతన ధర్మంలో ఉన్న శాశ్వత సత్యాన్ని కప్పిపుచ్చలేరు. కఠినమైన, అమానవీయ, వారసత్వ, పుట్టుక ఆధారిత, నిచ్చెనమెట్ల కుల వ్యవస్థను దాచిపెట్ట లేరు. అత్యంత నిరంకుశమైన, హానికరమైన 'వర్ణాశ్రమ ధర్మం' లేక 'కుల ధర్మం' కొన్ని వేల సంవత్సరాలుగా భారతదేశమంతా విస్తరించివున్న ఏకైక ముఖ్యమైన ఆలోచన, విలువ, సాంప్రదాయం అనే వాస్తవాన్ని వారు విస్మరిస్తున్నట్టు భావించాలి. కాబట్టి మోడీ, సంఘ్ పరివార్ ప్రత్యేకమైన బుద్ధి మాంద్యంతో బాధపడుతున్నట్లు భావించాలి. వేదాలు, ఉపనిషత్తులు, ధర్మ సూత్రాలు, గృహ్యా సూత్రాలు (గృహస్తులు ఆచరించాల్సిన ధర్మాలు, సంస్కారాలు), పురాణాలు, భగవద్గీత అన్నీ వర్ణ లేదా కుల వ్యవస్థను సమర్థిస్తాయి. ఈ వాస్తవాన్ని వారు నిరాకరించగలరా? వర్ణ ధర్మం నుండి పక్కకు మళ్ల తున్నందుకు కఠినమైన శిక్షను విధించడమే కాక, వర్ణ ధర్మ పరిరక్షణ పాలకుల ప్రాథమికమైన బాధ్యత అని చెప్పే మనుస్మృతిని మనం పట్టించుకోకూడదని వారు కోరుకుంటున్నారా?

ఒకవేళ 'కుల వ్యవస్థ వేరు, సనాతన ధర్మం వేరు' అని కుల వ్యవస్థను బలపరిచే వాదనలతో విడగొట్టు కోవాలనుకుంటే, మోడీ ఆ విషయాన్ని ముందు స్పష్టం చేయాలి. ఆ తర్వాతనే తన వ్యతిరేకుల మీద విమర్శలకు పూనుకోవాలి. అది అతనికి కచ్చితంగా తెలియకుంటే శ్రేణీగత, వివక్షా పూరిత 'వర్ణ లేదా కుల ధర్మం' వారి పవిత్రమైన గ్రంథాల్లో భాగంగా ఉన్నాయా లేవా అనే విషయం పై వివరణ ఇమ్మనమని వారు సాధువుల్ని, మత ప్రచారకులని, శంకరాచార్యుల్ని వేడుకోవచ్చు. అయితే, మోడీ ఈ పనిచేస్తారని ఎలా ఆశించగలం? అలా అయితే అతని కపటత్వం బయటపడుతుంది కదా!

ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యల నుండి తలెత్తిన వివాదం హిందూత్వ దళం అసలు రంగును ప్రజల ముందు బయటపెట్టింది. మోడీ, ఆయన అనుచర గణం తాము 19వ శతాబ్దానికి చెందిన అభివృద్ధి నిరోధకులైన సనాతనవాదులకు నిజమైన వారసు లుగా మన ముందు నిల బడ్డారు. ఆ కాలంలో బ్రహ్మ సమాజం, ఆర్య సమాజ్, ప్రార్థనా సమాజ్, రామకృష్ణ మిషన్ వంటి సంస్థలు హిందూ మతానికి అనేక సంస్క రణలు ప్రతిపాదించాయి. ఆ సంస్కరణలను వ్యతిరేకిస్తూ పలు ఛాందసవాద, సాంప్రదాయ హిందూ సంస్థలు పుట్టుకొచ్చాయి. ఆ సంస్థల నాయకులే, 'సనాతన ధర్మానికి' ప్రాచుర్యం కల్పించారు. 'హిందూ' అనే పదం పర్షియన్ మూలాలు కలిగి ఉన్నందువల్ల ఈ 'సనాతన వాద' సేవా తత్పరులు 'హిందూ' పదాన్ని ఇష్టపడక, దానికి బదులుగా 'సనాతన ధర్మం' అనే పదానికి ప్రాధాన్యత ఇవ్వడం ఆసక్తికరమైన విషయం.

> ఇంతకూ సనాతన ధర్మం ప్రత్యేకత ఏమిటి? ఏ మాత్రమూ సమర్థించుకోలేని స్థితిలో ఉన్న హిందూత్వ తత్వవేత్తలు తప్పించుకోవడానికి ఇచ్చే వివరణలు, వ్యక్తం చేసే ధర్మాగ్రహం మాట ఎలా వుందన్న దానితో నిమిత్తం లేకుండా వారు సనాతన ధర్మంలో ఉన్న శాశ్వత సత్యాన్ని కప్పిపుచ్చలేరు. కఠినమైన, అమాన వీయ, వారసత్వ పుట్టుక ఆధారిత, నిచ్చెనమెట్ల కుల వ్యవస్థను దాచిపెట్టలేరు. అత్యంత నిరంకుశమైన, హానికరమైన 'వర్ణాశ్రమ ధర్మం' లేక 'కుల ధర్మం' కొన్ని వేల సంవత్సరాలుగా భారతదేశమంతా విస్తరించి వున్న ఏకైక ముఖ్యమైన ఆలోచన, విలువ, సాంప్రదా యం అనే వాస్తవాన్ని వారు విస్మరిస్తున్నట్టు భావిం చాలి. కాబట్టి మోడీ, సంఘ్ పరివార్ ప్రత్యేకమైన బుద్ధి మాంద్యంతో బాధపడుతున్నట్లు భావించాలి.

(సనాతన ధర్మంపై చర్చ జరుగుతున్న సందర్భంగా ఏప్రిల్‌లో రాసిన వ్యాసం పునర్ముద్రణ)



పుల్కల్ మండలాన్ని అభివృద్ధి చేస్తా

- వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలకు శంకుస్థాపన

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతానని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామ శివారులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల నూతన భవన నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న ఇరిగేషన్, మైనింగ్ శాఖలకు చెందిన సర్వే నంబర్ 417లోని 33 ఎకరాల ప్రభుత్వ భూమిలో రూ.125 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను నిర్మిస్తున్నట్టు చెప్పారు. విద్యా వైద్యం కోసం తమ మండల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా సొంత మండలంలోనే అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజా సంక్షేమానికే రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి రెండేండ్లలో పూర్తి చేసి.. విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామన్నారు. సింగూరు ఎడమ కాలువకు సీసీ నిర్మాణం కోసం రూ.165 కోట్లు మంజూరయ్యాయని, ఆ పనులకు పదిరోజుల్లో శంకుస్థాపన చేయనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, జోగిపేట ఆర్డీవో పాండు, పుల్కల్ తహసీల్దార్ కృష్ణ, ఆర్అండ్‌బీ డీఈఈ రవీందర్, రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, నత్తి దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



అండర్ గ్రౌండ్ ఫైబర్ నెట్‌వర్క్‌కు రూ. 1600 కోట్లివ్వండి

ఇండియా మొబైల్ కాంగ్రెస్ సదస్సులో కేంద్రానికి మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోనే అండర్ గ్రౌండ్ ఫైబర్ నెట్‌వర్క్ సిస్టంతో తెలంగాణ నూతన ఆలోచనలతో ముందుకు వెళ్తోందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. దాదాపు రూ. 3 వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ఈ అండర్ గ్రౌండ్ ఫైబర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అయితే ఈ సిస్టం పూర్తి కావాలంటే దాదాపు రూ. 1600 కోట్ల నిధులు అవసరమని తెలిపారు. ఈ నిధుల్ని కేంద్రం సమకూర్చాలని కోరారు. 15 నుంచి ఢిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న ఇండియా మొబైల్ కాంగ్రెస్ - 2024 సదస్సులో ఆయన రాష్ట్ర ప్రతినిధిగా పాల్గొన్నారు. బుధవారం సెషన్‌లో భాగంగా తెలంగాణ టెలికాం మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీపై మంత్రి ప్రసంగించారు. ప్రభుత్వం తరఫున టీ ఫైబర్, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ సంబంధించి.. గ్రామానికి ప్రతి ఇంటికి నెట్‌వర్క్ సదుపాయం కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని వివరించారు. ఇందులో భాగంగా అండర్ గ్రౌండ్ ఫైబర్ ప్లాన్‌కు కేంద్రం నుంచి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. అటవీ ప్రాంతాల్లో పర్యావరణ శాఖ అనుమతుల విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఇండస్ట్రీల ప్రోత్సాహానికి రాష్ట్రంలో ఉన్న సానుకూలతను వివరించారు. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఇన్వెస్టర్లను కోరారు.

డ్యూటీ మీట్‌లతో పోలీసుల వృత్తి, నైపుణ్యాల్లో మెరుగుదల

- పోలీసు అకాడమీలో రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీమీట్ ప్రారంభోత్సవంలో డీజీపీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పోలీసుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలను మరింతగా ఇమిడింప జేయడానికి పోలీస్ డ్యూటీ మీట్‌లు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని హిమాయత్ సాగర్‌లో గల ఆర్‌బీవీఆర్ పోలీసు అకాడమీలో రాష్ట్ర స్థాయి పోలీసు డ్యూటీ మీట్‌ను డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ, నేరపరిశోధన, ట్రాఫిక్ నియంత్రణలో అనుదినం క్షణం తీరిక లేకుండా గడిపే పోలీసులకు డ్యూటీ మీట్‌లు కొంత తేలికనిస్తాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా రాష్ట్రస్థాయి డ్యూటీమీట్ జరుగుతున్నదని తెలిపారు. ఈ డ్యూటీ మీట్‌లో రాష్ట్రంలోని 26 పోలీసు విభాగాలకు చెందిన 16 బృందాలు పాల్గొంటున్నాయని, మొత్తం 400 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఇందులో తమ ప్రావీణ్యాన్ని నిరూపించుకోనున్నారని తెలిపారు. ఈ డ్యూటీ మీట్‌లో విజయం సాధించిన వారిని వచ్చే ఏడాది 2025 జనవరిలో జరిగే ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌కు ఎంపిక చేస్తామన్నారు. రాష్ట్ర పోలీసులు గతంలో జాతీయ స్థాయిలో జరిగిన డ్యూటీ మీట్‌లలో అనేక బహుమతులను గెలుపొందారని చెప్పారు. ఈ ఒరవడిని ఇకముందు కూడా కొనసాగించాలని సూచించారు. ఇందుకోసం అవసరమైన శిక్షణను ఇస్తామని చెప్పారు. డ్యూటీ మీట్ ఇన్‌చార్జి, రాష్ట్ర సీఐడీ డీజీపీ శిఖాగోయల్ మాట్లాడుతూ.. 1956లో పోలీస్ డ్యూటీ మీట్‌ను ప్రారంభించారని తెలిపారు. శాంతిభద్రతలు, నేరపరిశోధన, సైంటిఫిక్ ఎవిడెన్స్ విభాగాల్లో వివిధ అంశాలపై నాలుగు రోజుల పాటు పోటీలను నిర్వహించడం ద్వారా పోలీసుల్లో వృతిపరమైన పరిణితి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ పోలీసు అధికారులు మహేశ్‌భగవత్, శశిధర్‌రెడ్డి, అవినాశ్ మహంతి, సుధీర్‌బాబు, సత్యనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో మరిన్ని ప్రజా ఉద్యమాలు

బీఎస్పీ ఎంపీ రాంజీ గౌతమ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో మరిన్ని ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని బీఎస్పీ ఎంపీ రాంజీ గౌతమ్ అన్నారు. మనువాద పార్టీల పాలనలో దేశం మొత్తం అల్లకల్లోలమవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో తెలుగు రాష్ట్రాల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను రాజ్యాధికారానికి దూరం చేస్తూ, వారి హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. రెండు చోట్లా పార్టీ మరింత బలోపేతమయ్యే దిశగా ప్రజలతో మమేకం కావాలని కోరారు. కులగణన, పౌర హక్కులు, నిధులు, రాజ్యాధికారం తదితర అంశాల కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ కోఆర్డినేటర్, రిటైర్డ్ డీజీపీ డాక్టర్ జుజ్జవరపు పూర్ణచంద్ర రావు, సెంట్రల్ కోఆర్డినేటర్ బాలయ్య, ఏపీ అధ్యక్షులు బి. పరంజ్యోతి, తెలంగాణ అధ్యక్షులు మందా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక మీడియాలో కంటెంటే కీలకం

ప్రజా సమూహాలతో మెరుగైన సంబంధాలుండాలి

- టెక్నాలజీని అందిపుచ్చుకుంటేనే రాణించడం సులువు
- సృజనాత్మక ఆలోచనలతోనే ప్రత్యేక గుర్తింపు : నవతెలంగాణ వర్క్‌షాపులో మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్



మాట్లాడుతున్న నవతెలంగాణ సీజీఎం ప్రభాకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆధునిక మీడియాలో కంటెంటే కీలకమనీ, మెరుగైన విషయ పరిజ్ఞానాన్ని పాఠకులకు అందించేందుకు జర్నలిస్టులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ, రాజకీయ విశ్లేషకులు, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ నొక్కి చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో నవతెలంగాణ దినపత్రిక సిబ్బందికి నిర్వహించిన వర్క్‌షాపులో ఆయన మాట్లాడారు. పాఠకుల దృష్టికోణంలో పరిశీలించి భిన్నమైన పద్ధతుల్లో కథనాలు రాస్తేనే జర్నలిస్టులకు మంచి గుర్తింపు వస్తుందని చెప్పారు. జనసమూహాలు, కార్మిక, ప్రజా, ఉద్యోగ సంఘాలతో సత్సంబంధాలను కొనసాగించాలనీ, వారి నుంచే అద్భుతమైన సమాచారం అందుతుందని చెబుతూ తన స్వీయ అనుభవంలోని పలు ఉదహరణలను వివరించారు. తెలియని విషయాన్ని తెలుసుకునే విషయంలో భేషజాలకు పోవద్దని, సమాచారాన్ని రాబట్టుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతీ జర్నలిస్టు కూడా టెక్నాలజీ అందిపుచ్చుకోవాలని, అప్పుడే వృత్తిలో రాణించడం సులువు అవుతుందని చెప్పారు. ఏఐ టెక్నాలజీని కూడా వాడుకోవాలన్నారు. అయితే, ఆ సమాచారంలో వాస్తవం ఎంత ఉంది? అది నిజమేనా? అబద్ధమా? అనే దాన్ని నిర్ధారించుకోవాలని, లేనిపక్షంలో ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం కూడా ఉందని హెచ్చరించారు. సృజనాత్మకతతో కూడిన కథనాలు రాసినప్పుడే జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు దక్కుతుందన్నారు. ప్రతి చిన్న అంశాన్ని కూడా వర్గ దృక్పథంతో చూడాలని, అది వార్త అవుతుందా? కాదా? ఏ వర్గం మీద ప్రభావం చూపబోతున్నది? అనే విషయాలను పసిగట్టాలని సూచించారు. ఎంత సమాచారం ఉన్నా దాన్ని అర్థమయ్యే రీతిలో పాఠకులకు విడమర్చి చెప్పినప్పుడే కిక్కు ఉంటుందన్నారు. ఆ పత్రిక చదవకపోతే తాను విలువైన సమాచారాన్ని కోల్పోతామనే భావనను పాఠకుల్లో కలిగిస్తేనే జర్నలిస్టుగా విజయం సాధించినట్టు అని చెప్పారు. రోజురోజుకీ డిజిటల్ మీడియాకు ప్రాధాన్యత పెరుగుతున్నదనీ, ఈ రంగంలోనూ మెరుగైన కంటెంట్‌ను అందించినప్పుడే పాఠకులను ఆకట్టుకోగలమన్నారు. ప్రజాసమూహాలతో సత్సంబంధాలను కలిగిఉండటం, టెక్నాలజీని అందిపుచ్చుకోవడం, సృజనాత్మక రచనలు చేయడం లాంటి విషయాల్లో వర్గ దృక్పథం గల నవతెలంగాణ దినపత్రిక సిబ్బంది ముందువరుసలో ఉండాలని ఆకాంక్షించారు. నవతెలంగాణ హైదరాబాద్ జనరల్ మేనేజర్ లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వర్క్‌షాపులో సీజీఎం పి.ప్రభాకర్, ఎడిటర్ ఆర్.సుధాభాస్కర్, జనరల్ మేనేజర్లు, ఎడిటోరియల్ బోర్డు సభ్యులు, మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఈఆర్సీ కొత్త భవనం ప్రారంభం

రిబ్బన్ కత్తిరించిన డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో




ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) నూతన భవనాన్ని డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కళ్యాణ్‌నగర్ జీఎస్టీ కాలనీలోని సర్వే నెంబర్-145లో నిర్మితమైన ఈ భవనానికి విద్యుత్ నియంత్రణ్ భవన్‌గా నామకరణం చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఈనెల 15న నవతెలంగాణలో 'ఎందుకీ హైరానా!' శీర్షికతో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. హంగు ఆర్భాటం లేకుండా బుధవారం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మీడియా సహా ప్రత్యేకంగా ఎవర్నీ ఆహ్వానించలేదు. కేవలం ఈఆర్సీ ఉద్యోగులు మాత్రమే పాల్గొన్నారు. ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి భట్టి విక్రమార్క కార్యాలయం మొత్తం కలియతిరిగారు. అక్కడ ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్యానల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కమిషన్‌కు అవసరమైన సిబ్బంది, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న సహజవనరులను వినియోగించుకుంటూ 20వేల మెగావాట్ల గ్రీన్‌పవర్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రాష్ట్రాభివృద్ధి విద్యుత్‌తో ముడిపడి ఉందని చెప్పారు. కార్యక్రమంలో టీజీఈఆర్సీ చైర్మెన్ తన్నీరు శ్రీరంగారావు, సభ్యులు ఎమ్‌డీ మనోహరరావు, బండారు కృష్ణయ్య, డిస్కంల సీఎమ్‌డీలు ముషారఫ్ ఫారూఖీ, వరుణ్‌రెడ్డి, ట్రాన్స్‌కో జేఎమ్‌డీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కెమికల్స్‌తో పాల తయారీ

- తయారీ కేంద్రంపై పోలీసుల దాడి
- అదుపులో నిర్వాహకుడు

నవతెలంగాణ-బోడుప్పల్



స్వచ్ఛమైన డెయిరీ పాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పి ప్రజలను మోసం చేస్తూ కెమికల్ పాలను అమ్ముతున్న వ్యక్తిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మేడిపల్లి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ బోయగూడకు చెందిన గజేందర్‌సింగ్ రాజ్ పురోహిత్ పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లిలో కోహినూరు పాల డెయిరీ నిర్వహిస్తున్నాడు. అతను విక్రయించే పాల ఉత్పత్తుల్లో కెమికల్స్ వాడుతున్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం ఎస్ఓటీ, మేడిపల్లి పోలీసులు సంయుక్తంగా దాడి చేశారు. 300 కేజీల పన్నీర్, 4500 లీటర్ల రిఫైండ్ పామాయిల్, 750 లీటర్ల అసిటిక్ యాసిడ్, 16250 కేజీల స్కిమ్డ్ మిల్క్ పౌడర్, 15 లీటర్ల గ్లూకోజ్ లిక్విడ్‌తోపాటు ఇతర ముడి సరుకులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిర్వాహకుడిని మేడిపల్లి పీఎస్‌లో అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది.

పాలిటెక్నిక్ లెక్చరర్ అభ్యర్థులకు నేడు ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని సాంకేతిక విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు గురువారం ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న టీజీపీఎస్సీ కార్యాలయంలో ఈ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. పాలిటెక్నిక్ కాలేజీల్లో 247 లెక్చరర్ పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ ఏడో తేదీన టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.

ఇంటర్ విద్య బలోపేతంపై సుదీర్ఘచర్చ

- విద్యాకమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళితో ఇంటర్ విద్యాజేఏసీ భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్ విద్యావ్యవస్థ బలోపేతం కోసం విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళితో ఇంటర్ విద్యా జేఏసీ సుదీర్ఘంగా చర్చలు జరిపింది. బుధవారం హైదరాబాద్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు, జాతీయ విద్యా విధానంపై చర్చించారు. ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థ పుట్టుక, పరిణామాలు, కార్పొరేటీకరణ వంటి అనేక అంశాలపైన చర్చ జరిగింది. ఇంటర్మీడియట్ విద్యను అందిస్తున్న ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో అమలవుతున్న విధానాలు, నూతన విద్యా విధానం నేపథ్యంలో ఇంటర్ విద్యా వ్యవస్థ భవిష్యత్తు, నూతనంగా ఏర్పాటుచేసిన సమీకృత గురుకులాల వ్యవస్థ ఇలా అనేక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యా జేఏసీ చైర్మెన్ పి మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఎస్ రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళింగ కృష్ణకుమార్, జీజేఎల్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, టీజీఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు కనకచంద్రం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పండుగగా మహర్షి వాల్మీకి జయంతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎం. రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

సీఎంను కలిసిన సంగీత దర్శకుడు దేవీశ్రీప్రసాద్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిశారు. బుధవారం హైదరాబాద్ లో జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో నిర్మాత బండ్ల గణేశ్‌తో కలిసి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ నెల19న గచ్చిబౌలిలోని స్టేడియంలో నిర్వహించనున్న మ్యూజికల్ కార్యక్రమానికి రావాలంటూ సీఎం, డిప్యూటీ సీఎంను ఆయన ఆహ్వానించారు.

క్రమశిక్షణను ఉల్లంఘిస్తే చర్యలు

ఎంత పెద్దవారైనా ఉపేక్షించం

- పార్టీ లైన్‌లో పని చేయాల్సిందే... : హైదరాబాద్ డీసీసీ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎంతటి పెద్ద నాయకుడైన పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ హెచ్చరించారు. పార్టీ నియమ, నిబంధనల ప్రకారం పని చేయాల్సిందేనన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కమిటీ, కార్పొరేటర్లతో ఆయన విడివిడిగా సమావేశమయ్యారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో కాంగ్రెస్ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పది నెలల కాలంలో అనేక అద్భుతమైన పనులు చేసిందని తెలిపారు. అటు రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమ కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టామని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీసిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తారంగా తీసుకెళ్లాలని సూచించారు. ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి మాట్లాడుతూ కాంగ్రెస్ జాతీయ దృక్పథంతో పని చేస్తున్నదని తెలిపారు. రాహుల్ గాంధీ విద్వేషాల వీధిలో ప్రేమ దుకాణం తెరవాలని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పార్టీ నేతలుగా విభేదాలను మరిచిపోయి కలిసి పనిచేయాలన్నారు. సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శులు విష్ణునాథ్, విశ్వనాథం, మేయర్ విజయలక్ష్మి, డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, సమీరుద్దీన్, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

ఉన్నత విద్యామండలి చైర్మెన్‌గా బాలకిష్టారెడ్డి

నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండల వాసికి ఉన్నత పదవి

- వైస్ చైర్మెన్‌గా ఇటిక్యాల పురుషోత్తం
- ఆర్జీయూకేటీ వీసీగా గోవర్ధన్, మహిళా వర్సిటీ వీసీగా సూర్య
- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్‌ఈ) చైర్మెన్‌గా ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఆయన నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేశారు. ఆయన ప్రస్తుతం మహింద్ర విశ్వవిద్యాలయం లా స్కూల్‌లో డీన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన స్వస్థలం నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండలం పర్వతాయపల్లి గ్రామం. ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్‌గా ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం నియమితులయ్యారు. ఓయూలో ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ ఇటీవల ఆయన ఉద్యోగ విరమణ పొందారు. ఆయన స్వస్థలం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామం. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వారు ఈ పదవిలో మూడేండ్లపాటు కొనసాగుతారని తెలిపారు. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ (వీసీ)గా ప్రొఫెసర్ ధనావత్ సూర్య ధనుంజయ్‌ని నియమించారు. ఆమె ప్రస్తుతం ఓయూలో తెలుగు విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) బాసర ట్రిపుల్‌ఐటీ ఇన్‌చార్జీ వైస్ చాన్సలర్ (వీసీ)గా ప్రొఫెసర్ ఎ గోవర్ధన్ నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం జేఎన్టీయూ హైదరాబాద్‌లో కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. వారి నియామకాలకు సంబంధించి విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని వివరించారు. ఉన్నత విద్యామండలి చైర్మెన్‌గా బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్‌గా ఇటిక్యాల పురుషోత్తం గురువారం బాధ్యతలను స్వీకరిస్తున్నారు.



బాలకిష్టారెడ్డి



పురుషోత్తం



గోవర్ధన్



సూర్య ధనుంజయ్

బాలకిష్టారెడ్డి జీవిత నేపథ్యం

ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ఎల్ఎల్ఎం ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో చదివారు. ఇంటర్నేషనల్ ఎయిర్, స్పేస్ లాలో ఎంఫిల్, పీహెచ్‌డీని న్యూఢిల్లీలోని జేఎన్‌యూలో పూర్తి చేశారు. ఆయన 20 ఏండ్లకుపైగా బోధన, పరిశోధన రంగంలో పనిచేశారు. 2017లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. నల్సార్ ఎక్సలెన్స్ పరిశోధన అవార్డును 2020-21లో పొందారు. అంతర్జాతీయ గాలి, అంతరిక్షం న్యాయ విభాగంలో ఆయన ప్రఖ్యాతిగాంచారు. 14 నెలలుగా ఆయన మహింద్ర విశ్వవిద్యాలయంలో న్యాయ స్కూల్‌లో డీన్‌గా పనిచేస్తున్నారు. మోడల్ స్పేస్ లెజిస్లేషన్ ఫర్ ఇండియా ముసాయిదా కమిటీ సభ్యులుగా పనిచేశారు. సెంటర్ ఫర్ ట్రైబల్ అండ్ ల్యాండ్ రైట్స్ (సీటీఎల్ఆర్) ప్రాజెక్టు డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. సెంటర్ ఫర్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ లాస్ (సీఏడీఎల్) డైరెక్టర్‌గా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రెవెన్యూ, భూమి, వ్యవసాయం వంటి వాటికి సంబంధించిన అనేక చట్టాల రూపకల్పనలో భాగస్వాములయ్యారు. ఆయన అనేక పుస్తకాలను రాశారు. ఎయిర్ లా అండ్ పాలసీ ఇన్ ఇండియా (1994), రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఇంటర్నేషనల్ స్పేస్ లా అండ్ పాలసీ (1997), ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఎయిర్ అండ్ స్పేస్ లా (2007), స్పేస్ లా అండ్ కాంటెంపరరీ ఇష్యూస్ (2012), ఏవియేషన్ అండ్ స్పేస్ ఇండస్ట్రీ, ఫ్యూచర్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్, అపార్చునిటీస్ అండ్ చాలెంజెస్ (2023) వంటి పుస్తకాలు అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నాయి. ఎయిర్ అండ్ స్పేస్ లా ఇండియన్ జర్నల్‌కు ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఏడు మంది పీహెచ్‌డీ స్కాలర్లకు, 16 మంది పీహెచ్‌డీలకు పర్యవేక్షణ చేస్తున్నారు.

పురుషోత్తం జీవిత నేపథ్యం

ప్రొఫెసర్ పురుషోత్తం గంధమల్లలో ప్రాథమిక విద్యాభ్యాసం, బేగంపేట్‌లో ప్రాథమికోన్నత విద్యాభ్యాసం, భువనగిరిలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని అంబేద్కర్ కాలేజీలో ఇంటర్, భవన్స్ న్యూసైన్స్ కాలేజీలో డిగ్రీ (బీఏ), నిజాం కాలేజీలో పీజీ (ఎకనామిక్స్), ఓయూలో ఎంఫిల్ (గోల్డ్‌మెడల్), ఓయూలోనే పీహెచ్‌డీని పూర్తి చేశారు. తొలుత ఆర్టీసీలో ఉద్యోగం చేశారు. 2007లో ఓయూ ఎకనామిక్స్ విభాగంలో ఆచార్యులుగా చేరారు. అంగులి, దాలి పుస్తకాలను రాశారు. మాయని గాయాలు, తెలంగాణ పునాది రాళ్లు, దారి తప్పిన దళిత ఉద్యమాలు, ఏ ఊరు సాటిరాదు మా ఊరికి అనే పుస్తకాలను రాస్తున్నారు. 1994లో ఆలేరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. 2001లో టీఆర్ఎస్‌లో వ్యవస్థాపక సభ్యులుగా చేరారు. 2004లో ఆ పార్టీ నుంచి బయటికొచ్చారు. అదే ఏడాదిలో జనతా పార్టీ అభ్యర్థిగా ఆలేరు ఎమ్మెల్యేగా పోటీ చేశారు. 2005లో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఏర్పాటు చేశారు. అదే ఏడాదిలో కోళ్లపడకల్‌లో జాంబవంతుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 2016లో టీజేఏసీలో చేరడంతోపాటు కోకన్వీనర్‌గా ఎన్నికయ్యారు. 2018లో టీజేఏసీ కన్వీనర్‌గా, 2019లో చైర్మెన్‌గా ఎన్నికయ్యారు.



గుజరాత్ పత్తి ధరలను రాష్ట్రంలో అమలు చేయాలి

మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గుజరాత్‌లో అమలవుతున్న పత్తి ధరను తెలంగాణ రాష్ట్రంలోనూ అమలు చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గుజరాత్ రాష్ట్రంలో క్వింటాలు పత్తి రూ.8,257 కు కొంటున్నారని, మన రాష్ట్రంలో రూ.7,521లకే ఎందుకు కొంటున్నారని ప్రశ్నించారు. బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాల కారణంగా పత్తిని నిల్వ చేసుకోలేక రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. రైతులను దళారుల చేతుల్లోకి నెట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ మద్దతు ధరకు మించి ప్రయివేట్ కంపెనీలకు రైతులు పత్తిని అమ్ముకున్నారని ఆయన గుర్తు చేశారు.

దేశాయి బీడీ కంపెనీ ఎదుట కార్మికుల భారీ ధర్నా

డబ్బు వసూలుపై ఆగ్రహం

- దిగొచ్చిన యాజమాన్యం.. సమస్య పరిష్కారానికి హామీ
- పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళన : బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.రమ



నవతెలంగాణ-కామారెడ్డి

దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం కార్మికుల నుంచి ఏడాదికి రూ.20 కోట్లు వసూలు చేయడంపై కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్‌లో ఉన్న కంపెనీ ముందు బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు భారీ ధర్నా నిర్వహించారు. పోలీసులు ఆందోళనను సద్దుమణిగించే ప్రయత్నం చేసినా కార్మికులు వినలేదు. రెండు గంటల పాటు జరిగిన ఆందోళనతో యాజమాన్యం దిగొచ్చి చర్చలకు పిలిచింది. సమస్య పరిష్కారమయ్యేలా చేస్తామని హామీనివ్వడంతో కార్మికులు ఆందోళనను తాత్కాలికంగా విరమించారు. ఈ నెల 23న చర్చల ద్వారా సమస్య పరిష్కారం చేద్దామని యాజమాన్యం ప్రకటించింది. ఈ సందర్భంగా బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.రమ, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఇప్పటికే కంపెనీ యాజమాన్యం ఎన్నడూ లేని విధంగా కార్మికుల నుంచి రూ.20 కోట్లు వసూలు చేసిందని చెప్పారు. ఆ డబ్బులు తిరిగి ఇవ్వాల్సి వస్తుందని ధర్నాకు పోవద్దని కార్మికులను భయభ్రాంతులకు గురిచేసినా.. భారీ సంఖ్యలో వచ్చి విజయవంతం చేశారని అన్నారు. దేశాయ్ కంపెనీ యాజమాన్యం కార్మికుల నుంచి రూ.1000కి పది రూపాయల చొప్పున అన్యాయంగా వసూలు చేస్తోందని, శ్రమ దోపిడీకి గురిచేస్తూ తీవ్ర ఇబ్బందులు పెడుతోందని మండిపడ్డారు. మొత్తం 52 సెంటర్లలో సుమారు రూ.100 కోట్లకుపైగా కంపెనీ అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉన్నత స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాంపిల్ బీడీల పేరుతో రోజుకు 400 బీడీలు వసూలు చేస్తున్నారని, అది ఆపాలన్నారు. కార్మికులకు ఇష్టం లేకున్నా కుర్‌కురే ప్యాకెట్లను కొనాలని బలవంతం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించకపోతే మరోమారు దేశాయ్ బీడీ కంపెనీ ఎదుట పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బాలమణి, ఎస్.వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు, అరుణ్, శ్రీహరి, రాణి, భాగ్యమ్మ, రేణుక, లక్ష్మి ప్రేమలత, జ్యోతి, సత్యం, రాజనర్సు, వాణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి అవమానం

- రంగుపూసిన దుండగులు
- నిందితులను కఠినంగా శిక్షించాలి
- రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్ సెంటర్‌లో నిరసన
- దుండగులను గుర్తించి పట్టుకుంటామని ఏసీపీ హామీ

నవతెలంగాణ-యాచారం

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్ సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రంగుపూసి అవమానించిన దుండగులను కఠినంగా శిక్షించాలని దళిత, ప్రజా సంఘాల నాయకులు బుధవారం ఆందోళనకు దిగారు. మూడు జిల్లాల కూడలిలో ఉన్న మాల్ సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఉంది. అయితే మంగళవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు అంబేద్కర్ విగ్రహ ముఖానికి రంగు పూసి అవమానించే విధంగా వ్యవహరించారు. విషయం తెలుసుకున్న దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల బాధ్యులు పెద్ద ఎత్తున మాల్ సెంటర్‌కు చేరుకుని నిరసన తెలిపారు. రంగు పూసిన అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు, సీఐ శంకర్ కుమార్, పోలీసులతో అక్కడి చేరుకుని అతి త్వరలోనే దుండగులను పట్టుకుంటామని ఆందోళనకారులకు హామీ ఇచ్చారు. పోలీసుల హామీతో నిరసనకారులు ఆందోళన విరమించారు. ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఏసీపీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ పరిధిలోకి హైడ్రా

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని 650 కి.మీ., వరకు హైడ్రా కార్యకలాపాలకు అనుమతి ఇస్తూ పురపాలకశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎమ్ దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని చెరువులు, పార్కులు ఇతర ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణా చర్యలు హైడ్రా చేపడుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ యాక్ట్‌లో సవరణలు చేసినట్టు తెలిపారు.

బిల్డర్ల సమస్యలు పరిష్కరిస్తాం-డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ నగర విస్తరణకు అన్ని చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగితే నిర్మాణరంగం విస్తరిస్తుందనీ, దానిలో బిల్డర్ల పాత్ర ప్రముఖమైందని తెలిపారు. బిల్డర్ల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో బిల్డర్స్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమారెరెడ్డి సమావేశమయ్యారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చేందుకు బడ్జెట్‌లో రూ.పదివేల కోట్లు కేటాయించామన్నారు. ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, వరల్డ్ క్లాస్ స్టేడియాలు, స్కిల్ యూనివర్సిటీ వంటి గొప్ప ప్రాజెక్టులు వస్తున్నాయని తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణభాస్కర్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, తెలంగాణ క్రెడాయ్ అధ్యక్షులు ప్రేమ్‌సాగర్‌రెడ్డి, హైదరాబాద్ క్రెడాయ్ ప్రెసిడెంట్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి, నారెడ్కో ప్రెసిడెంట్ విజయసాయి, తెలంగాణ బిల్డర్స్ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రావు, తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ రిటైర్డ్ ఉద్యోగుల మౌనదీక్ష

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సుప్రీం కోర్టు నిర్ధారించిన క్యాట్ ఉత్తర్వులను యథాతథంగా అమలు చేయాలని తపాలాశాఖ విశ్రాంత ఉద్యోగుల జేఏసీ డిమాండ్ చేసింది. బుధవారం తమ డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్ ఆబిడ్స్ లోని డాక్‌సదన్ (జీపీఓ) ఎదుట తపాలా శాఖ విశ్రాంత ఉద్యోగులు కుటుంబ సభ్యులతో కలిసి మౌన దీక్ష చేపట్టారు. 1980లో తపాలా శాఖలో గంటకు రెండు రూపాయల వేతనంతో తమ సేవలు వినియోగించుకున్నారని తెలిపారు. ఇలాంటి సేవలు అందించినవారు రెండు తెలుగు రాష్ట్రాల్లో 383 మంది ఉండగా, వారిలో 40మంది చనిపోయారని తెలిపారు. 30 ఏండ్లుగా పోరాటం చేస్తున్నా తపాలా శాఖ పట్టించుకోవట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నియామకం ప్రారంభ తేదీ నుంచి పే ఫిక్సేషన్‌లో ఉన్న అవకతవకలు సరిచేసి, ఐదవ సీపీసీ ప్రకారం ఇంక్రిమెంట్లు, పెన్షనరీ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు.

లా కాలేజీలో స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల న్యాయ కళాశాలలో ఈనెల 19న స్పాట్ అడ్మిషన్లు ఇస్తున్నామని ఆ సంస్థ కార్యదర్శి బడుగు సైదులు తెలిపారు. ఈ మేరకు బుధవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లాలోమహేశ్వరంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల మెన్స్‌కాలేజీ, హన్మకొండ కాజీపేటలోని గురుకుల ఉమెన్స్ కాలేజీలో స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటామనీ, అర్హత ఉన్న అభ్యర్థులు నేరుగా హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు హన్మకొండలోని కాజీపేట గురుకుల ఉమెన్స్ లా కళాశాల ప్రిన్సిపాల్ - 9396600601, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం గురుకుల మెన్స్ లా కాలేజీ ప్రిన్సిపాల్ - 9908344469 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

ఎస్ఎల్‌బీసీకి రూట్ మ్యాప్-మంత్రి ఉత్తమ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తిచేసేందుకు రూట్‌మ్యాప్ సిద్ధమైందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. దీనికోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మిషనరి దిగుమతికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. బుధవారం జలసౌధలో నిర్వహించిన దేవరకొండ, మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని నీటి పారుదల ప్రాజెక్టులపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ (సొరంగమార్గం) పూర్తయితే ఏటా రూ.200 కోట్ల విద్యుత్ చార్జీలు ఆదా అవుతాయని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి కోసం రూ.4,637 కోట్లు విడుదల చేశామనీ, ఎస్ఎల్‌బీసీ హైలెవల్ కెనాల్ లైనింగ్‌కు రూ.440 కోట్లు కేటాయించామన్నారు. త్వరలో నక్కలగండి ప్రాజెక్ట్‌ను పూర్తిచేస్తామన్నారు.

నైజీరియాలో గ్యాసోలిన్ ట్యాంకర్ పేలి 140మంది మృతి



అబూజా : నైజీరియాలో గ్యాసోలిన్ ట్యాంకర్ బోల్తా పడి పేలుడు సంభవించిన ఘటనలో 140మంది మరణించారు. మరో 50మంది గాయపడ్డారని పోలీసులు బుధవారం తెలిపారు. ట్యాంకర్ బోల్తా పడిన వెంటనే రోడ్డుపై పడిన చమురును తీసుకునేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు పరుగులు తీశారు. జిగవా రాష్ట్రంలోని మజియా పట్టణంలో అర్ధరాత్రి దాటిన వెంటనే ఈ ప్రమాదం సంభవించింది. హైవేపై వెళుతుండగా వాహనంపై డ్రైవర్‌కు పట్టుతప్పడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని పోలీసు ప్రతినిధి లావాన్ ఆదమ్ తెలిపారు. నైజీరియాలో ఇటువంటి ప్రాణాంతకమైన ట్యాంకర్ ప్రమాదాలు చాలా సర్వసాధారణం. చాలాచోట్ల ట్రాఫిక్ నిబంధనలను పాటించరు. పైగా సరుకు రవాణాకు సమర్థవంతమైన రైల్వే వ్యవస్థ వంటి ప్రత్యామ్నాయాలు లేకపోవడంతో పరిస్థితి మరింత భయంకరంగా వుంటుంది. ట్యాంకర్ బోల్తా పడిన వెంటనే పెద్ద ఎత్తున పేలుడు సంభవించి, మంటలు చెలరేగి ఆ ప్రాంతమంతా అలుముకున్న దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

ఇచ్చేదెంత..పెట్టేదెంత?

(మొదటిపేజీ తరువాయి)

పచ్చడి, సాయంత్రం బెల్లంతో రాగి జావ రాత్రి భోజనంలో వంకాయ కూర, పాలకూర పప్పు, మజ్జిగ, అరటి పండు ఇవ్వాలని మెనూలో సూచించారు. మిగిలిన రోజుల్లో ఉదయం పాలు, వేరుశనగ చిక్కీ, మధ్యాహ్నం భోజనంలోకి ఉడికించిన గుడ్డు, సాయంత్రం పూట రాగి జావ అందించాలని పేర్కొన్నారు. కానీ..ఎక్కడా మెనూ మార్గదర్శకాలు అమలు కావటం లేదు. దీనికి కారణం ధరలు పెరగటం తప్ప..మరొకటి కాదు. నాణ్యత లేని కూరలు, నీళ్ల చారు, రుచిగా లేని భోజనంతో కడుపు నింపుకోలేక విద్యార్థులు అర్ధాకలితో అవస్థలు పడుతున్నారు. అనారోగ్యాలకు గురవుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో హాస్టల్‌లో ప్రశాంత్ అనే విద్యార్థి మరణించిన విషయం విదితమే. ఆ ఘటనలో 24 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. జగిత్యాల జిల్లాలో 15 రోజుల్లో రెండుసార్లు ఫుడ్ పాయిజనైంది. జగిత్యాల జిల్లా పెద్దాపురంలోనూ ఓ విద్యార్థి చనిపోయాడు. ఇలా ఈ ఒక్క ఏడాదిలోనే గురుకులాల్లోని 39 మంది విద్యార్థులు అనారోగ్యాలు, ఫుడ్‌పాయిజన్, ఇతరత్రా కారణాలతో చనిపోయారు. అత్యంత పేదరికం అనుభవిస్తున్న షెడ్యూల్ కులాలకు చెందిన వారే అందులో 31 మంది ఉండటం గమనార్హం. "గురుకులంలో సీటొస్తే మూడు పూటలా బువ్వ దొరుకిద్ది కొడకా..మంచిగా చదువుకో..ఈ కాయకష్టం నువ్వు చేయలేవు. అయ్యబోయిండు..అక్కను ఎట్లనోగట్ల సాదుకుంట. నువ్వైతే మంచిగా చదువుకో. అని అమ్మ చెప్పింది... గురుకులంలో సీటు సంపాదించాను. మూడు పూటలా భోజనం ఏమో కానీ..ఒక్క పూట కూడా సరిగా తినలేకపోతున్నాను. నేనే కాదు..నా తోటి విద్యార్థులందరిదీ ఇదే పరిస్థితి. ఇంటి కాడ కారంతో తిన్నా కడుపు నిండా తినేటోన్ని. ఇక్కడ వండుతున్న కూరలతో ముద్ద దిగడం లేదు. ఈ మధ్యల్నే హాస్టల్లో రెండు సార్లు ఫుడ్ పాయిజన్ అయింది. అప్పటి నుంచి ఆ కాస్త తిందామన్నా భయమేస్తోంది' అని జగిత్యాల జిల్లా పెద్దాపురం ఎస్సీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలోని ఓ విద్యార్థి తన ఆవేదనను వెళ్లబుచ్చాడు. గురుకులాల్లో చదువుతున్న ఎందరో విద్యార్థుల ఆకలి బాధలను తీర్చాల్సిన ప్రభుత్వం మాటలతో సరిపెట్టటం భావ్యం కాదని విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నాయి. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్టు గొప్పలకు పోతున్న అధికారులు, పాలకులు...పలచటి చారు, నాణ్యత లేని కూరలు, ఉడికీ ఉడకని భోజనంతో పౌష్టికాహారం ఎలా లభిస్తుంది? అనే ప్రశ్నకు సమాధానాన్ని దాటవేస్తున్నారు. విద్యార్థుల మనోగతాన్ని అర్థం చేసుకుని వాటికి పరిష్కారం చూపించాల్సిన బాధ్యత కొత్తగా ఏర్పడిన రేవంత్‌రెడ్డి సర్కారుపై ఉంది.

పెరిగిన ధరలకనుగుణంగా మెనూ పెంచాలి

నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలను పెంచాలి. తగిన విధంగా మెనూను మెయింటెన్ చేయాలి. తద్వారా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యత. మాటలతో కాలం గడిపితే.. విద్యార్థుల చదువులు, ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గత ప్రభుత్వానికి భిన్నమైన పద్ధతిలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, చదువు, వసతి, మౌలిక సౌకర్యాలు కల్పించాలి. లేదంటే ఉద్యమాలు తప్పవు.

ఆర్ ఎల్ మూర్తి
అధ్యక్షులు ఎస్ఎఫ్ఐ రాష్ట్రకమిటీ

దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్
- బేతవోలులో బాధితులకు పరామర్శ



నవతెలంగాణ-చిలుకూరు

దసరా పండుగ రోజు అకారణంగా దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో బుధవారం కేవీపీఎస్, డీవైఎఫ్ఐ నాయకులు దళితులను కలిసి మాట్లాడారు. దసరా పండుగ రోజు కనకదుర్గమ్మ ఉత్సవాల్లో ఫోన్ మాట్లాడుతున్న దళిత యువకుడిని అపార్థం చేసుకున్న ఇదే గ్రామానికి చెందిన కొంతమంది బీసీ సామాజిక తరగతికి చెందిన వారు.. దళితులపై దాడి చేసిన విషయం విదితమే.

ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని స్కైలాబ్‌బాబు, రమేష్ పోలీసులను డిమాండ్ చేశారు. వారిని వదిలేసి దళితులపైనే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం దుర్మార్గమన్నారు. దళిత మహిళలని విచక్షణారహితంగా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, కోదాడ శ్రీరాము సివిల్ డ్రెస్‌లో వచ్చి బందోబస్తుకొచ్చినట్టు చెప్పడం సమంజసం కాదన్నారు. పోలీసులు కావాలనే దళితులపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపారన్నారు. ఈ కేసుపై డీఐజీ స్థాయి అధికారితో విచారణ చేయించాలని కోరారు.

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి వద్దకు దళితులు వెళ్తే.. తమ దగ్గరకు ముందుగా వచ్చిన బీసీల పక్షాన్నే నిలబడతామనడం సరికాదన్నారు. వెంటనే దళితులపై పెట్టిన కేసులను విత్‌డ్రా చేసుకొని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు బొడ్డుపల్లి సురేష్, జంగాపల్లి సురేష్, దళిత యువకులు పాల్గొన్నారు.

మహిళల శ్రమపై చిన్న చూపు



ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

- రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - మీర్‌పేట్

సమాజంలో మహిళల శ్రమపై చిన్న చూపు ఉందని, మహిళలను రెండో తరగతి శ్రేణిగానే చూస్తున్నారని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందిహిల్స్‌లో ఐద్వా జిల్లా 4వ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల రక్షణ, హక్కుల సాధన కోసం అహర్నిశలూ కృషి చేస్తూ రాష్ట్రంలో అతిపెద్ద మహిళా సంఘంగా ఐద్వా ముందుకు సాగుతోందని చెప్పారు. మహిళల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. మహిళల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆచరణలో మాత్రం మహిళల పట్ల వివక్ష చూపెడుతూనే ఉన్నాయన్నారు.

సామాజికంగా, మానసికంగా రెండో తరగతి శ్రేణిగానే మహిళను గుర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు మహిళా అభ్యున్నతికి కృషి చేస్తామని చెబుతూనే 33 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో వివక్ష చూపుతున్నారని విమర్శించారు. ఒక బిల్కిస్ భానుకు జరిగిన అన్యాయంపై సంవత్సరాలుగా పోరాటం జరిగిందని చెప్పారు. ఇలాంటి అనేక ఘటనలపై ఐద్వా పోరాటాలు నిర్వహించి.. బాధితులకు అండగా ఉంటోందని తెలిపారు. మహిళలపై లైంగికదాడులు, హత్యలు జరుగుతున్నా.. కఠిన చట్టాలు చేసే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రతి మహిళా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహిళా శ్రమను చిన్నచూపు చూస్తూ వారి హక్కులకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తున్న బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఐద్వా పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులపై క్షుణ్ణంగా చర్చించి భవిష్యత్ పోరాటాలకు శ్రీకారం చుడుతామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళల సాధికారత కోసం ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెబుతుండగా.. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి తీవ్ర భారాన్ని మోపుతోందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనపై ఉద్యమాలు నిర్మించడానికి మహిళలను ఏకం చేస్తున్నామని తెలిపారు.

అనంతరం ఐద్వా రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని 25మందితో ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎం.విజయలక్ష్మి, అధ్యక్షులుగా కె.సుమలత, 12మందితో కార్యదర్శివర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రజాతంత్ర బాధ్యులు కె.భాస్కర్, జగదీష్, ప్రకాష్ కారత్, బాలాపూర్ మండలం బాధ్యులు యాదయ్య, విజయ, యాదగిరి, చారి పాల్గొన్నారు.

విద్యార్థులకు కంచి పీఠాధిపతి ఆశీర్వాదం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రస్తుత విద్యాసంవత్సరంలో కంచిలోని శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వమహావిద్యాలయంలో వివిధ ఉన్నత స్థాయి కోర్సుల్లో తెలంగాణా రాష్ట్రానికి చెందిన 86 మంది విద్యార్థులు చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ కంచి కామకోటి పీఠానికి వెళ్లారు. ఆమెతో పాటు విద్యార్థులందరికీ కంచి స్వామీజీ విజయేంద్ర సరస్వతి ఆశీర్వచనాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి చెందిన 34 విద్యార్థినులు, 52 మంది విద్యార్థులతో శైలజా రామయ్యర్ సమావేశమయ్యారు.

కంచి విశ్వవిద్యాలయంలో భారతీయ సంస్కృతి, ఇంజనీరింగ్, న్యాయశాస్త్రం, ఆర్ట్స్, హ్యూమానిటీస్ తదితర విభాగాల్లో ఈ విద్యార్థులు చేరారు.

సిరిసిల్లలో సెంట్రల్ బ్యాంక్ కొత్త శాఖ ప్రారంభం



నవతెలంగాణ - బిజినెస్ బ్యూరో

ప్రభుత్వ రంగంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తగా సిరిసిల్లలో తన నూతన శాఖను ఏర్పాటు చేసింది. దీనిని బుధవారం ఆ బ్యాంక్ హైదరాబాద్ జోనల్ హెడ్ ధారాసింగ్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురి ఖాతాదారులకు ఆయన కొత్త ఖాతాలను అందజేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం తమ బ్యాంక్ అన్ని విధాలుగా తోడ్పడుతుందన్నారు. ఈ శాఖా ప్రారంభోత్సవంలో వరంగల్ ప్రాంతీయ కార్యాలయం రీజనల్ హెడ్ కృష్ణ మోహన్, సిరిసిల్లా జిల్లా లీడ్ బ్రాంచ్ మేనేజర్ తదితరులు హాజరయ్యారు.

వృద్ధ దంపతుల దారుణ హత్య

- పాత కక్షలే కారణమా..?
- వ్యవసాయ క్షేత్రంలో అనుమానాస్పద మృతి
- రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం కొత్తగూడలో ఘటన


(ఫైల్)

నవతెలంగాణ-కందుకూరు

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలోని కొత్తగూడ వ్యవసాయక్షేత్రంలో బుధవారం జరిగిన వృద్ధ దంపతుల దారుణ హత్య కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా, పెద్ద కొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన ఊషయ్య (70), భార్య శాంతమ్మ (65) కందుకూరులోని కొత్తగూడ రెవెన్యూ పరిధిలో హైదరాబాద్‌కు చెందిన మనోహర్‌రావు వ్యవసాయ క్షేత్రంలో ఏడేండ్లుగా పనిచేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం యజమాని మనోహర్‌రావు వృద్ధ దంపతుల యోగ క్షేమాలు తెలుసుకుని పనుల గురించి ఆరా తీస్తారు. బుధవారం కూడా యోగక్షేమాలు తెలుసుకునేందుకు ఫోన్ చేయగా వారు తీయలేదు. దాంతో కంగారు పడిన ఆయన వ్యవసాయ క్షేత్రంలో ట్రాక్టర్ పనులు చేసే వ్యక్తికి ఫోన్ చేసి పొలం దగ్గరికి పోవాలని సూచించాడు. అతను వెళ్లి చూడగా శాంతమ్మ రక్తపు మడుగులో విగత జీవిగా పడి ఉంది. భయాందోళనకు గురైన ఆ వ్యక్తి.. వెంటనే చుట్టుపక్కల రైతులకు సమాచారం ఇచ్చాడు. శాంతమ్మ భర్త ఊషయ్య కనిపించకపోవడంతో జామ తోటలో వెతకగా దారుణహత్యకు గురైన అతని మృతదేహం కనిపించింది. వెంటనే పొలం యజమానికి విషయం తెలిపాడు. ఆయన పోలీసు లకు సమాచార మివ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలిం చారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. సంఘటనా స్థలాన్ని మహేశ్వరం అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఏసీపీలు లక్ష్మీకాంతం రెడ్డి, కేవీపీ రాజు, సీఐ కె. సీతారాం, స్పెషల్ టీమ్, క్రైమ్ పోలీసులతో పాటు ఎస్ఐలు తనిఖీలు చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నట్టు కందుకూరు సీఐ సీతారాం తెలిపారు. పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

అణగారిన ఆదివాసీలు, అనాథలకు సాయం చేయండి

- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అణగారిన ఆదివాసీలకు, అనాథలకు అవసరమైన సహాయాన్ని అందించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ఆయన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల అధిపతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అనాథ చిన్నారులకు, ఆదివాసీలకు అవసరమైన సహకారమివ్వాలని సూచించారు. సీఎస్ఆర్ కింద చేయగలిగిన 11 రకాల సహాయాలకు సంబంధించిన ప్రతిపాదనలను రాజ్‌భవన్ ప్రభుత్వరంగ సంస్థల ప్రతినిధుల ముందు పెట్టింది. ఈ కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర బ్రాంచ్ చైర్మెన్ అజయ్ మిశ్రా, రాజ్ భవన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. నాగరాజు



నవతెలంగాణ - చంపాపేట్

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని ఐఎస్‌సదన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. నాగరాజు అన్నారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఆయన గతంలో హెడ్ ఆఫీస్ ట్రాఫిక్ అడ్మిన్‌గా పని చేశారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు యాకుత్ నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్ పలు నాయకులు, పోలీస్ సిబ్బంది ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు.



హైదరాబాద్ నగర అభివృద్ధిపై ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ హాజరయ్యారు. సమావేశంలో హైదరాబాద్ నగర మేయర్, డిప్యూటీ మేయర్ వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొని నగర అభివృద్ధిపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సుజాత నాయక్ పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిపై పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమావేశాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం



పారిశుధ్య కార్మికులకు చిరుకానుక అందజేత

నవతెలంగాణ-హయత్‌నగర్

లెక్చరర్స్ కాలనీలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి..బీజేపీ నాయకులతో కలిసి జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు విజయదశమి సందర్భంగా చిరు కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఎలాంటి విపత్తు సమయంలోనైనా ముందుండే వారు పారిశుధ్య కార్మికులని కొనియాడారు. పారిశుధ్య కార్మికులు చేసే సేవకి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ జవాన్ శ్రీనివాస్, సూపర్వైజర్స్, కాలనీ వాసులు కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, భీమిడి వెంకట్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కృష్ణయ్య, రామస్వామి, బీజేపీ నాయకులు గంట్ల ఎల్లారెడ్డి, మోహన్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కడారి యాదగిరి యాదవ్, కృష్ణ రెడ్డి, పారంద సాయి, చంద్ర శేఖర్ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఎన్ఎస్ఆర్ కాలనీ కార్యదర్శిగా ఆశీర్వాదం





నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడ పరిధిలోని నీలం సంజీవరెడ్డి నగర్ (ఎన్ఎస్ఆర్) కాలనీ సీపీఐ(ఎం) పార్టీ ఆరవ శాఖ మహాసభలను బుధవారం నిర్వహించారు. నూతన శాఖ కార్యదర్శిగా జంగిలి ఆశీర్వాదం, సభ్యులుగా కొండిగారి శంకర్, నిమ్మ లక్ష్మయ్య, నక్కల్ల యాదగిరి, ఎం చిన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీపీఐ(ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య మాట్లాడుతూ... పార్టీ ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు నూతన కమిటీ పని చేయాలని సూచించారు. ప్రధానంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద ఎప్పటికప్పుడు స్పందించి.. సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. తుర్కయంజాల్ ప్రాంతంలో భూముల రేట్లు విపరీతంగా పెరగడంతో ఈ ప్రాంతంలో ఉన్న రాజకీయ పార్టీ నాయకులు అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ భూములను ఎఫ్టీఎల్ బఫర్ జోన్ ఆయా కాలనీలో ఉన్నటువంటి పార్కు స్థలాలను కూడా కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అర్హులైన వారికి పకడ్బందీగా అమలు అయ్యే విధంగా చూడాలని అన్నారు. లేని పక్షంలో ప్రజల తరఫున సీపీఐ(ఎం) పార్టీ అండగా నిలబడి పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మున్సిపల్ బాధ్యులు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి కిషన్, నాయకులు ఎం సత్యనారాయణ, కే శారద, కొండగారి శంకర్, నక్కల్ల యాదగిరి, నిమ్మ లక్ష్మయ్య, ఏం చిన్న, కె వెంకట కృష్ణ, పి.శ్రీను, డి శ్రీధర్, కుమార్, అశోక్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

'బడంగ్‌పేట్' కార్యాలయాన్ని సందర్శించిన స్పీకర్



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి సందర్శించారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మధుసూదన్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి హాజరైన స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను, ఎమ్మెల్యే యాదయ్యను మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మున్సిపల్ కార్యాలయానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి, ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రఘు, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదయ్య, సిబ్బంది రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా



- శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్‌లోని మున్సిపల్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, కమిషనర్ జీ. రఘుల ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన వారికి బుధవారం 5వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ ఆటోలోనే చెత్తను వేయాలని సూచించారు. నిర్మానుష ప్రాంతాల్లో, ఖాళీ స్థలాలు, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలోకి వేయాలన్నారు. స్వచ్ఛ ఈ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి భాగస్వాములు కావాలని కోరారు. బహిరంగ ప్రదేశాలు, రోడ్లపై చెత్త వేస్తే మరింత కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

నవతెలంగాణ- నాగోల్

నిర్మాణ స్థలంలో చోరీ చేసిన ఓ నిందితుడిని అరెస్టు చేసిన ఘటన బుధవారం నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ సూర్య నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపూర్ కాలనీ దివ్యాంగుల కాలనీలో గల ఓ నిర్మాణ స్థలంలో ఈ నెల 14న విద్యుత్ వైర్ కట్టలు, ఇతర సామాగ్రి చోరీకి గురైంది. దీంతో ఈ నెల 15న మహమ్మద్ రియాజుద్దీన్ అన్సారి తమ నిర్మాణ స్థలంలో 15 కట్టల విద్యుత్ వైర్లు మరియు ఇతర సామాగ్రి దొంగలించాడని తమ కార్మికుడైన సునీల్ తండ.న్ పై అనుమానం ఉందని ఫిర్యాదు చేసినట్లు సీఐ తెలిపారు. దర్యాప్తులో భాగంగా ఈ నెల 16న విశ్వసనీయ సమాచారం ఆధారంగా అంబర్పేట పటేల్ నగర్‌లో నివాసం ఉంటున్న సుమిత్ తండన్‌ను పట్టుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. అతడు చోరీ చేసిన వైర్లను ఇతర సామాగ్రిని డబ్బుల కోసం విక్రయించినట్లు పేర్కొన్నారు. వెంటనే అతని వద్ద కొనుగోలు చేసిన వారి దగ్గర 35 కిలోల విద్యుత్ వైర్లను మరియు నిందితుని వద్ద 25 వేల నగదును స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు సీఐ సూర్య నాయక్ తెలిపారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌గా మధుసూదన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



నవతెలంగాణ- బడంగ్‌పేట్

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రంలోని పట్లోళ్ల ఇంద్రారెడ్డి స్మారక భవనం జిల్లా కేంద్ర గ్రంథాలయం కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌గా ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు కాలే యాదయ్య, మనోహర్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రియాజ్, పట్టణ మౌలిక సదుపాయాల సంస్థ చైర్మెన్ చల్లా నరసింహారెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి తదితరులు పాల్గొని.. మధుసూదన్ రెడ్డిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్య, క్రీడా రంగాలను ప్రోత్సహిస్తున్నట్లుపేర్కొన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. గ్రంథాలయాలను విద్యార్థులు, నిరుద్యోగులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ సెక్రటరీ మనోజ్ కుమార్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, మనోహర్, బాలు నాయక్, నాయకులు రాళ్ళగుడం శ్రీనివార్ రెడ్డి, ఎర్ర జైహింద్, గ్రంథాలయ సంస్థ సిబ్బంది సత్యం, యాదయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ
చైర్మెన్ మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌గా బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎలుగంటి మధుసూదన్ రెడ్డిని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.

రఘునందన్ చారికి పితృవియోగం



నివాళులర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు, బాలాపూర్ మాజీ సర్పంచ్ గుండోజి రఘునందన్ చారి తండ్రి గుండోజి రాఘవాచారి మంగళవారం సాయంత్రం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి బుధవారం ఉదయం ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, నాదర్ గుల్ రైతు సహకార సంఘం బ్యాంకు చైర్మెన్ మర్రి నర్సింహారెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ పవన్ కుమార్ యాదవ్, ఏనుగు రాంరెడ్డి, మాజీ కౌన్సిలర్ దండు గణేష్, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, టి.గిరీష్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-ఎల్బీనగర్

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన బుధవారం మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

'ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తాం'





నవతెలంగాణ - నాగోల్

ఆర్యవైశ్యుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైటెక్ సిటీ హోటల్ ఐ స్టేలో బుధవారం నిర్వహించారు. ఉప్పల శ్రీనివాస్ గుప్త అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఆర్య వైశ్యులను ఏకం చేయడమే అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తెలంగాణ లో ఐవీఎఫ్ బలోపేతానికి కృషి చేస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తను అభినందించారు.

అనంతరం గంజి రాజమౌళి గుప్త మాట్లాడుతూ.. ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వ్యాపార రంగంలో రాణించాలని అన్నారు. అందుకు అన్ని విధాలా కృషి చేస్తాము అని అన్నారు. ఎన్నో ఏండ్ల కల ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని విధాలా ఆర్య వైశ్యుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఆర్య వైశ్యులకు పదవులు దక్కేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర నాయకులు ముత్యాల సత్తయ్య, సంతోష్ గుప్త , బిజ్జల నవీన్ గుప్త, గట్టు మహేష్ గుప్త, సంబు పాండు గుప్త, కటకం శ్రీనివాస్ గుప్త, చింతల రజినీకాంత్ గుప్త, కొడిపాక నారాయణ, నరేష్ గుప్త, బెల్డే రవి కుమార్ గుప్తా ,గట్టు మహేష్ గుప్త, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త పద్ధతుల ద్వారా జరుగుతున్న నేరాలు

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- నాగోల్ సీఐ సూర్య నాయక్



నవతెలంగాణ- నాగోల్

సమాజంలో కొత్త పద్ధతుల ద్వారా నేరాలు జరుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగోలు సీఐ సూర్య నాయక్ అన్నారు. బుధవారం రాత్రి నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో నాగోలు నుంచి సాయినగర్ వరకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సూర్యనాయక్ మాట్లాడుతూ సైబర్ ట్రాఫికింగ్, మనుషుల అక్రమ రవాణా, వ్యభిచారానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించినట్టు తెలిపారు. మొబైల్ ఫోన్లో ఆన్లైన్ యాప్స్ వాడుతున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు రకరకాల యాప్స్, ద్వారా యువతులను లైంగికంగా మోసం చేస్తూన్నారని అన్నారు. మీ ప్రాంతంలో జరిగే అసాంఘిక కార్యక్రమాలను గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గంజాయి, ఇతర మత్తు విక్రయించే వారు ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా వాహనాల నడిపితే, అదేవిధంగా టూ వీలర్ల పై త్రిబుల్ రైడింగ్ చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగోలు సీఐ శివనాగప్రసాద్, ఎస్ఐ హీనాషేక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఫలించిన కేఎల్ఆర్ కృషి

- మహేశ్వరం నియోజకవర్గం రోడ్లకు రూ.17 కోట్ల నిధులు మంజూరు
- రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు
- కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి కృషి ఫలించింది. మహేశ్వరం నియోజకవర్గానికి గ్రామీణ రోడ్లకు సీఆర్ఆర్ ప్రత్యేక నిధులు రూ.17 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని కేఎల్ఆర్ హర్షం వ్యక్తం చేశారు. మహేశ్వరం, కందుకూరు మండలాల్లో బీటీ రోడ్ల విస్తరణ, బ్రిడ్జిల మరమ్మతులకు ఈ నిధులు వియోగి



స్తామని కేఎల్ఆర్ తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించేలా ప్రభుత్వ పెద్దలను కలిసి





గతంలో వినతిపత్రాలు అందచేసినట్లు తెలిపారు. ఫోర్త్ సిటీ, ఫార్మా, మెట్రో కారిడార్, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ హాబ్‌లతో మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మారుతున్న తరుణంలో రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం హర్షనీయమని కేఎల్ఆర్ తెలిపారు. ఇప్పటికే ఫాక్స్ కాన్ లాంటి అంతర్జాతీయ కంపెనీలతో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తుందన్నారు.

ముత్యం రెడ్డి నగర్‌లో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌లోని ముత్యం రెడ్డి నగర్‌లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి బుధవారం అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ముత్యం రెడ్డి నగర్ పార్కులో పిచ్చి మొక్కలకు నిలయమై పాముల బెడదతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నామని స్థానికులు తెలిపారు. పార్కును ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా శుభ్రం చేయాలని కోరారు. కాలనీలో డ్రయినేజీ వ్యవస్థ, వీధి దీపాలు ఏర్పాటు చేయుట, కుక్కల బెడద నుండి కాపాడాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డికి విన్నవించారు. అనంతరం హార్టికల్చర్ అధికారిని ప్రవీణకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు మల్లేష్ గౌడ్, యాదగిరి గౌడ్, శరన్ గిరి జావిద్ కాలనీవాసులు ఎస్ ఎన్ అంతోని, రాజేష్ కుమార్, రామకృష్ణ, సాయికిరణ్ ,ప్రవీణ్, కుమార్ రమణ చారి, రేఖాదేవి, అను ,సునీత ఎస్ఎఫ్ఏ పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి సర్కారు బీసీల పక్షపాతి : వేముల నాథం గౌడ్



నవతెలంగాణ-బోడుప్పల్

సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ బీసీల పక్షపాతి అని, రాష్ట్రంలో కులగణన చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల నాథం గౌడ్ అన్నారు. బుధవారం కుల గణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిన సందర్భంగా బోడుప్పల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కుల గణనతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బీసీ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి సమతా యాదవ్, పీర్జాదిగూడ మహిళా అధ్యక్షురాలు శ్రీలత, శారద గౌడ్, బందారం నాగేశ్వరావు, పల్లె మైసయ్య గౌడ్, ముత్యాలు, మన్నే రేవతి, మేఘన, సంతోషి, మధుశా తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-మేడ్చల్

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని పలువురు మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం మేడ్చల్ మండల ఎంఈవో ఆఫీస్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిల్లులు రాక అప్పులు చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గుడ్డుకు ప్రభుత్వం రూ.5లు మాత్రమే చెల్లిస్తున్నప్పటికీ బహిరంగ మార్కెట్లో రూ.7 లభిస్తుందన్నారు. ప్రభుత్వం నుండి బిల్లులు రాక తాము ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. మరోవైపు ఉపాధ్యాయులు ఎలాగైనా భోజనం పెట్టాలని ఒత్తిడి తెస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇచ్చే రూ.3 వేల వేతనమైనా సక్రమంగా చెల్లించడం లేదన్నారు. 25 ఏండ్లుగా పనిచేస్తున్న కనీస వేతనాలు ఇవ్వడం లేదని వాపోయారు. గత ప్రభుత్వం సైతం మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచుతామని చెప్పి మోసం చేసిందన్నారు. రూ.10 వేల వేతనం ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఇంకా అమలు చేయడం లేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులను చిన్న చూపు చూస్తూ పట్టించుకునే వారెలేరని తెలిపారు. కార్యక్రమంలో ప్రేమలత, అరుణ, సావిత్రి, భాగ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు రీయంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి : రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-కాప్రా

ప్రభుత్వం తక్షణమే పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి రూ.8 వేల కోట్లపైగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం వల్ల ఉన్నత చదువులకు వెళ్ళేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పేద విద్యార్థులు అప్పులు చేసి మరి సర్టిఫికెట్స్ తీసుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వ రంగంలో డిగ్రీ, పీజీ కళాశాలలు కంటే ప్రయివేట్ కళాశాలలు ఎక్కువ ఉన్నాయని వాటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు చదివి నష్టపోతున్నారని తెలిపారు. విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థుల ఫీజులను గత ప్రభుత్వం వలె ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను ప్రయివేట్ పరంగా మార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇప్పటికైనా ఫీజు చెల్లించాలన్నారు.

పేదింటి విద్యార్థులకు అండగా బీఎల్ఆర్



నవతెలంగాణ-కాప్రా

నాచారంలోని రాఘవేంద్ర నగర్‌కు చెందిన మహమ్మద్ ఖాజా కుమారుడు మహమ్మద్ ఓమర్ ఫరూక్ ఎంబీబీఎస్‌లో 1583 స్టేట్ ర్యాంక్ సాధించాడు. ఉన్నత చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంబీబీఎస్ మొదటి ఏడాది ఫీజు రూ.29 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాచారం డివిజన్‌లో ఇంకా చాలామంది విద్యార్థులు బాగా చదివి ర్యాంకులు సాధించాలన్నారు. పేద విద్యార్థులకు అన్ని రకాలుగా తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, విఠల్ యాదవ్, రామచందర్, భూపాల్ రెడ్డి, దాసరి కర్ణ, వేముల మారయ్య, అజ్మీరి, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, సంజన, యాదగిరి, వెంకట్ రెడ్డి, బాలరాజ్, శేఖర్ గౌడ్, లావణ్య, భాగ్య, మల్లమ్మ కాలనీవాసులు ఓమర్ ఫారుక్ బంధువులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



- కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పీవీఎన్ కాలనీలో బుధవారం ప్రారంభించిన పరిశుభ్రత హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. 16వ తేది నుండి 22 వ తేదీ వరకు వారం రోజుల పాటు జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ప్రతీ డివిజన్‌కు ఒక ప్రత్యేక వాహనం ద్వారా రోడ్లకు ఇరువైపులా ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫారమ్స్, ఇతర ప్రాంతాలలో భవన నిర్మాణ వ్యర్థాల శిథిలాలు తొలగించుటకు జీహెచ్ఎంసీ పారిశుధ్య హైదరాబాద్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీ ఇరువైపులా ఉన్న మట్టికుప్పలను, భవన వ్యర్థ శిథిలాలు తొలగించి ఎప్పటికప్పుడు మన చుట్టూ ఉన్న పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. హైదరాబాద్‌లో అనేక ప్రాంతంలో జన సంచారం లేని, చీకటిగా ఉన్న ప్రాంతాల్లో వ్యర్థాలు వేస్తున్నారని అట్టి వాహనాలపై విజిలెన్స్ నిఘా అవసరమని అన్నారు. డివిజన్‌లోని ఎన్ఎండిసి ప్రధాన రహదారిలో రాత్రి వేళ వ్యర్థాల డంపింగ్ ఎక్కువగా జరుగుతుందన్నారు. ఇంటిలోని భవనాన్ని ఆధునీకరించుకుంటే నిరూపయోగ వ్యర్థాలను జీహెచ్ఎంసీ సీఅండ్‌డీ విభాగం వారి టోల్ ఫ్రీ నెంబర్ 1800 120 1159కు ఫోన్ చేస్తే వారు తక్కువ ఖర్చుతో తొలగిస్తారని విజ్ఞప్తి చేశారు. అనంతరం జోనల్ (ఘనవ్యర్థ) విభాగం పద్మజా ప్రియ, కె. మంజుల పారిశుధ్య అధికారిణి కే మంజుల మాట్లాడుతూ.. నగర పౌరులు ఇల్లు రిపేర్ చేసుకొని భవన వ్యర్థలు రోడ్లపై వేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో చింత శ్రీనివాస్ పారిశుధ్య అధికారి చింత శ్రీనివాస్, బాబు, సత్యనాయణ, కిషోర్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఈ నిర్మాణాల సంగతేంటి..

- ఆదాయం కోల్పోతున్నా పట్టింపు లేదు
- పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు

నవతెలంగాణ-బోడుప్పల్

టీఎస్ బీపాస్ ప్రకారమే అన్ని రకాల అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేపట్టాలనే నిబంధనలకు తూట్లు పొడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్‌లో రెసిడెన్షియల్ జోన్‌లో ఎలాంటి అనుమతులు లేకుండానే కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు కనీసం అటు వైపు చూడడం లేదు.

ఎందుకీ అలసత్వం..

నిర్మాణాల అనుమతుల ద్వారా కార్పొరేషన్‌కు వచ్చే ఆదాయం పూర్తి స్థాయిలో కోల్పోతున్నా అనుమతులు లేని నిర్మాణాల విషయంలో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అధికారులకే తెలియాలి. అనుమతులు లేని నిర్మాణాలను అరికట్టాల్సిన అధికారులు చూసీ చూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనుకంజ వేయడానికి గల కారణాలు ఎంటీ? ఈ నిర్మాణాల వెనక అధికార పార్టీ నాయకుల హస్తం ఎమైన ఉందా? అనేది తేలాల్సి ఉంది.





కార్పొరేషన్ ఆదాయంపై పట్టింపు ఎందుకు లేదు?

కార్పొరేషన్‌కు ఆదాయం సృష్టించడంలో అనేక రకాల కొత్త మార్గాలు అన్వేషించాల్సిన అధికారులు వచ్చే ఆదాయ మార్గాలను కూడా విస్మరించడం వెనక ఉన్న కారణాలేంటో తెలియడం లేదు. కార్పొరేషన్‌కు రావాల్సిన ఆదాయం కాస్తా ప్రయివేట్ వ్యక్తుల జేబుల్లోకి వెళ్తుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం దాల్చాడం వెనుక ఉన్న కారణాలు ఎంటి.. అధికార పార్టీ నేతల వత్తిడిలా.. లేక ఇతర కారణాలు ఎమైన ఉన్నాయా అనేది తేలాల్సి ఉంది.

ఏఎస్ఐ కుటుంబసభ్యులకు భద్రత ఎక్స్ గ్రేషియా చెక్కు అందజేత



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ కంట్రోల్ రూంలో ఏఎస్ఐగా పనిచేస్తూ 2024 ఏప్రిల్ నెలలో అనారోగ్యంతో మరణించిన కె. వెంకట రమణారెడ్డి కుటుంబ సభ్యులకు బుధవారం నేరేడ్‌మెట్‌లోని కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ జి. సుధీర్ బాబు ఐపీఎస్ రూ.7 లక్షల 80 వేల 40 నలభై రూపాయల భద్రత చెక్కులను, భార్య విజితకు రూ.5 లక్షల ఎనభై వేల నలభై రూపాయలు, కూతురు అనన్యకు రూ.2 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి సంక్షేమం తమ బాధ్యత అని, ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు భద్రా రెడ్డి, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ పరిసర ప్రాంతాలలో సుందరీకరణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్ గీతానగర్ లోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల వద్ద ఉన్న ఖాళీ స్థలంలో రాత్రి పూట తాగుబోతులు, పోకిరిలు వాహనాలు ఆపుకొని తాగిన సీసాలు పడవేయడం లాంటి పనులు చేస్తున్నారని, దాని వల్ల స్కూల్ పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్కూల్ టీచర్లు కార్పొరేటర్ శ్రవణ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆడపిల్లలు ఇబ్బంది పడుతున్నారని టీచర్ల కోరిక మేరకు బుధవారం ఖాళీ స్థలంలో సీసీ రోడ్డు, చెట్లతో ప్రహరీ గోడ నిర్మాణం, గోడల మీద పెయింటింగ్ తదితర సుందరీకరణ పనులు రూ.7 లక్షల వ్యయంతో చేపట్టారు. ఈ కార్యక్రమం లో ఈఈ లక్ష్మణ్, ఏఈ నవీన్, రమేష్,జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయురాలు సరస్వతీ, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.



మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ప్రతాప్ సింగారంలో కలిసి తన మనవరాలు పెళ్లికి రావాలని వివాహ పత్రికను అందజేశారు. దీంతో సుధీర్ రెడ్డి తప్పకుండా వస్తానని మాట ఇచ్చారని మల్లారెడ్డి తెలిపారు.
-నవతెలంగాణ,ఘట్కేసర్ రూరల్

దోషులను కఠినంగా శిక్షించాలి



- కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అమ్మ వారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ కుమ్మరి గోడలోని ముత్యాలమ్మ దేవాలయాన్ని బుధవారం స్థానిక కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. దుండగులు అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటన చాలా బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేత సదానంద్‌కు మాతృ వియోగం

- నివాళులర్పించిన మేయర్ శాంతి కోటేశ్ గౌడ్

నవతెలంగాణ - జవహర్ నగర్



జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లేపల్లి సదానంద్ తల్లి మధునమ్మ అనారోగ్యంతో మంగళవారం మధ్యాహ్నం కన్నుమూశారు. బుధవారం జవహర్ నగర్ మేయర్ దంపతులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ అంబేద్కర్ నగర్‌లో వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక హిందూ శ్మశాన వాటికలో అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, అనంతలక్ష్మి ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, బంధువులు పాల్గొన్నారు.

'పరిశుభ్రత హైదరాబాద్'లో పాల్గొన్న క్యానం

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

పరిశుభ్ర హైదరాబాద్-వారసత్వ వ్యర్థాలు తొలగింపు' పేరుతో 21 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని చంద్రగిరి కాలనీలో చేపట్టిన కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మంజుల తో కలసి కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన చుట్టుపక్కల ఉన్న పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యర్థాలను రోడ్లపై వేయకుండా, రవాణా రాకపోకలకు అంతరాయం కలిగించకుండా ఉండేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్ఎఫ్ఏ ఊర్మిళ, కాలనీ వాసులు గౌలికార్ రవీందర్, గౌలీకర్ ఆనంద్ , సూర్య నగర్ అధ్యక్షులు సాయినాథ్, నాగరాజు, కృష్ణ, బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, సాయి సురేష్, బాల, పాల్గొన్నారు.

నిర్మాణాలు జోరు..ఆదాయం బేజారు

- బోడుప్పల్ కార్పొరేషన్‌లో వింత పరిస్థితి
- పెనాల్టీతో ఆదాయం పెంచుకోవాలి



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మాణాలు జోరుగా నిబంధనలు విరుద్ధంగా సాగుతున్నాయి. మున్సిపల్ అధికారులు ఉన్నా లేనట్లుగా వ్యవహరిస్తూ నిర్మాణదారులు ఇష్టారాజ్యంగా కమర్షియల్ షెడ్ల నిర్మాణాలు, పరిమితులకు మించి అంతస్తులు నిర్మిస్తున్నారు. బోడుప్పల్ ప్రధాన రహదారి నుండి హుడా లక్ష్మీ నగర్ వెళ్లేదారిలో సుమారు అయిదు వందల గజాలలో షెడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణం కేవలం మూడు రోజులలో దసర సెలవులు చూసుకొని పూర్తి చేసి పెయింట్ వేశారు. అలాగే కట్టమైసమ్మ వైన్స్ ఎదురుగా దర్జాగా నాలుగు అంతస్తులు నిర్మిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎలాంటి పట్టింపు లేదు. బాలాజీ నగర్ వెళ్లే దారిలో నాలుగు అంతస్తులు నిర్మించి పెయింటింగ్ వేశారు. ఇలాంటి నిర్మాణాలు కార్పొరేషన్ పరిధిలో అనేకంగా ఉన్నాయి. ఇలాంటి పర్మిషన్ లేని నిర్మాణాలు సంబంధిత అధికారులకు తెలిసి జరుగుతున్నాయా..ఎవరైన ప్రజాప్రతినిధుల అండతోనా లేక చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా అర్థం కాని పరిస్థితి మారింది. ఇప్పటికైనా పర్మిషన్ లేని నిర్మాణాలు గుర్తించి వాటికి తగిన పెనాల్టీ వేసి మున్సిపల్ ఆదాయం పెంచే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

చిల్కానగర్‌ను చెత్తరహితంగా చేయడమే లక్ష్యం

నవతెలంగాణ-ఉప్పల్



చిల్కానగర్ డివిజన్‌ను చెత్త రహిత డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. బుధవారం వార్డు కార్యాలయంలో శానిటేషన్ జవాన్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బంది, శానిటేషన్ సూపర్వైజర్, ఎస్ఎఫ్ఏల పనితీరు, ఇంటింటికి వెళ్లి గార్బేజ్ సేకరించే రిక్షాల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ..జీవీపీ పాయింట్స్ వద్ద కెమెరాలు ఏర్పాటుకు కాలనీల సంఘాలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. వారిని సమన్వయం చేసుకుంటూ జీవీపీ పాయింట్ల వద్ద ఎలాంటి చెత్త పడకుండా చూడాలన్నారు. స్వీపింగ్ వ్యవస్థలో అలసత్వం లేకుండా పని చేయాలని ఆదేశించారు. సిబ్బంది కొరత ఉందని కార్పొరేటర్‌కు తీసుకెళ్లగా ఆమె జీహెచ్ఎంసీ కమిషనర్‌తో మాట్లాడి సిబ్బందిని పెంచే ఏర్పాటు, వేతనాల పెంపునకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సానిటరీ సూపర్వైజర్ జగన్ ఎస్ఎఫ్ఏలు జవాన్లు తదితరులున్నారు.

ప్రభుత్వ పథకాలు అమలు కోసమే ఇందిరమ్మ కమిటీలు

- మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్



నవ తెలంగాణ- మేడ్చల్

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసమే ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని నవ భారత్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని మున్సిపాలిటీలు, గ్రామాల్లో వినూత్నంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఇందిరమ్మ కమిటీలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేసి వారికి దక్కేలా చేయడమే ఉద్దేశం మన్నారు. ఎలాంటి పొరపాట్లు అవకతవకలకు తావివ్వకుండా ఇందిరమ్మ కమిటీలతో ప్రభుత్వ పథకాలు అమలయ్యేలా ప్రభుత్వం తగు చర్యలను తీసుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ నర్సింహులు యాదవ్, మండల అధ్యక్షులు గోమారం రమణారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి, వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి



- బీజేపీ నేత భవనాశి శ్రీనివాస్ గుప్తా
- పంచాయతీ కార్మికులకు బట్టల పంపిణీ

నవతెలంగాణ-శామీర్‌పేట

పంచాయతీ కార్మికుల సేవలు ఎనలేనివని బీజేపీ నాయకులు భవనాశి శ్రీనివాస్ గుప్తా అన్నారు. దసరా, దీపావళి సందర్భంగా బుధవారం మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో పారిశుధ్య కార్మికులు లేకుంటే చెత్తా చెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా ఉంటే రోగాలు ప్రబలుతాయన్నారు. వారివల్లే మన గ్రామాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని, అందుకే సఫాయన్న నీకు సలాం అని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు మనం ఎంత చేసినా తక్కువే అన్నారు. గత కొంతకాలంగా పంచాయతీ కార్మికులకు దసరా, దీపావళి పండగ సందర్భంగా బట్టలు పంపిణీ చేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో నిరుడి అశోక్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మతిస్థిమితం లేని వ్యక్తి అదృష్టమైన సంఘటన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడ్‌మెట్ పీబీ కాలనీకి చెందిన లక్ష్మణ్‌రావు (78) మానసిక స్థితి సక్రమంగా బాగాలేనందున దసరా పండగ రోజు (12వ తేదీన) బయటకు వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు తెలిసిన బంధువుల పిల్లల్లో వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు బుధవారం నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నూతన సీఐ సైదయ్యకు శుభాకాంక్షల వెల్లువ




నవతెలంగాణ - జవహర్ నగర్

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన సైదయ్యను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్ ఫారూఖ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ సైదయ్య మాట్లాడుతూ ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని, శాంతి భద్రతల విషయంలో రాజీ పడేది లేదని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ సెక్టార్ ఎస్సై రాము, మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం..

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వ్యక్తి అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వినాయక్ నగర్ నల్ల పోచమ్మ టెంపుల్ వద్ద నివాసం ఉంటున్న మహేష్ (42) వృత్తి మెకానిక్ గా పనిచేస్తుంటాడు. 15వ తేదీ మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. తన భార్య మద్యం ఎందుకు సేవించావని మందలించడంతో మనస్థాపం చెంది ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బంధువులు, స్నేహితులు దగ్గర వెతికినా ఎటువంటి ఆచూకీ తెలియకపోవడంతో అతడి భార్య శ్రవంతి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులు, విజయదశమి (దసరా) సందర్భంగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను, మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిలను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి



బాలానగర్ సీఐగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన నరసింహ రాజును బుధవారం కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారరు. అదేవిధంగా అన్ని వర్గాల వారిని దృష్టిలో ఉంచుకుని సమన్యాయం జరిగేలా ఎవరికీ ఇబ్బందులు కలిగించకుండా పోలీసులకు సహకరిస్తా మని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, కొప్పిశెట్టి రఘు, మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, సతీష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బాలానగర్

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



- పీఏసీ చైర్మెన్ అరికేపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎంచుకున్న మార్గాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పీఏసీ చైర్మెన్ అరికేపూడి గాంధీ అన్నారు. ఇంటర్నేషనల్ త్రో బాల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో.. థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో అక్టోబర్ 10 నుంచి 12 వ తేదీ వరకు నిర్వహించిన ఇండోథాయ్ ఇంటర్నేషనల్ త్రో బాల్ టెస్ట్ సిరీస్ 2024 ఫర్ విమెన్ సిరీస్‌లో, అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి మాదాపూర్‌కి చెందిన క్రీడాకారిణి ఎర్రగుడ్ల స్వాతి యాదవ్ సాధించింది. ఆమెను, పీఏసీ చైర్మెన్ ఆరికెపూడి గాంధీ శాలవతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని త్రో బాల్ పోటీ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి గెల వడం చాలా అభినదించదగ్గ విషయం అని ఆయన కృతజ్ఞతలు తెలియచేసారు. భవిష్యత్తులో మరిన్ని పథకా లు సాధించాలని, మన దేశం, మన రాష్ట్రం, మన ప్రాంతం పేరు ప్రఖ్యాతులు సాధించేలా మరిన్ని విజ యాలు సాధించాలని, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని తెలియచేసారు.

విద్యార్థులు, యువత తాము ఎంచుకున్న మార్గాలలో కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఎంచుకున్న మార్గాలలో సడలని పట్టుదల, కృషి ఉంటె సాదించలేనిది ఏది లేదు అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల అభిరుచులకు తగ్గట్టు శిక్షణ ఇప్పిస్తే వారు ఎంచుకున్న రంగాలలో అద్భుత ఫలితాలు సృష్టిస్తారని తెలిపారు. ఉన్నత శిఖరాలను అధిరోహించి మన దేశ ఖ్యాతిని నలుదిక్కుల విశ్వవ్యాప్తం చేస్తారని ఆయన తెలియచేసారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారిణి తండ్రి మధు యాదవ్, మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింత కింది రవీందర్ గౌడ్, హరి కృష్ణ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలి



- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో డ్రయినేజీ కంట్రోల్ ట్యాంక్ పొంగి, కాలనీలోకి డ్రయినేజీ నీరు పారుతూ ఇబ్బందిగా మారడంతో.. కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్య పరిష్కరించాలని కార్పొరేటర్‌ను పీజేఆర్ నగర్ కాలనీ వాసులు కోరారు. కార్పొరేటర్‌ను సమస్యను స్వయంగా పరిశీలించి, జీహెచ్ఎంసీ సిబ్బందితో క్లియర్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మ్యాన్ హెూల్స్ అన్ని క్లియర్ చేసి నిల్వ ఉన్న నీటిని బయటకు పంపాలన్నారు. అలాగే కాలనీలో డ్రయినేజీ లైన్ పెద్దది నిర్మించి, నీరు నిలిచిపోయే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మరేళ్ల శ్రీనివాస్, సంగమేష్, అగ్రవాసు, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, సూపర్‌వైజర్ శివ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

19న సద్భావన అవార్డు ప్రదానోత్సవం



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో నిర్వహించనున్న సద్భావన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని కాంగ్రెస్ నేత కొప్పిశెట్టి రఘు బండి రమేష్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలానగర్ పార్టీ కార్యాలయంలో బుధవారం కూకట్‌పల్లి ఇన్‌చార్జీ బండి రమేష్‌ను ప్రత్యేకంగా కాంగ్రెస్ నాయకుడు కొప్పిశెట్టి రఘు కలిశారు. ఈ మేరకు ఈ నెల 19న నిర్వహించనున్న సద్భావన అవార్డు ప్రధానోత్స వానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి గీతారెడ్డికి సద్భావన అవార్డు బహుకరించనున్నట్లు కొప్పిశెట్టి రఘు తెలిపారు. కూకట్‌పల్లి ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు సతీష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అరుణ్, అయాజ్, అశోక్, మహిళా డివిజన్ అధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనం : బండి రమేష్

కేపీహెచ్‌బీ: గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనమని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. బోరబండ అల్లాపూర్‌లో జరిగిన గ్యార్మీ షరీఫ్ ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ముస్లిం మత సాంప్రదాయం ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఎవరి మత ఆచారాలను వారు పాటిస్తూనే పరమత సహనాన్ని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, జమీర్, కరీం, అబ్దుల్లా, మస్తాన్ రెడ్డి, గౌస్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



కొలన్ సహకారంతో.. డ్రయినేజీ మరమ్మతులు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని శంకర్ నగర్‌లో 10 వార్డ్‌లో గత 10సం॥ వర్షాకాలంలో డ్రయినేజీ వాటర్ పొంగి అపార్ట్‌మెంట్‌లోనికి చేరుతున్నాయి. దీనివలన అపార్ట్‌మెంట్ వాసులు తీవ్ర అనారోగ్యాలు గురవుతున్నా రు. కావున కాలనీ వాసులు ఎంతో మంది అధికారులను సంప్రదించిన వారు ఎటు వంటి స్పందన ఇవ్వకపోవడంతో.. గత వారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆయన స్పందించి దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్‌తో చర్చించి.. ఏ.ఈ బి. సురేందర్ నాయక్, డి.ఈ వర్కింగ్ ఇన్ స్పెక్ట ర్ నవీన్ గౌడ్‌తో మాట్లాడారు. పెద్ద డ్రయినేజీ లైన్ వేయించి, వారి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు హన్మంతన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లి వాసులు దొడ్ల కృష్ణ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి, శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయ కులు దొడ్ల శ్రీనివాస్, దొడ్ల నాగరాజు, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్



ఇదేం న్యాయం 'గురూ'..?

- 'యంగ్ ఇండియా' పేరుతో సమీకృత గురుకుల విద్యాలయాలు
- తొలిదశలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాపై ప్రభుత్వం చిన్నచూపు
- మొదటి ప్రాధాన్యతలో 'కాంగ్రెస్' ఇలాకాలోనే..!

నవతెలంగాణ-సిటీబ్యూరో

నాలుగు దశాబ్దాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర సామాజిక వర్గాల్లో విద్యను ప్రోత్సహించేందుకు గురుకుల విద్యాలయాలు ఏర్పాటయ్యాయి. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తర్వాత కేజీ టూ పీజీ అంటూ విస్తతంగా గురుకులాలను ప్రారంభించారు. అయితే సామాజికవర్గాల వారీగా కాకుండా అన్ని కులాల వారు ఒకేచోట చదువుకున్నప్పుడే సమతా భావన పరిఢవిల్లుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఈ మేరకు ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు ఆంగ్లంలో చదువు సాగేలా యంగ్ ఇండియా పేరుతో సమీకృత గురుకుల విద్యాలయాల నిర్మాణానికి శ్రీకారం చుడుతోంది. రాబోయే ఐదేండ్లలో రాష్ట్రంలోని 119 నియోజక వర్గాల్లో ఒక్కొక్కటి చొప్పున యంగ్ ఇండియా క్యాంపస్‌లు ఏర్పాటు చేయనుంది. ఒక్కో క్యాంపస్‌లో 2,560 మంది విద్యార్థులు, 120 మంది బోధన సిబ్బంది ఉంటారు. బోధనేతర సిబ్బందిని కూడా కలిపితే దాదాపు 3 వేల మందికి ఈ క్యాంపస్‌లో స్థానం ఉంటుంది. ఇందుకోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేయనున్నారు. అయితే తొలి దశ (పైలట్ ప్రాజెక్టు)లో రాష్ట్ర వ్యాప్తంగా 28 నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా క్యాంపస్‌లు నిర్మించనున్నారు. వీటి నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. వచ్చే ఏడాది దసరా నాటికి ఈ క్యాంపస్‌లు అందుబాటులోకి రానున్నాయి.



స్థానిక కాంగ్రెస్ నాయకులపై విమర్శలు..

'యంగ్ ఇండియా' పైలట్ ప్రాజెక్టులో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు కనీస గుర్తింపు లేకపోవడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. జిల్లా నుంచి డీసీసీ అధ్యక్షులుగా హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా మందముల పరమేశ్వర్‌రెడ్డి, మల్కాజిగిరి నియోజకవర్గం ఇన్‌చార్జిగా మైనంపల్లి హనుమంతరావు, కూకట్‌పల్లి నియోజకర్గం ఇన్‌చార్జిగా బండి రమేష్, కుత్బుల్లాపూర్ నియోజకర్గం ఇన్‌చార్జిగా కొలను హనుమంత్‌రెడ్డి కొనసాగుతున్నారు. వీరికితోపాటు మాజీ ఎమ్మెల్యేలు మలిపెద్ది సుధీర్‌రెడ్డి, కూన శ్రీశైలంగౌడ్‌తోపాటు మరికొందరు నాయకులు సైతం ఉన్నారు. ఇంత మంది బలమైన నాయకులున్నా 'యంగ్ ఇండియా' సమీకృత గురుకుల విద్యాలయాల విషయంలో వారు తమ ప్రభావం చూపించలేక పోయారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

మలి దశపైనే ఆశలు..

ఇప్పటికే జిల్లాలో అద్దె భవనాల్లో అరకొర సౌకర్యాల మధ్య కొనసాగుతున్న గురుకుల విద్యాలయాల్లో అనేక సమస్యలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో యంగ్ ఇండియా గురుకులాల్లో, తొలి దశలో జిల్లాకు ఎందుకు స్థానం కల్పించలేదనే ప్రశ్నకు సరైన సమాధానం కరువైంది. అయితే యంగ్ ఇండియాలో మలి దశలో జిల్లాకు కచ్చితంగా ప్రాధాన్యత ఉంటుందని వినిపించే మాటలు కేవలం కంటి తుడుపు చర్యలు తప్పితే మరొకటి కాదంటూ రాష్ట్ర సర్కార్‌పై సర్వత్రా అసంతృప్తి వ్యక్తమవుతోంది. కాగా సామాజిక పరంగా చూసినా జిల్లా ఎంతో కీలకంగానే ఉంది. రాష్ట్రంలో రెండో అత్యధిక జనాభాతోపాటు, ధనిక జిల్లా కూడా. పేదలు కూడా ఎక్కువగానే ఉన్నారు. జనవహర్‌నగర్, మేడ్చల్, మూడుచింతలపల్లి, ఘట్‌కేసర్, శామిర్‌పేట, కీసర, జగద్గిరిగుట్ట, బాలానగర్, చర్లపల్లి, జీడిమెట్ల లాంటి ప్రాంతాల్లో పేదలు అధికంగా ఉన్నారు.

ఎమ్మెల్యేలు లేకపోవడమే కారణం..!

జిల్లా నుంచి ఒక్కరూ అధికార పార్టీ ఎమ్మెల్యేలు లేకపోవడంతోనే జిల్లాపై రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఐదుగురూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉండటంతో ఈ యంగ్ ఇండియా సమీకత గురుకుల విద్యాలయాలను ఇక్కడ ఏర్పాటు చేస్తే ఈ క్రెడిట్ మొత్తం బీఆర్ఎస్‌కే దక్కుతుందని కాంగ్రెస్ భావిస్తుందనీ, ఈ నేపథ్యంలో ఐదు నియోజకవర్గాలకుగానూ ఒక్క గురుకులాన్ని కూడా కేటాయించ లేదని జిల్లాలో జోరుగా చర్చ నడుస్తోంది. తొలి విడత మొత్తం మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలకే ఎక్కువగా కేటాయించడం పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తొలి దశలో కొన్ని ఉమ్మడి జిల్లాల్లో రెండు, మూడు క్యాంపస్‌లు కేటాయించడం తోపాటు, ఎక్కువగా రాష్ట్ర కేబినెట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రుల నియోజవకర్గాలకే కేటాయించడంతో మంత్రులకే తొలి ప్రాధాన్యత అనే విమర్శలు వస్తున్నాయి. మిగిలిన ఉమ్మడి జిల్లాల్లో సమతూకం పాటిస్తూ కొత్త జిల్లాలకు సైతం అవకాశం కల్పించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

17న జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఈ నెల 17వ తేదీన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించ నున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి తెలిపారు. ఈ పోటీలు ఘట్‌కేసర్ మండలంలోని ఏదులాబాద్ తెలంగాణ సాంఘీక సంక్షేమ కలిత కళా పాఠశాలలో నిర్వహించనున్నట్టు డీఈఓ పేర్కొన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యా యులు బాధ్యత తీసుకుని ఉదయం 9:30 నిమిషాలకు పైన తెలిపిన పాఠశాలలో రిపోర్టు చేసి జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఆదేశించారు.

జీడిమెట్లలో తీవ్ర విషాదం..



కెమికల్ సంపులో పడి కవలలు మృతి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల పారిశ్రామిక వాడలో బుధవారం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కంపెనీలో పని చేసేందుకు వచ్చిన కవలలు సంపులో పడి మృతి చెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళితే...జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ఓ కంపెనీలో రెనోవేషన్ పనులు నడుస్తున్నాయి. అన్నదమ్ములు (కవలలు) రాము, లక్ష్మణ్ కంపెనీలో ఫ్యాబ్రికేషన్ వర్క్ చేస్తున్నారు. ప్రమాదవశాత్తు లక్ష్మణ్ కెమికల్ సంపులో పడిపోయాడు. దానిని గమనించిన రాము వెంటనే తమ్ముని కాపాడేందుకు ప్రయత్నం చేశాడు. తమ్ముని రక్షించే ప్రయత్నంలో రాము కూడా కెమికల్ సంపులో పడిపోవడంతో ఇద్దరు మరణించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు ఆరా తీశారు. షాపూర్ నగర్‌లోని ఓ ప్రయివేటే హాస్పటల్‌కు మృతదేహాలు తరలించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అన్నదమ్ములు ఒకేసారి మరణించడంతో మృతుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించుతున్నారు.

మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి : కార్మిక నాయకుడు ముద్దాపురం మదన్ గౌడ్..



జీడిమెట్లలోని ఓ ఫార్మా ప్రయివేటు లిమిటెడ్ కంపెనీలో కవలలు పనిచేస్తుండగా.. కెమికల్ సంపులో పడి మరణించిన విషయం తెలిసిన వెంటనే కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్ ఘటన స్థలానికి హుటాహుటిన వెళ్లి పరిశీలించారు. ఎలా చనిపోయారు అని అడిగి తెలుసు కున్నారు. చనిపోయిన మృతదేహాలను ఓ ప్రయివేటు హాస్పిటల్‌కి తరలించిన విషయం తెలుసుకొని... ఆసుపత్రికి వెళ్లి మృతదేహాలను పరిశీలించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతానని బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పాడు.

వివాహితపై కన్నేసి..చివరకు చిన్నారి హత్య



- చిన్నారి హత్య కేసును ఛేధించిన సూరారం పోలీసులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

వివాహిత మీద కన్నేసిన నిందితుడు ఆమెను దక్కించుకునేందుకు తనకు అడ్డనుకున్న ముగ్గుర్ని హత్య చేయాలనుకున్నాడు. ఈ క్రమంలో వివాహిత పెద్ద కుతుర్ని హత్య చేసిన ఘటన మేడ్చల్ జిల్లాలో చోటు చేసుకుంది. వివాహిత మీద కన్నేసి చివరికి కూర మృగంలా దారుణానికి ఒడిగట్టాడు.సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో దసరా పండుగ రోజు దారుణ ఘటన జరిగింది. అదృశ్యమైన ఏడేండ్ల చిన్నారి చివరికి ఓ సంచిలో మృత దేహమై కనిపించడ తో కేసు విషాదాంతమైంది. ఈ కేసును మేడ్చల్ జిల్లా సూరారం పోలీసులు ఛేదించారు. నిందితుడిని అరెస్ట్ చేసి విచారించగా, అసలు విషయం వెలుగుచూసింది. వివాహిత మీద కన్నేసి ఆమె కుమార్తె ను ...ఎందుకు హత్య చేశాడో విచారణలో నిందితుడు వివరించాడు.

అసలేం జరిగిందంటే..

మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి బుధవారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా బేల మండలం పాటగూడ గ్రామానికి చెందిన మిశ్రమ్ ప్రభాకర్ ఏడు నెలల క్రితం హైదరాబాద్ వచ్చాడు. ఇద్దరు కుమార్తెలు ఉన్న అదే గ్రామానికి చెందిన మహిళతో కలిసి కుత్బుల్లాపూర్ సర్కిల్ సూరారం కాలనీ, జీవన్ జ్యోతినగర్‌లో ఉంటున్నాడు. కూలి పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మహిళకు ఇద్దరు కూతుళ్ల కాగా, పెద్ద కూతురు జోష్న వయసు ఏడేండ్లు. ఈ క్రమంలో ప్రభాకర్‌కు ఆ ప్రాంతానికే చెందిన తిరుపతి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ప్రభాకర్ తన ఇంట్లోనే తిరుపతితో కలిసి తరుచూ మద్యం సేవించేవాడు. ఆ క్రమంలో ప్రభాకర్ ఇంట్లో ఉన్న మహిళపై తిరుపతి కన్నేశాడు. ఇద్దరు పిల్లలు, ప్రభాకర్ అడ్డు తొలగించుకుంటే ఆ వివాహితను తన సొంతం చేసుకోవచ్చని భావించాడు. తన ప్లాన్ ప్రకారం అక్టోబర్ 12న ఉదయం వివాహిత పెద్ద కుమారు జోష్న (7)ను తన ఇంటికి తీసుకెళ్లాడు. మధ్యాహ్నం తిరుపతి ఆ బాలికను తిరిగి తీసుకొచ్చి ప్రభాకర్ ఇంట్లో వదిలేశాడు. సాయంత్రం మరోసారి ప్రభాకర్ ఇంటికి వచ్చి చూడగా, ఎవరూ లేరని తెలుసుకున్న తిరుపతి... దాంతో బాలికకు మాయ మాటలు చెప్పి బైకు మీద వం లో సా రి తీసుకెళ్లాడు. అయితే రాత్రి అయినా బాలిక ఇంటికి తిరిగి రాకపోవడంతో ప్రభాకర్, మహిళ కలిసి సూరారం పోలీసులను ఆశ్రయించారు. బాలిక అదృశ్యమైందని ఫిర్యాదు చేసి వివరాలు ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ప్రత్యేక బృందాలతో బాలిక ఆచూకీ కోసం గాలించారు. ఈ క్రమంలో మేడ్చల్ పోలిస్‌స్టేషన్ పరిధి బాసరేగడి గ్రామం సమీపంలో ఓ సంచిలో బాలిక మృతదేహం కనిపించింది. ఆ డెడ్ బాడీ అదృశ్యమైన చిన్నారిదేనని పోలీసులు నిర్ధారించారు. బాలిక కనిపించకుండా పోయిన తరువాత నుంచి తిరుపతి జాడ లేక పోవడంతో పోలీసులు ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టారు. బాలికను బైకు మీద తీసుకెళ్లినట్టు సీసీ కెమెరాల ద్వారా గుర్తించిన పోలీసులు మంగళవారం నిందితుడు తిరుపతిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం : మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి

నేరాల నియంత్రణ, కేసులు చేదనలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రిచ వచ్చన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని కాలనీల ప్రజలు, ప్రజాప్రతి నిధులు ముందుకు రావాలని, కాలనీలలో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత అసాంఘిక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. వారిని సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మహిళలకు, బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలేత్తితే డయల్ 100, షీటీమ్‌కు సంప్రదించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సూరారం సీఐ భరత్ కుమార్, డీఐ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జేఎన్‌టీయూహెచ్‌లో బాస్కెట్ బాల్ సెలక్షన్ ట్రయల్స్



- సౌత్ జోన్ బాస్కెట్ బాల్‌కు ఎంపికైన పురుషుల జట్టు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ బాస్కెట్ బాల్ సెలక్షన్ ట్రయల్స్‌ను యూనివర్సిటీలో నిర్వహించారు. జె.ఎన్.టి.హెచ్ యూనివర్సిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన బాస్కెట్ బాల్ కోర్ట్‌లో జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ సెక్రెటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్ ఆధ్వర్యంలో సెలక్షన్‌ను నిర్వహించారు. ఈ ట్రాయల్స్‌లో వివిధ కళాశాల నుంచి సుమారు 150 మంది పాల్గొన్నారు. ఈ సెలక్షన్ ను ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డా.నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు క్రైస్ట్ యూనివర్సిటీ బెంగళూరులో జరిగే సౌత్ జోన్ బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. నవంబర్ 1వ తారీఖు నుంచి నవంబర్ 5వ తారీకు వరకు జరిగే టోర్నమెంట్లో జేఎన్‌టీయూ జట్టు పాల్గొననుంది. ఈ సెలక్షన్‌ను భాస్కట్ బాల్ కోచ్ అమృత్ రాజ్ పర్యవేక్షణలో నిర్వహించారు. వివిధ కళాశాల నుంచి ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | అక్టోబర్ 17, 2024 | www.navatelangana.com

టీపీసీసీ చీఫ్‌కు డిప్యూటీ మేయర్ సత్కారం



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ పీసీసీ చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్‌ను డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డిలు బుధవారం గాంధీభవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉద్యమ నేతకు పదవీ హర్షణీయం

- శ్రీరామ్ శివకుమార్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మెన్‌గా తెలంగాణ ఉద్యమ కారుడు, ఓయూ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తంను నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి హైదరాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో కోఆర్డినేటర్ శ్రీరాం శివ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. పురుషోత్తంకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. వంగా ఉపేందర్ టీజేఏసీ ట్రెజరర్ పి సుభాష్, టీజేఏసీ హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్, గిరి రాజ్ ప్రతాప్ సతీష్, శామ్యూల్ వినయ్ లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

90 శాతం కామర్స్ విద్యార్థులకు ఉద్యోగాలు

- అభినందించిన రిజిస్ట్రార్



నవతెలంగాణ-ఓయూ

ఓయూ క్యాంపస్‌లో కామర్స్‌లో స్నాతకోత్తర విద్య పూర్తి చేసిన దాదాపు 90 శాతం విద్యార్థులకు ఉద్యోగావకాశాలు దక్కినట్టు డిపార్ట్ మెంట్ ప్రకటించింది. ఎంకాం, ఎంకాం ఐఎస్ చదివిన విద్యార్థులు నాలుగో సెమిస్టర్ పూర్తికాకుండానే ఉద్యోగాలకు ఎంపిక కావటం పట్ల రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పప్పుల. లక్ష్మీనారాయణ ఆనందం వ్యక్తం చేశారు. ఓయూలో జరిగిన క్యాంపస్ రిక్రూట్ మెంట్లలో విద్యార్థులు డెలాయిట్, యూఎస్ కన్సల్టెంట్లుగా అత్యంత పోటీతత్వమైన ఉద్యోగాల్లో పోటీ పడి రూ. 7.6 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. డిగ్రీ లెక్చరర్లు, జూనియర్ లెక్చరర్లు, స్కూల్ టీచర్లు (ఎస్‌జీటీ/టీ, స్కూల్ అసిస్టెంట్లు) సహా పలువురు విద్యార్థులు ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారని వెల్లడించారు. పలువురు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారని ప్రొఫెసర్ శేఖర్ ఇంద్రకంటి వెల్లడించారు. డిపార్ట్ మెంట్ నుంచి 20 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన యూజీసీ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు ఏటా అర్హత సాధిస్తారని వెల్లడించారు. భారతీయ విశ్వవిద్యాలయాలలో అత్యధిక విజయాల రేటులో పొందే విద్యాసంస్థల్లో ఓయూ అగ్రభాగాన నిలిచిందని అధ్యాపకులు తెలిపారు. ఓయూ కామర్స్ విద్యార్థుల విజయానికి గుర్తుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ సహా పలువురు ముఖ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి ప్రొ. ఎం. గంగాధర్, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ సీనియర్ ప్రొ. డి. చెన్నప్ప, ఛైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ప్రొ. కె. కృష్ణ చైతన్య, ప్లేస్ మెంట్ సెల్ అధికారి ప్రొ. ఇంద్రకంటి శేఖర్, ప్రొ.ఎ. ప్యాట్రిక్, ప్రొ.కవితా దేవి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు, అధ్యాపకులకు రిజిస్ట్రార్ శుభాకాంక్షలు తెలిపారు.

8 కేంద్రాల్లో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు

- ఈ నెల 21 నుంచి 27వరకు నిర్వహణ
- హాజరుకానున్న 5613 మంది అభ్యర్థులు
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు (కన్వెన్షనల్/డిస్క్రిప్టివ్ టైప్) జిల్లాల్లో 8 పరీక్షా కేంద్రాల్లో ఈ నెల 21 నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. హాల్ టిక్కెట్లు ఈ నెల 14వ తేదీ నుంచి అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అభ్యర్థులను మధ్యాహ్నం 12:30 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారనీ, పరీక్షా కేంద్రాల గేట్లు మధ్యాహ్నం 1:30 గంటలకు మూసేస్తారనీ, మధ్యాహ్నం 1.30 తర్వాత అభ్యర్థులెవరూ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమన్నారు. మొదటి పరీక్షకు ఉపయోగించిన అదే హాల్ టిక్కెట్ మిగిలిన ఆరు పరీక్షలకు ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు నలుపు/నీలం బాల్ పాయింట్ పెన్నులు, పెన్సిల్ అండ్, ఎరేజర్, హాల్ టికెట్‌ను దానిపై అతికించిన ఫోటో, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో ఐడీ కార్డ్‌ను మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం/నలుపు)తో మాత్రమే రాయాలని తెలిపారు. అభ్యర్థి ఫోటోగ్రాఫ్, సంతకం ముద్రించిన చిత్రాలు స్పష్టంగా ఉన్న హాల్ టికెట్ మాత్రమే చెల్లుబాటు అవుతుందనీ, దీన్ని నిర్ధారించుకోవడానికి, లేజర్ ప్రింటర్‌తో ఏ-4 సైజు కాగితంపై ముద్రించిన హాల్ టిక్కెట్‌ను తీసుకురావాలనీ, ఉత్తమంగా తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్‌తో పాటు కలర్ ప్రింటర్‌ను పరీక్షా కేంద్రానికి వచ్చే ముందు ప్రింటెడ్ హాల్ టికెట్‌లోని నిర్దేశిత స్థలంలో అతికించాలనీ, లేకుంటే అభ్యర్థి దరఖాస్తు తిరస్కరిస్తారని చెప్పారు. డౌన్‌లోడ్ చేసిన హాల్ టిక్కెట్‌లో అస్పష్టమైన ఛాయాచిత్రం ఉంటే, అభ్యర్థి మూడు (3) పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను సక్రమంగా చివరిగా అధ్యయనం చేసిన సంస్థ గెజిటెడ్ అధికారి/ప్రిన్సిపాల్‌తో ధవీకరించబడిన ఒక అండర్‌టేకింగ్‌తో పాటు (www.tspsc.gov.in) వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌ను తీసుకురావాలనీ, పరీక్ష హాల్‌లోని ఇన్విజిలేటర్‌కు అప్పగించాలనీ, విఫలమైతే అభ్యర్థి పరీక్ష హాల్‌లోకి అనుమతించరని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థి తమ గ్రూప్-1 సర్వీసెస్ ఆన్‌లైన్ అప్లికేషన్‌లో ఎంచుకున్న భాషలో అన్ని మెయిన్స్ పరీక్షలను (జనరల్ ఇంగ్లీష్ మినహా) రాయాలనీ, పరీక్షను ఎంచుకున్న భాషలో కాకుండా ఇతర భాషలో రాస్తే, ఆ సమాధానాల బుక్‌లెట్‌లు మూల్యాంకనం చేయబడవని తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్‌పై ముద్రించిన సూచనలను తప్పకుండా చదవాలని కలెక్టర్ సూచించారు.

కార్మిక శాఖకు మంత్రిని కేటాయించాలి

- కార్మిక సంక్షేమ పథకాలు అమలు చేయాలి
- సీఐటీయూ సీనియర్ నాయకులు సీహెచ్ చంద్రశేఖర రావు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

కార్మిక శాఖకు మంత్రిని కేటాయించాలని సీఐటీయూ సీనియర్ నాయకులు సీహెచ్ చంద్రశేఖర రావు డిమాండ్ చేశారు. సీఐటీయూ హైదరాబాద్ జిల్లా నాయకులు కామ్రేడ్ ఏబీవీ చలం 8వ వర్ధంతి సందర్భంగా యూసఫ్ గూడా లేబర్ అడ్డా వద్ద యూనియన్ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో చలం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు దాటినా ఇప్పటివరకు కార్మిక వర్గానికి ,కార్మిక శాఖకు మంత్రిని కేటాయించలేదని, వెంటనే మంత్రిని కేటాయించాలని, కార్మిక సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని కోరారు. అడ్డా మీద కార్మికులందరికీ రక్షణగా సంక్షేమ పథకాలు వచ్చే విధంగా చూడాలని చెప్పారు. రెండు నెలలుగా లేబర్ ఆఫీసులో కార్మిక శాఖ సర్వర్ ,కంప్యూటర్లు పనిచేయడం లేదని, కార్మికులు సంక్షేమ పథకాల అప్లై చేసుకోవాలన్నా, కొత్తగా కార్డు నమోదు చేయాలన్నా సర్వర్లు పనిచేయడం లేదని తెలిపారు. వెంటనే వాటిని పనిచేసే విధంగా చూడాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఎం క్యాంప్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తామని వెల్లడించారు. కార్మికుల సమస్యలపై పోరాటం చేయటమే నాయకులకు నిజమైన నివాళులు అన్నారు. పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాపర్తి అశోక్, వై. యాదగిరి, పి వెంకటరమణ, కష్ణ ,పుల్లయ్య ప్రసాద్ ,తిరుపాలు, కుమారు శ్రీనివాసు, దుర్గేష్ ,పాపారావు నాయుడు పాల్గొన్నారు.

చెత్త సేకరణ రిక్షాల పంపిణీ



నవతెలంగాణ-ఓయూ

సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పారిశుధ్య కార్మికులకు సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ సులభతరం చేసేందుకు మొత్తం 10 రిక్షాలను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఒక్కొక్క రిక్షాను రూ. 24 వేల వ్యయంతో కొనుగోలు చేసినట్టు చెప్పారు. మొత్తం రూ. 2 లక్షల 40 వేలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డీఈ ఈ వెంకటేష్,ఎమ్మెల్యే పద్మారావు వ్యక్తిగత సహాయకులు గోపాల్ బీఆర్ఎస్ నాయకులు అశోక్,లక్ష్మి,బాలాజీ పాల్గొన్నారు.



రూ. 45 లక్షలతో అభివృద్ధి పనులు .

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

సోమాజిగూడ డివిజన్‌లోని శ్రీనివాస్ నగర్ వెస్ట్ కాలనీలో వర్షం నీరు వెళ్లేందుకు, సివరేజీ నీటి కాలువ పుననిర్మాణం, కొత్త పైప్‌లైన్ శ్రీనివాసనగర్ (వెస్ట్) నుంచి మైత్రీవనం వరకు వేసేందుకు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, రూ. 45 లక్షలవ్యయంతో మంజూరు చేయించి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డీఈ కష్ణ చైతన్య, ఏఈ భరత్, కాలనీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు, రవీంద్ర, జహీర్, కవిత, సిర్ష భార్గవి, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమించేవారిపై కఠిన చర్యలు

- నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్



నవతెలంగాణ-బేగంపేట్:...

నార్త్ జోన్ పరిధిలోని లాడ్జీలు, హెూటళ్లు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, నిబంధనలు అతిక్ర మించే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని నార్త్‌జోన్ డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ హెచ్చ రించారు. బుధ వారం నార్త్ జోన్పరిధిలోని హెూటళ్ల,లాడ్జీల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల గోపాలపురం పోలీసుస్టేషన్ పరిధిలోని మెట్రోపోలిస్' హెూటల్లో మునవర్ జామా పేరుతో 50 గదులు బుక్ చేసుకున్నాడని తెలిపారు. వివిధప్రాంతాల నుంచి 151 మంది సభ్యులను రప్పించివారికి నెల రోజుల పాటు ఇంగ్లీష్ స్పీకింగ్ అండ్ పర్సనాలిటీ డెవెలప్మెంట్ శిక్షణ నిర్వహిస్తున్నట్టు ఆమె వెల్లడించారు. అయితే ఇక్కడశిక్షణ పొందుతున్న ముంబైకి చెందిన సల్మాన్ అనే వ్యక్తి ఈనెల 14న ముత్యాలమ్మ గుడిలో దేవత విగ్రహాలను ధ్వంసం చేశాడని తెలిపారు. ఈ ఈవెంట్‌ను నిర్వహించడానికి నిర్వాహకులు ,హెూటల్ యాజమాన్యం ఎటువంటి అనుమతులు తీసుకోకపోగా,స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వలేదన్నారు . ఈ నేపథ్యంలో హెూటల్ మెట్రోపాలిస్ ట్రేడ్ లైసెన్సును సస్పెండ్ చేశామని, అలా గే హెూటల్‌ను కూడా సీజ్ చేయించామని వెల్లడించారు. హెూటల్ యాజమాన్యం, కోర్సు నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేశామన్నారు. ఈ నేపథ్యంలో నార్త్‌జోన్ పరిధిలో ఉన్న లాడ్జీలు, హెూటల్ యజమానులు నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రజల భద్రతకు విఘాతం కలిగిస్తే, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. తమ తమ హెూ టల్, లాడ్జీలకు వచ్చే సందర్శకుల వివరాలను రిజిస్టర్ చేయాలని, రోజువారి ఎంట్రీలను ఆయా పోలీసు స్టేషన్లో అందజేయాలని సూచించారు. లాడ్జ్‌కు వచ్చే వారి ఐడీ కార్డులను తీసుకోవాలని, వాటిని భద్రపరచాలని, ప్రతి లాడ్జ్, హెూటల్ వద్ద సీసీ టీవీ ఏర్పాటు చేయాలని అంతేకాకుండా, హెూటల్లో నిర్వహించే ఏదైనా వాణి జ్య కార్యక్రమంపై తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అవసరమైన అనుమతిని తప్పనిసరిగా నిర్వా హకులు తీసుకోవాలన్నారు.

సీతాఫలమండిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

సీతాఫలమండిలోని డబుల్ బెడ్రూమ్ ఇండ్ల వద్ద స్టామ్ వాటర్ లైన్ పనులను అధికారులు నాయకులతో కలిసి బుధవారం కార్పొరేటర్ సామల హేమ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రూ. 17 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టినట్టు ఆమె తెలిపారు. గత బీఅర్ఎస్ ప్రభుత్వ హయంలో అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ పనులు మంజూరైనట్టు చెప్పారు. ఇప్పుడు పనులు మొదలు పెడుతున్నట్టు తెలిపారు. అలాగే ఫ్రైడే మార్కెట్ నుండి మార్కండేయ నగర్ సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. దాదాపు రూ. 20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నట్టు కార్పొరేటర్ తెలిపారు .త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి ఇబ్బందులూ ఉన్న తమ దష్టికి తీసుకురావాలని కోరారు. జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ ఎస్ నాయకులు కరాటే రాజు, లక్ష్మి, రవి, బాలాజీ, సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జలెందర్ రెడ్డి,చందర్ పాల్గొన్నారు.

ఓయూ వీసీగా మాలలను నియమించాలి

- ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా)



నవతెలంగాణ-ఓయూ

ఓయూకు వీసీగా మాలలను నియమించాలని ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.మంచాల లింగస్వామి కోరారు. బుధవారం ఓయూలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. "తెలంగాణ వ్యాప్తంగా వివిధ యూనివర్సిటీల్లో పని చేస్తున్న మాల ప్రొఫెసర్లు తెలంగాణ ఉద్యమంలో విద్యావంతులుగా, మేధావులుగా క్రియాశీలక పాత్ర పోషించారు. తమ రచనలతో, ప్రసంగాలతో ఉద్యమానికి ఊపిరి పోసి చోధక శక్తులుగా పని చేశాంఏ. తెలంగాణ ఆవశ్యకతను అప్పటి ప్రభుత్వాలకు తెలియజే యడంలో మాల ప్రొఫెసర్లు ముందు వరుసలో ఉన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములయ్యారు. తెలంగాణ ఉద్యమంతో పాటు డా.బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలేల ఆలోచనా విధానంలో పని చేస్తూ అనేక సామాజిక ఉద్యమాలకు మద్దతుగా నిలబడ్డ మాల ప్రొఫెసర్లకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వివిధ విశ్వవిద్యాలయాల వీసీల నియామకాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో పాటు అనేక సామాజిక, సాంస్కతిక, విప్లవ ఉద్యమాలకు పుట్టినిల్లుగా ఉన్న ఓయూ చరిత్రలో ఇప్పటి వరకు ఒక్క దళితుడు కూడా వైస్ చాన్సలర్ కాలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ సారి ఓయూకు వైస్ చాన్సలర్‌గా మాల సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్లను నియమించాలి" అని డిమాండు చేశారు.

ప్రిన్సిపాల్ పరిధిలోకి ఓయూ సైన్స్ కాలేజీ హాస్టళ్లు

నవతెలంగాణ-ఓయూ

సైన్స్ కాలేజీ కి సంబంధించిన హాస్టళ్లన్ని ప్రిన్సిపాల్ పరిధిలోకి బదిలీ చేసినట్టు చీఫ్ వార్డెన్ డా.కోరెముల.శ్రీనివాస్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. గతం లో జరిగిన వీసీ, ప్రిన్సిపాల్స్ మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకోగా,ఈ కొత్త అకాడమిక్ ఇయర్ ప్రారంభం అవుతున్నందున నిర్ణయం ఆచరణ లో పెట్టినట్టు చెప్పారు. ఇక నుండి సైన్స్ కాలేజీ హాస్టల్స్ ప్రిన్సిపాల్ కంట్రోల్‌లో ఉంటాయి అని విద్యార్థులకు సూచించారు.

ఈఎన్‌టీలో అధునాతన పురోగతులపై సౌత్ జోన్ ఈఎన్‌టీ సర్జన్స్ కాన్ఫరెన్స్

- ఈఎన్‌టీలో ఏఐ, రోబోటిక్ సర్జరీలు, గురకపై అధునాతన చికిత్సలపై చర్చలు
- దక్షిణాది రాష్ట్రాల నుంచి వెయ్యి మంది రాక



నవతెలంగాణ-బేగంపేట్

ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు ఈఎన్‌టీలో అధునాతన పురోగతులపై సౌత్ జోన్ ఈఎన్‌టీ సర్జన్స్ కాన్ఫరెన్స్ 2024 ఆలంకత రిసార్ట్‌లో నిర్వహించనున్నట్టు అసోసియేషన్ ఆఫ్ ఓటోలరింగాలజిస్ట్ ఆఫ్ ఇండియా టీజీ సౌత్ కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ చైర్మెన్ డాక్టర్ డీఎస్ దీనదయాల్ తెలిపారు. బుధవారం ఈస్ట్ మారేడుపల్లిలోని షెనాయ్ నర్సింగ్ హెూమ్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కాన్ఫరెన్స్‌ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారని తెలిపారు. వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వీసీ కరుణాకర్ రెడ్డి అతిథిగా హాజరు కానున్నారని చెప్పారు. ఈ కాన్ఫరెన్స్ తెలంగాణలో 9వది, సౌత్ జోన్‌లో 19వది అన్నారు. ప్రకతి, సంస్కతి, సైన్స్ అండ్ టెక్నాలజీ కలిసే 'బేసిక్స్ అండ్ బియాండ్' అనే ఇతివత్తంతో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఈవెంట్ ది అసోసియేషన్ ఆఫ్ ఓటోలరింగాలజిస్ట్ ఆఫ్ ఇండియా సౌత్ జోన్ (ఏఓఐ ఎస్ జెడ్) ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈఎన్‌టీ ఫీల్డ్ వేగంగా అభివద్ధి చెందుతుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికతలతో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. ఈ రోజు మనం లాలాజల గ్రంథి లోపల వీక్షించడానికి 1.2 మిమీ స్కోప్‌ని ఉపయోగించవచ్చన్నారు. రాళ్లను కచ్చితంగా తొలగించడానికి వీలు కల్పిస్తుందన్నారు.

ఈ కాన్ఫరెన్స్ లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక తదితర దక్షిణాది రాష్ట్రాల నుంచి వెయ్యి మందికి పైగా ప్రతినిధులు హాజరు కానున్నారని చెప్పారు. 3 రోజులు జరగనున్న ఈ ఈవెంట్ ఈఎన్‌టీ నిపుణుల మధ్య సహకారం, జ్ఞానాన్ని పంచుకోవడం లక్ష్యంగా పెట్టుకుం దన్నారు. తద్వారా నైపుణ్యం, తాజా పురోగతులపై అవగాహన పెరుగుతుం దన్నారు. వర్క్‌షాపులు, ఉపన్యాసాలు, పరస్పర చర్చలతో కూడిన సమగ్రమైన శిక్షణా అనుభవం ఉంటుం దన్నారు. సంప్రదాయ వైద్యం, ఆధునిక సాంకేతికత మధ్య వారధిగా నిలుస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఓటోలరింగాలజిస్ట్ ఆఫ్ ఇండియా టీజీ సౌత్ కాన్ఫరెన్స్ సమన్వయకర్త డాక్టర్ డీ ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ సౌత్ జోన్ ఈఎన్‌టీ సర్జన్స్ కాన్ఫరెన్స్ ఐదు దక్షిణాది రాష్ట్రాల మధ్య ప్రతి సంవత్సరం జరుగుతుందన్నారు. ఈ ఈవెంట్ ఈఎన్‌టీ నిపుణులకు చికిత్స, రోగి సంరక్షణలో తాజా పురోగతులను చర్చించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. అదే సమయంలో యువ సర్జన్లు నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి విలువైన శిక్షణా అవకాశాలను కూడా అందిస్తుందని చెప్పారు. ఈ కాన్ఫరెన్స్ ఈఎన్‌టీలో అత్యాధునిక పురోగతులను చర్చించనుందని తెలిపారు. ఈ రంగంలో అతి తక్కువ హానితో శస్త్రచికిత్సలు, సాంకేతిక ఆవిష్కరణలపై చర్చ ఉంటుందన్నారు. ముఖ్యంగా కంటి ద్వారా నిర్వహించిన మెదడు శస్త్రచికిత్సలో వచ్చిన విజయవంతమైన పద్ధతి ఉంటుందని తెలిపారు. ఈ మినిమమ్ ఇన్వాసిస్ పద్ధతి కంటి సాకెట్‌లో ఒక చిన్న కోతతో కూడిన ఈ ప్రక్రియ కణజాల నష్టాన్ని తగ్గిస్తుందన్నారు. ఇది శస్త్రచికిత్స అనంతర సమస్యలను తగ్గిస్తుందని చెప్పారు. రోగులు వేగంగా కోలుకునేలా చేస్తుందన్నారు. ఈఎన్‌టీ కేర్‌లో రోబోటిక్ సర్జరీల రాక అజెండాలో మరో విశేషమైన అంశమన్నారు. ముఖ్యంగా చెవి, ముక్కు, గొంతు, పుర్రె సర్జరీల కోసం ఈ ప్రక్రియలు మొదటిసారి నిర్వహిస్తున్నామని తెలిపారు. మానవ చేతులు చేరడం కష్టమైన ప్రాంతాలకు సులభంగా చేరవచ్చన్నారు. అసమానమైన కచ్చితత్వాన్ని అందిస్తాయన్నారు. రోగి ఫలితాలను మెరుగుపరుస్తాయని తెలిపారు. కత్రిమ మేధస్సు కూడా గణనీయమైన పురోగతిని సాధిస్తుందన్నారు. ఇది రోగ నిర్ధారణలో ఎక్కువ కచ్చితత్వం, ప్రామాణీకరణను ప్రోత్సహిస్తుందని తెలిపారు. రోగులు స్థిరమైన, విశ్వసనీయమైన సంరక్షణను పొందేలా చూస్తుందన్నారు. ఈఎన్‌టీ రుగ్మతలకు ఎలా చికిత్స చేయాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పునర్నిర్మిస్తుందని చెప్పారు.

పల్లాటి నరేష్‌కు ఆర్మీ లెఫ్టినెంట్ హెూదా



నవతెలంగాణ-ఓయూ

ఓయూ సైఫాబాద్ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ పల్లాటి నరేష్‌కు ఆర్మీ లెఫ్టినెంట్ హెూదా లభించింది. మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఉన్న ఎన్‌సీసీ అధికారుల శిక్షణ కేంద్రంలో సుమారు మూడు నెలల పాటు మిలటరీ శిక్షణ పూర్తి చేసుకొని మేజర్ జనరల్ కపిల్ జిత్ సింగ్ రతోర్ చేతుల మీదుగా లెఫ్టినెంట్ ర్యాంక్ అందుకున్నారు. శిక్షణ కాలంలో నరేష్ అత్యంత ప్రతిభ కనబరచి కమాన్డెంట్ రాథోర్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని హైదరాబాద్ తిరిగి వచ్చిన నరేష్‌ను 3వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ శరత్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మన్ నాయక్, అధ్యాపకులు అభినందించారు.ఈ సందర్భంగా నరేష్ తనకు ప్రోత్సహించిన హైదరాబాద్ గ్రూప్ కమాండర్ కల్నల్ అనిల్ కుమార్‌కు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఏ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నరేష్ గతంలో కూడా ఎన్ఎస్ఎస్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, క్యాంప్‌లు నిర్వహించారు. తన ఆధ్వర్యంలో అనేక మంది విద్యార్థులు జాతీయస్థాయి శిబిరాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మన రాష్ట్ర ఉన్నతిని, సంస్కతిని దేశవ్యాప్తంగా చాటిచెప్పారు. మేఘన అనే విద్యార్థిని గతంలో ఎన్ఎస్ఎస్ ద్వారా ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొనేలా ప్రోత్సహించారు.



పరుగుల చిరుత

ఓయూ మైదానాన్ని తన శారీరక దారుడ్యానికి అనువైన ప్రదేశంగా మలుచుకొని అనేక హాఫ్ మరథాన్,ఫుల్ మరథాన్,ఐదు కిలోమీటర్ల పరుగులో పాల్గొని అనేక పతకాలు కూడా సాధించారు.

భోధన పరిశోధనలో నిత్యం ముందడుగు

విద్యార్థులకు నిత్యం తరగతులు బోధిస్తూ అనేక అంతర్జాతీయ పరిశోధన పత్రాలు ముద్రించి వివిధ రాష్ట్రాల్లో సమర్పించి అక్కడా ఉత్తమ ప్రదర్శన అవార్డులు అందుకున్నారు.విద్యార్థుల ఉన్నతి కోరి వారి కోసం వీలైనంత సహాయం అందిస్తూ అనేకమంది విద్యార్థులను భారత త్రివిధ దళాల్లో ఆఫీసర్లుగా,సబ్ ఇన్‌స్పెక్టర్, టీచర్స్, సెంట్రల్ గవర్నమెంట్ జాబ్స్ వైపుగా అడుగులేయించారు.పలువురు నరేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆలయాలపై దాడులు జరిగినప్పుడు స్పందించాలి

- జనసేన రాష్ట్ర ఇన్‌చార్జి శంకర్ గౌడ్



నవతెలంగాణ-బేగంపేట్

ఆలయాలపై దాడులు జరిగినప్పుడు ప్రతి ఒక్కరూ స్పందించాలని జనసేన రాష్ట్ర ఇన్‌చార్జి శంకర్ గౌడ్ అన్నారు. బుధవారం కుమ్మరిగూడ ముత్యాలమ్మ దేవాలయాన్ని సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ... నిందితుడిని వెనుక ఎవరి హస్తముందో ఉగ్ర కోణం ఉన్నదా.. లేక రాజకీయ కోణం ఉన్నదా అని లోతుగా విచారణ చేపట్టాలన్నారు. దేవాలయాలపై దాడులు జరగకుండా జాతీయవ్యాప్తంగా ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలని జనసేన జాతీయస్థాయిలో పోరాటంచేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి సంఘటనలపై స్పందించి ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. డీజీపీని కలిసి దోషులను కఠినంగా శిక్షించాలని కోరనున్నట్టు ఆయన తెలిపారు.



తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన, ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం సేవలు గుర్తించి రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్‌గా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల పక్షాన, ప్రత్యేకంగా దళిత బహుజన సబ్బండ పీడిత వర్గాల పక్షాన కతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జేఏసీ ఫౌండర్ ప్రెసిడెంట్ ఓయూ రీసెర్చ్ స్కాలర్, కాంగ్రెస్ నాయకులు వలిగొండ నరసింహ అన్నారు.

నవతెలంగాణ-ఓయూ

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
గురువారం | అక్టోబర్ 17, 2024 | www.navatelangana.com

ఉపకార వేతనాల దరఖాస్తు గడువు పెంపు

- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ పెరిక యాదయ్య

నవతెలంగాణ-సిటీబ్యూరో



అంబేద్కర్ విదేశీ విద్యా నిధి పథకం కింద ఎస్సీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులకు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించినట్టు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ పెరిక యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈనెల 29 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు https://telanganaepass.cgg.giv.inలో సంప్రదించాలని ఆయన సూచించారు.



ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, టీపీసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని బుధవారం కాంగ్రెస్ సోమాజిగూడ డివిజన్ అధ్యక్షుడు, కార్పొరేటర్ అభ్యర్థి నరికెల నరేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా దీపాదాస్ మున్షీని శాలువాతో సన్మానించి విజయదశమి,దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డివిజన్ పరిధిలో ప్రజల మధ్య ఉంటూ సేవలు అందించాలని దీపాదాస్ మున్షీ సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. నవతెలంగాణ - బంజారాహిల్స్

బల్దియా ఇన్‌చార్జి కమిషనర్‌గా ఇలంబర్తీ

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



నవతెలంగాణ-సిటీబ్యూరో

బల్దియా కమిషనర్‌గా కొనసాగిన ఆమ్రపాలి బదిలీ అవుతుందా లేదే అనే ఉత్కంఠకు తెరపడింది. బుధవారం బల్దియా ఇన్‌చార్జి కమిషనర్‌గా సీనియర్ ఐఏఎస్ ఇలంబర్తీని నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిం ది. ఆయన గతంలో జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా పనిచేశారు.

పునర్విభజన చట్టం ప్రకారం కేటాయించిన రాష్ట్రాలలో రిపోర్ట్ చేయాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ విభాగం(డీఓపీటీ) ఐఏఎస్ అధికారులకు ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే డీఓపీటీ ఉత్తర్వులను రద్దుచేయాలని కోరుతూ ఐఏఎస్ అధికారులు క్యాట్, హైకోర్టును ఆశ్రయించారు. డీవోపీటీ ఉత్తర్వులపై ఐఏఎస్ అధికారులు వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలిలకు తెలంగాణ హైకోర్టులోనూ ఊరట దక్కలేదు. రిలీవ్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలన్న ఐఏఎస్‌ల పిటీషన్‌ను హైకోర్టు కొట్టేసింది. వెంటనే ఏపీలో రిపోర్టుచేయాలని ఆదేశించింది. ఈ మేరకు ట్రాన్స్‌పోర్టు విభాగంలో పనిచేస్తున్న సీనియర్ ఐఏఎస్ ఇలంబర్తీని బల్దియా ఇన్‌చార్జి కమిషనర్‌గా నియమించారు. ఇలంబర్తీ గురువారం ఉదయం బాధ్యతలు చేపట్టే అవకాశముందని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నారు.

కులగణనను స్వాగతిస్తున్నాం

- జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-ఓయూ



రాష్ట్రంలో సమగ్ర కులగణన ప్రక్రియను కులగణనను స్వాగతిస్తున్నామని, ప్రక్రియను ప్రారంభిస్తున్న సందర్భంగా ఓయూలోని పూలే అంబేద్కర్ స్టడీ సెంటర్‌లో సామాజిక సంఘ సంస్కర్తలైన మహాత్మ జ్యోతిబాపూలే, డా.బి.అర్ అంబేద్కర్ విగ్రహాలకు ఎస్సీ,ఎస్టీ, బీసీ సంఘాల అధ్వర్యంలో పూలాభిషేకాలు చేసినట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సమగ్ర కులగణన ప్రక్రియను ప్రారంభించి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆరు నెలలుగా ఎన్నో ఉద్యమాలు,పోరాటాలు చేసినట్టు గుర్తు చేశారు. చివరకు బీసీ సంఘం తరఫున హైకోర్టులో కేసు కూడా వేశామన్నారు. దీని ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 18 విడుదల చేసిందన్నారు. యావత్ బీసీ సమాజం తరఫున కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇది బీసీల పోరాట విజయంగా భావిస్తున్నామన్నారు. కులగణను అడ్డుకోవాలని చూస్తే వాళ్ళ భరతం పడతామని హెచ్చరించారు. కులగణన పై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలన్నారు. ఈ కులగణన ప్రక్రియ న్యాయపరమైన చిక్కులు ఏర్పడకుండా,ఎలాంటి అవరోధాలు లేకుండా కులగణన జరిగి బీసీలకు అన్ని రంగాల్లో సమాన వాటా దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం కషి చేయాలని ఆయన కోరారు. ఆల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ ఓయూ ప్రెసిడెంట్ నామ సైదులు, తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్య క్షులు బూర శ్రీనివాస్, తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు విజయనాయక్, ఉస్మానియా యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ ఏం.వి భాను కష్ణ, సంతోష్ ,అశోక్ కుమార్,విజయ్ కుమార్ ,రవి నాయక్ పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య...

- ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

నవతెలంగాణ-హాయత్ నగర్

వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఇన్ స్పెక్టర్ వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... సిరీస్ రోడ్డు శ్రీ శంకర్ భవాని రెసిడెన్సీ లో నివాసం ఉంటున్న సాయి ప్రియాంక, సామ రోహిత్ కుమార్ దంపతులు కొంతకాలంగా మన్సూరాబాద్ లోని సూర్యోదయ కాలనీ లో వాళ్ళ తల్లి గారింట్లో నివాసం ఉంటున్నారు. ఈనెల 15న రోహిత్ కుమార్ బ్యాంక్ పని మీద బయటికి వెళ్తున్నానని చెప్పి ఎంత సేపటికి ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని భార్య చూసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా అప్పటికే తుదిశ్వాస విడిచాడని వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ముత్యాలమ్మ ఆలయ ఘటనపై కేసు

- పర్సనాలిటీ డెవెలప్మెంట్ శిక్షణ కోసం గత నెలలో నగరానికి వచ్చిన నిందితుడు

నవతెలంగాణ-బేగంపేట

సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ గుడిలో అమ్మవారి విగ్రహాల ధ్వంసం ఘటనకు బాధ్యుడైన వ్యక్తిపై మోండా మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. అమ్మవారి విగ్రహాలు ధ్వంసం చేసిన వ్యక్తిని ముంబైకి చెందిన సల్మాన్ సలీమ్ ఠాకూర్ అలియాస్ సల్మాన్‌గా గుర్తించినట్టు పోలీసులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈనెల 14న సుమారు ఆలయం గర్భగుడిలోకి సల్మాన్ ప్రవేశించి అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. శబ్దం విన్న స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని వ్యక్తిని పట్టుకుని అతనిపై దాడి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని ఆస్పత్రికి తరలించి పరిస్థితిని సమీక్షించి అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల దర్యాప్తులో.. విగ్రహాల విధ్వంసానికి పాల్పడిన వ్యక్తి మహారాష్ట్రలో ముంబయి సమీపంలోని ముంబ్రాకు చెందిన సల్మాన్‌గా గుర్తించారు. తదుపరి విచారణలో నిందితుడు కంప్యూటర్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ పూర్తి చేశాడని తెలిసింది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సల్మాన్ ఫేస్‌బుక్ , యూట్యూబ్‌లో అజ్ఞాతంలో ఉన్న ఇస్లామ్ మతబోధకుడు జాకీర్ నాయక్, ఇతర ఇస్లామ్ మతబోధకుల వీడియోలు చూడటం ప్రారంభించాడని పోలీసులు గుర్తించారు. అతను ఓ వర్గం మతాచారాల పట్ల తీవ్రమైన ద్వేషాన్ని పెంచుకుని ముంబైలో పలు చోట్ల విగ్రహాల ధ్వంసానికి ప్రయత్నించినట్టు తేలింది. 2022 అక్టబోరు 6న ముంబై ఆరేసబ్ ప్రాంతంలో చెప్పులు ధరించి ఓ ఆలయంలోకి ప్రవేశించి విగ్రహారాధన ఆచారాన్ని అపహాస్యం చేస్తూ స్థానిక వ్యక్తులతో గొడవపడ్డాడు. అలాగే 2024 ఆగస్టు 1న మహారాష్ట్ర మీరాభయందర్ వాసాయి విరార్ పో లీస్ స్టేషన్ పరిధిలోని మీరా రోడ్డులో గల మనోకామన సిద్ధిమహాదేవ మందిర్‌లోకి చొరబడ్డాడు. అక్కడ దేవుని విగ్రహాన్ని తన కాళ్లతో తొక్కి విధ్వంసం చేశాడు. దీంతో ముంబై పోలీసులు అతనిపై వేరువేరు చోట్ల రెండు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో కేసులు నమోదు చేశారు. ఇదిలా ఉండగా, సికింద్రాబాద్ రెజిమెంటల్ బజారులోని హెూటల్ మెట్రో పోలీస్‌లో ఇంగ్లీష్ హౌజ్ అకాడమి ఆధ్వర్యంలో మునవర్ జమా,మహ్మద్ ఖలీఫ్ అహ్మద్‌లు నిర్వహిస్తున్న నెల రోజుల పర్సనాలిటీ డెవెలప్మెంట్ వర్క్‌షాప్‌లో శిక్షణ పొందేందుకు సల్మాన్ ఈనెల మొదటి వారంలో నగరానికి వచ్చాడు.శిక్షణ పొందుతూ అదే హెూటల్లో ఉంటున్న సల్మాన్ ఈనెల 14న తెల్లవారు జామున ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశాడని పోలీసులు తెలిపారు. కాగా ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా హెూటల్ ప్రాంగణాన్ని అక్రమంగా అద్దెకు తీసుకునికోర్సును నిర్వహిస్తున్న అకాడమి నిర్వాహకులపై , సదరు హెూటల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.



తరచూ ప్రమాదాలు.. పట్టించుకోని అధికారులు..!

నవతెలంగాణ-చంపాపేట్

కుర్మ గూడ డివిజన్ పరిధిలోని మాదన్నపేట్ భార్గవి గ్యాస్ ఏజెన్సీ ఫ్రెష్ చికెన్ మార్ట్ మాదన్నపేట్ పోలీస్ స్టేషన్ రోడ్డు ఎదురుగా డ్రయినేజీ వాటర్ మాన్ హెూల్ పగిలిపోయి గత రెండు నెలల రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. గతంలో అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం ఎంతో బాధాకరమన్నారు. దుర్వాసన, ఈగలు, దోమలతో ఇబ్బందులు పడుతున్నామని.. రోడ్డు ప్రమాదకరంగా మారడంతో తరుచు వాహనదారులు ,రోడ్డుపై నడుచుకుంటూ వెళ్ళేవారు మ్యాన్ హెూల్‌లో పడుతున్నారని, ఇప్పటికే ఇద్దరికీ గాయాలైనట్టు వారు తెలిపారు. అధికారులకు గత నెల రోజుల కిందట ఫిర్యాదు చేసినా నేటి వరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడం ఎంతో దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే ధర్నా నిర్వహిస్తామని స్థానికులు హెచ్చరించారు.

మొగిలయ్య భూమిలో ప్రీ కాస్ట్ వాల్‌ను కూల్చిన కేసు..

- ఒకరు అరెస్ట్...
- పరారీలో ముగ్గురు

నవతెలంగాణ-హాయత్ నగర్

పద్మ శ్రీ కిన్నెర మొగిలయ్య కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాగ్ హాయత్ నగర్ లో 159సర్వే నెంబర్ లో 600చదరపు గజాల స్థలాన్ని కేటాయించగా అందుకు రక్షణ గా ప్రీ కాస్ట్ వాల్స్ నిర్మించుకున్న సంగతి తెలిసిందే. ఈనెల11న కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అట్టి ప్రహరీ ని ధ్వంసం చేశారు. దాంతో ఆయన హాయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. వనస్థలిపురం కు చెందిన భావన బ్రహ్మ రెడ్డి,ఎర్ర గడ్డ కు చెందిన ఆది గోవర్ధన్. గుర్రం గూడ కు చెందిన సోమ కొంగు లక్ష్మయ్య, దేవరకొండ కు చెందిన శ్రీను లు కలిసి అట్టి ప్లాట్ కు చెందిన ప్రీ కాస్ట్ వాల్స్ కులగొట్టారని పోలీసుల విచారణ లో తేలింది. ఈ మేరకు బుధవారం భావన బ్రహ్మ రెడ్డిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి ఒక ఫోన్, ఒక కారును స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్టు ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు. మిగితా ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు.

PUBLIC NOTICE

The general Public are hereby informed that my client **MIRZA SHOUKAT BAIG S/o.Mirza Jeelani Baig,** R/o.H.No.2-2-1074/7/c, Bagh Amberpet, Amberpet, Hyderabad, T.G. is intending to purchase the shops and house property No.2-2-1073/2/2 and 2-2-1073. 2/3, total admeasuring 140.00 Sq. yards equivalent to 117.05 Sq. meters, situated at Main Road, Amberpet, Hyderabad, T.G. from its lawful owners TABASSUM BANU D/o.Mohd. Haneef, R/o.5-5-72, Darussalam, Hyderabad and REHANA BANU D/o.Mohd.Haneef, R/o. 17-5-344, Dabeerpura, Hyderabad and that my client has paid substantial amount as advance sale consideration to the vendors.

If any person(s), firms, Banks or financial institutions etc., has/have any right or interests or claim over the above said property, shall contact the undersigned within a period of (7) seven days from the date of this publication with all relevant original documents, failing which it will be deemed that the said property is free from all encumbrances and my client shall proceed with sale transaction and no claims whatsoever shall be entertained thereafter.

MOHD. ATHAR HUSSAIN
ADVOCATE
2-3-512/8/77. Chenna Reddy Nagar Amberpet, Hyderabad
Cell: 9949223316
9949926786

IN THE COURT OF THE HON'BLE PRINCIPLE FAMILY COURT CITY CIVIL COURT, AT: SECUNDERABAD O.P.NO.269 OF 2024

Between:
Smt.E.Gayatri ...Petitioner
AND
E.Vasanth Kumar, ...Respondent

Respondent
E.Vasanth Kumar,
S/o.Late E.Laxmaiah, Aged about: 45years, Occ: Employee, R/o. H.No.1-24-325, Laxminagar, Go Green Apartments, Opp Venkat Rao pet, Secunderabad- 500015

NOTICE

Please take notice that the above named petitioner has filed the above said F.C.O.P and you were arrayed as Respondent in the above said FCOP and that the said OP is posted on 08.11.2024. Hence, you are hereby directed to appear before the above said Hon'ble Court on 08-11-2024 at 10.30 A.M either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

//BY ORDER OF THE HON'BLE COURT //
M/s.D.Kiran Kumar,
Advocate,
(Off: 13-6-437/A/38/1, Indra Nagar, Flour Mill, Langar House Road, Hyderabad-08.)

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD O.S.NO.4217 OF 2024

Between:-
Syed Ahmed and 5 Others ....Plaintiffs
AND
1)The Tahsildar Saidabad Mandal
2)All concerned ....Defendants

Please take notice that the Plaintiff Syed Ahmed and 5 Others has filed the above Original Suit for declaring themselves as the Legal Heir of Shajia Farzana.
The suit is posted for the appearance of the Defendants on 18-10-2024 at 10:30 AM. You are hereby directed to appear individually or through your counsel on the above mentioned date and time or else the suit will be heard in your absence.

//BY ORDER OF THE COURT//
MOHAMMED SHUJAULLAH KHAN
ADVOCATE
Flat No.116, Jamuna Towers, Nalgonda X Roads, Malakpet, Hyderabad-500036, Telangana
Cell : 9848210748

CHANGE OF NAME

I, **V Nagalakshmi** spouse of **V Srinivasa Rao** resident of Villa - 778, Symphony Park Homes Beeramguda, Hyderabad - 502319 have changed my Name from **V Nagalakshmi** to **G.Nagalakshmi** vide Affidavit dated 15-10-2024

BEFORE THE MACT-CUM-XI ADDL. DISTRICT JUDGE; RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR, M.V.O.P.No.209 OF 2024

Between:
Smt.Nandigama Swapna & others ...Petitioners
AND
Nalolla Goverdhan Reddy & others ...Respondents

Notice to Respondent no.1
Nalolla Govardhan Reddy, S/o N.Pentaiah, Age:Major, Occ:Owner of Lorry bearing No.AP28TA0562 R/o H.No.1-16/2. Prabathnagar, Chaitanyapuri, Hyderabad 500035, Telangana State.

Please take notice that the above named claim petitioners have filed above claim petition for seeking compensation under M.V.Act for an amount of Rs.50,00,000/- against you and others. The said case is coming up for your appearance and the same is posted to 7-11-2024. So please appear on 7-11-2024 at 10.30 AM before the Hon'ble MACT-cum- XI Addl. District Judge, Ranga Reddy District at L.B. Nagar, either in person or through an advocate falling which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE COURT//
P. VENKATESWARLU
Advocate
H.No. 1-5-1005, Old Maruthinagar, Beside Fruit Market, Hyderabad-500035. Mobile No. 9848197791.

నోటీసు
Under Order 38 Rule 5

మహారాజశ్రీ శ్రీ చిలకలురిపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A.No.529/2020
In
O.S.No.137/2020

Between:-
Bandarupalli Mastan Rao ...Petitioner/Plaintiff
-Vs-
1.Kothapati Naga Malleswari & 2 Others ...Respondents/Defendants

To:RESPONDENT NO.3 /DEFENDANT NO.3:-
Yerramsetty Anjana Devi W/o. Venkata Siva Hari Krishna, R/o. Rajeev Nagar, Moti Nagar, Khairathabad, Yusufguda, beside Government Hospital, HYD-500 045

పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని ఫైల్ జప్తు కోరుచూ పిటీషనర్ పై కోర్టువారిని ఉత్తర్వులు జారీ చేయగలందులకు ప్రార్థించి నందున పై నెంబర్ పిటీషన్లో శ్రీ పై కోర్టు వారి ద్వారా మీకు నోటీసు, రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు ఎన్ని పర్యాయములు పంపినను మీరు స్వతహాగా తీసుకోనందున అనేక కారణములతో వాపసు పంపినందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము మీకు తెలియజేయునది, పై నంబర్ పిటీషన్లో మీ హాజరు నిమిత్తము 2024 వ సం: నవంబర్ నెల 01 వ తేదికు వాయిదా యున్నది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీలు గారి ద్వారా గాని ఉదయం గం.10.30.ని.లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న ఎడల మనవి చేసుకొనగలరు. అట్లు లేని ఎడల, ఇందు విషయమై మీ పరోక్షమందు, విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది. షెడ్యూలు **Item No.1:- గురజాల గ్రామ D.No 1893/2A 5 Ac.1.14 cents, D.No.1845/4 Ac.0.43 Total A.c.1.57 cents, Iteam No2:- గురజాల గ్రామ D.No.1845/3లో Ac.0.22 cents, D.No.1845/6 లో Ac.0.78 cents D.No. 1892లో Ac.1.54 cents మరియు D.No. 1891లో Ac.0.51 cents total Ac.2.05 cents.**

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా 01-11-2024
పంగులూరి అంజనేయులు చౌదరి,
అంటే శివ బాబు వాది తరపు న్యాయవాదులు
చిలకలూరిపేట-522 616.

IN THE COURT OF THE VII SENIOR CIVIL JUDGE; CITY CIVIL COURT; AT: HYDERABAD. O.S.No.359 of 2024

Between:
Smt.Meti Devi And others ....Plaintiffs
And
1.G.H.M.C.
2.Divisional office LIC
3.All concerned
4.Regional Transport Authority ....Defendants

To,
All concerned, Hyderabad.
Please take notice that the above named plaintiff filed the above suit O.S.No.359 of 2024 on the file of VII Senior Civil Judge; City Civil Court; At Hyderabad, to declare them as legal heirs of deceased Ukaram Choudhary who died on 9-12-2023. The said suit is posted to 30-10-2024 at 10-30 a.m. for objection if any of concerned persons.

(BY ORDER OF THE HON'BLE COURT)
T. NARSIMHA REDDY
Advocate,
104, Vaibhav Apartments, Ramkoti, Hyderabad.
Cell # 9849508930

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT CUM XI ADDITIONDAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS. RANGA REDDY DISTRICT AT: RAJENDRANAGAR O.S.No.427 Of 2024

Between:
Mohammed Murtuza Ali and others ...Plaintiffs
AND
TO WHOM SO IT MAY CONCERN & another ...Defendants

To,
WHOM SO IT MAY CONCERN ...Defendant No.1

Sir,
Please take notice that the plaintiffs filed above Suit for declaration to declare the plaintiffs herein are as the legal heirs of the deceased Laeeq Unnisa Begum @ Laiq Unnisa Begum @ Layeeq Unnisa Begum. The above suit is posted to 18-10-2024 at 10.30 A.M. for summons to all concern if any person or persons have any objections or any claims they may appear before the said court on the date and time. If you fails to appear on the said date and time, the matter will be decided in your absence.

(BY ORDER OF COURT)
Kasoju Yadagiri
Md. Feroz Pasha
Advocates
Sri Sai Nilayam, 9-1-33/29/A, Langerhouse, Hyderabad-8.
Cell: 9848827443,

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.

A.A/CF/No.MNL/NLG/ 57 OF 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD. Yadadri Branch, Represented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o. Pichaiah R/o.Nalgonda town and District. ...Plaintiff/Disputant/Petitioner,
AND
1. Gosula Aruna, W/o. Venkataiah, age about 50 years, Occ: Business, R/o. Flot No.302, Venkateshwara Colony, Hayath Nagar, L.B Nagar, Hyderabad.
2. Gosula Mounish Kumar, S/o. Venkataiah, age about 29years, Occ:Pvt. Employe,R/o.H.No. 5-12-525, Durga Colony, Opp: Diet, Nalgonda town & District.
3. Andlapuri Nageshwar, S/o. Gopaiah, age about 49 years, Occ: Teacher, R/o. H.No.5-12-515/1, Durga Colony, Opp: Diet, Nalgonda town & District.
4. Bommoji Vijaya Kumari, W/o. Bhaskar,age about 46 years, Occ:Teacher,R/o.H.No. 5-12-674/6/1, Sai Colony, Opp: B.T.S.Nalgonda Town & District.
5. Marumula Jagadeshewar Rao Sanjay Kumar, S/o.Marumula Venkata Swamy Jgadeshwar Rao, age about 30 years, Occ: Pvt. Employe, R/o. H.No. 17-2-795, Madannapet, New Water Tank, Saidabad, Hyderabad. ...Defendants/Opponents/ Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TYDT03J Ticket No.09 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.197/2018 and date on 23-07-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs. 1,20,333 -00.You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA. FILE No. A.A/CF/NO/MNL/NLG/ 252 Of 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT.LTD.Bhongir Branch, Represented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o.Pichaiah R/o.Nalgonda town and District. ...Plaintiff/Disputant/Petitioner,
AND
1.Kattanguri Prasad Babu, S/o. Mallaiah , Age about 39yrs, Occ: Sales Men , R/o.Plot No.290, Laxmi Nagar Colony, Boduppal, Near Krish Play School,Hyderabad
2.Bathini Mallesh Goud , S/o. Kistaiah Goud, Age about 42yrs, Occ:Business, R/o.5-80/1, Edulabad,Ghatkesar, Medchal,Hyd
3.Dantikollu Srinivas Rao, S/o. Mallaiah, Age about 43yrs, Occ: Business , R/o.7-32/1B, Indira Nagar, Boduppal, Hyderabad.
4.Kadari Swamy, S/o.Ilaiah, Age about 37yrs, Occ:Business, R/o. 2-92 Rayagiri, Bhongir(M), Yadadri Bhongir (D).
5.Bathini Sridhar Goud, S/o. Kistaiah, Age about 40yrs, Occ: Police Constable, R/o.5-80/1, Edulabad,Ghatkesar, Medchal,Hyd ...Defendants/Opponents /Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TBGT01V Ticket No.42 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.73/2019 and date on 20-03-2019 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.1,90,913-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA. A.A.C.F.NO/MNL/NLG/ 258 of 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT.LTD.Bhongir Branch, Repre sented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o.Pichaiah R/o.Nalgonda town and District. ...Plaintiff/Disputant/Petitioner,
AND
1.MANDUGULA RAMESH, S/o. LINGAMAIAH , Age about 38 yrs, Occ:BUSINESS, R/o.H.NO.1-56, REVANAPALLY (V),POCHAM PALLY(M), YADADRI BHONIGIR(D)-508284.
2.CHENCHALA SANTHOSH ,S/o. SATYAM Age about 33 yrs, Occ: TECHNICIAN ,R/o.P.NO.-59/NP H.NO.11-1-59/1 DV COLONY RL NAGER RAMPALLY,KEESARA MEDCHAL (D)-501301.
3.CHERUKU NAGESH, S/o.AGAIAH, Age about 42 yrs, Occ: RTC DRIVER R/o.1-73, REVANAPALLY (V), POCHAMPALLY(M), YADADRI BHONIGIR(D)-508284.
4.PANDALA MAHESHWAR S/o. ANJAIAH, Age about 52yrs, Occ TEACHER, R/o.13-29,PRAKASH NAGER COLONY ,POCHAM PALLY,YADADIRIBHONIGIR (D)-508284.
5.MANDUGULA SURYANARAYA NA S/o.KRISHNA MURTHY, Age about 36 years, Occ:NURSINGHOME, R/o.1-55,REVANAPALLY (V), POCHAMPALLY(M), YADADRI BHONIGIR(D)-508284.
6.CHALMANI BHARAT KUMAR S/o.NARSING RAO Age about 34yrs, Occ:SR LIBARARY ATTENDENT ,R/o.18-7-133 GOULIPURAM,KUMMARI VADA, HYDERABAD-500065.
7.BATHULA AJAY S/o.CHALAMAIAH Age about 42 yrs, Occ:BUSINESS ,R/o.5-5-45/23, KRANTHI HILLS, VANASTHALI PURAM, R ANGAREDDY,HYD-500070. ...Defendants/Opponents /Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series KTB01M01V Ticket No.25 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.NG190620P069 and date on 19-06-2020 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.6,20,789-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt.23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA. A.A.C.F.NO/MNL/NLG/ 238 of 2024

Between:-
M/s.KAPIL CHITS (TELANGANA) PVT.LTD, Nalgonda Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age about 39 yrs, R/o.Nalgonda town & District. ...Plaintiff/Disputant/Petitioner,
AND
1.SINGAM SRINATH, S/o. SATHAIAH, Age about 38Yrs, Occ: BUSINESS, R/o.H.No.8-6-36, FRIENDS COLONY GANGA-PUTHRA COLONY, BOWNPALLY, KPHP HYDERABAD-500011.
2.SINGAM VENU, S/o. VENKATAIAH, Age about 41yrs, Occ: DIGTAL MARKETING MANAGER , R/o.11-15-36/2, JB COLONY, SAROOR NAGAR, HYDERABAD-500035.
3.GUNDU SATHEESH KUMAR S/o.VENKATESHAM,Age about 37yrs, Occ:POLICE CONSATBLE, R/o.SRI RAM NAGAR COLONY, PANGAL ROAD, NALGONDA TOWN & (D)-508001.
4.AMBATI SAIDULU, S/o. MUTHYALU, Age about 45yrs,Occ: PANCHAYATH SECTRY, R/o.8-1-1 49/3 GOLLAGUDEM,NALGONDA TOWN & (D)-508001.
5.KOPPU VIJAYA LAXMI, D/o. LAXMI NARAYANA, Age about 32yrs, Occ:SUPERVISOR GR-1, R/o.GANGAPUTHRA COLONY, OLD BOWNPALLY, SECUNDERBAD-500011. ...Defendants/Opponents /Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series KTN01T09J Ticket No.30 Which was sanctioned bearing prior sanction order No.Vide PSC No.NG211120P200 and date on 28-08-2020 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.2,71,893-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt.23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA. FILE No. A.A/CF/NO/MNL/NLG/ 254 Of 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT.LTD.Bhongir Branch, Repre sented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o.Pichaiah R/o.Nalgonda town and District. ...Plaintiff/Disputant/Petitioner,
AND
1.Gaddam Kiran, S/o.Prabhakar Rao, Age about 46yrs,Occ:Teacher R/o. H.No.223,03rd Floor,Green Prak Colony,Saroor Nagar, Hyd-500035.
2.Gaddam Deepak Anand, S/o. Earnest Renold , Age about 37 yrs Occ:Agriculture Officer, R/o.H.No.3-2-88,Vidya Nagar Colony, Chunchu pally,Kothagudem, Bhadradri Kothagudem(D)-507101
3.Theetla Prasanna Sunil Raj, S/o. Baswa Raj, Age about 50yrs, Occ: Artisan Gr-II, R/o.H.No.3-2-30, Vidya Nagar Colony, Near Anjaneyaswamy Staute, Chuncu pally, Rena Function Hall, Kotha gudem, Bhadradri Kothagudem (D)-507101.
4.Penugonda Swarnalatha, D/o.John Sunder Rao, Age about 56yrs, Occ: Public Health Nurse, Plot No.102, Block No.A-3,Rajeev Swagurrvha, Diamand Towers, Nagaol, Hyath nagar, R.R.Dist. Hyd-500068.
5.Pravataneni Nirupama, D/o. Ganga dhara Tilak,Age about 39yrs, Occ:AR Programmer,(ITWing),Plot No.302, Plot No.24, Sree Nivasam, Near Gayathriplaza ,Shivaji Nagar, Mni konda, Puppalaguda, Hyd-500089.
6.Talari Prakash,S/o.Thyaga Raju, S/o.Age about 42yrs, Occ:Pvt Empolyee, R/o.H.No.10-01-117 Power House Basthi, Kosthagudem, Bhadradri Kothagudem(D)-507101.
7.Moses Shyam Kumar, S/o. Fedrick, Age about 39yrs, Occ: Pvt Empolyee, R/o.Plot No.5,Plot No. 67,Surya Enclave, Malani Co-Opertive Housing Socitay, Thirumalagiri, Secenderabad-500015.
8.Thomas Soumya ,D/o. Thomas, Age about 35yrs, Occ: Asst. Lecturer, R/o.B-223,03rd Floor, Road No.11, Green Park Colony, Saroornagar, Hyderabad-500035.
9.Bhongiri Rani ,W/o.Srinias,Age about 37yrs, Occ: Agent in K.C.F, R/o.H.No.1-3-441/3,Banjara Hills, Bhongiri Town ,Yadadiribhongiri Dist-508116. ...Defendants/Opponents /Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series KTB01M01V Ticket No.13 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.NG190620P069 and date on 19-06-2020 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.7,82,423-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.

A.A/CF/No.MNL/NLG/ 44 OF 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD. Yadadri Branch, Represented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o. Pichaiah R/o.Nalgonda town and District. ...Plaintiff/Disputant/Petitioner,
AND
1. Gosula Aruna, W/o. Venkataiah, age about 50 years, Occ: Business, R/o. Flot No.302, Venkateshwara Colony, Hayath Nagar, L.B Nagar, Hyderabad.
2. Bommoji Venkateshwarlu, S/o.Chinna Atchaiah, age about 42years, Occ:Nursing Orderly in E.S.I R/o.H.No. 1-133, Near Rajeev Gandhi Statu, subareddygudem,Miryalguda Town, Nalgonda District.
3. Beesam Saidulu , S/o. Venkaiah, age about 46 years, Occ: Mandal Agriculuture Officer, R/o. H.No.1-133, Near Rajeev Gandhi Statu,Subareddygudem,Miryalguda Town,Nalgonda District.
4. Gosula Mounish Kumar, S/o. Venkataiah, age about 29 years, Occ:Pvt. Empolyee,R/o.H.No. 4-9-299, R.T.C.Supervisor Colony, Hayath Nagar, Hyderabad.
5. Marumula Jagadeshewar Rao Sanjay Kumar, S/o.Marumula Venkata Swamy Jgadeshwar Rao, age about 30 years, Occ: Pvt. Employe,R/o. H.No. 17-2-795, Madannapet, New Water Tank, Saidabad, Hyderabad. ...Defendants/Opponents/ Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TYDT03J Ticket No.11 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.197/2018 and date on 23-07-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs. 1,06,456 -00. You are hereby directed to appear before the Deputy Registrar of Chits/ Arbitrator,Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done. Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | అక్టోబర్ 17, 2024 | www.navatelangana.com

అపస్మారక స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి..

నవతెలంగాణ-ధూల్‌పేట్



అపస్మారక స్థితిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి పడిన ఉన్న సంఘటన మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్ హాట్ జుంగుర్ బస్తీ నిర్మాణంలో ఉన్న ఓ భవనం వద్ద ఎలాంటి చలనం లేకుండా అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలంలో చేరుకుని ఆ వ్యక్తిని పరిశీలించారు. అంబులెన్స్ సహాయంతో చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడు అదృశ్యం..

నవతెలంగాణ-ధూల్‌పేట్



ఓ బాలుడు అదృశ్యమైన సంఘటన మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. బీహార్ ప్రాంతానికి చెందిన మహ్మద్ సజ్జాద్ కుమారుడు మహమ్మద్ ఇబ్రహీం(13)లు కుటుంబంగా మంగళ్ హాట్ అలా బండలో నివాసం ఉంటున్నారు. బాబు ఇబ్రహీం ఈ నెల 13న సాయంత్రం 4 గంటలకు ఇంట్లో నుండి బయటకు వెళ్లాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

బీసీ కులగణనకు అన్ని పార్టీలు సహకరించాలి

- పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు

నవతెలంగాణ-అంబర్‌పేట



బీసీ కులగణనకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంత రావు అన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసమే ఈ కులగణన చేపట్టడం జరిగిందని చెప్పారు. కులగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలో గల మహాత్మా జ్యోతారావు పూలే విగ్రహానికి బుధవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి వీహెచ్ పాలాభిషేకం చేశారు. ఏడు బిందెలతో పాలాభిషేకం చేసిన అనంతరం వీహెచ్ మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ లో బీసీ కులగణన పై ఏడు నెలల క్రితం నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఏడు నెలల తరువాత జీవీ రావడంతో ఏడు బిందెల పాలతో జ్యోతిరావు పూలే విగ్రహానికి అభిషేకం చేశారు. దేశానికి మొదటిసారి ఒక బీసీ ప్రధానికి నరేంద్ర మోడీ రావడాన్ని స్వాగతించామని, బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాడుతుందని, బీసీ కులగణన చేపడతారని ఆశ పడ్డామని తెలిపారు. మోడీ ఇవన్నీ పట్టించుకోలేదని వాపోయారు. రాహుల్ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కులగణనకు జీవీ జారీ చేసిందన్నారు. ఈ నెల 24 నుంచి కులగణన జరుగుతుందని, ఇంటికి వచ్చిన అధికారులకు ప్రతి ఒక్కరు తప్పకుండా ఇంట్లో ఉన్న వారి సంఖ్యను, కులం తదితర అన్ని వివరాలను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు, మాజీ కార్పొరేటర్లు పి. జ్ఞానేశ్వర్ గౌడ్, పులిజగన్, సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, యూసుప్ అప్సర్ జహీ, తోలుపునూరి కృష్ణ గౌడ్ రామ్మోహన్ రావు, కోటం అనిల్ కుమార్, గడ్డం శ్రీధర్ గౌడ్, జమీల్, శ్రీనివాస్ రెడ్డి, తోట జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

'మూసీ' పేరుతో పేదల ఇండ్లు కూల్చొద్దు

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు నగరంలో జీవించే హక్కును కాపాడండి
- శివాజి బ్రిడ్జి ర్యాక్ పిక్కర్స్ గుడిసెవాసులకు డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించండి
- మూసీ నది నిర్వాసితులైన ర్యాక్ పిక్కర్స్ డిమాండ్





నవతెలంగాణ-ముషీరాబాద్

మూసీనది సుందరీకరణ పేరుతో పేదల గూడుల కూల్చివేతను ఆపాలని పేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను నగరం నుండి వేలివేయడాన్ని తక్షణమే ఆపివేయాలని, వారు నగరంలో జీవించే హక్కులను కాపాడాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) డిమాండ్ చేసింది. డీబీఎఫ్ అధ్వర్యంలో మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూల్చివేయవద్దని, శివాజీ బ్రిడ్జి సమీపంలో గుడిసెలలో నివసిస్తున్న ర్యాక్ పిక్కర్స్‌కు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎం) నగర కార్యదర్శి శ్రీనివాస్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్‌లు మాట్లాడుతూ మూసీ సుందరీకరణ పేరుతో అక్రమంగా అన్యాయంగా దౌర్జన్యంగా కొనసాగుతున్న పేదల గూడుల కూల్చివేత ను అపాలని డిమాండ్ చేశారు. రెండు, మూడు తరాలుగా మూసీనది ఒడ్డున పేదలు నివాసాలను ఏర్పాటు చేసుకొని నగరంలో రోజు వారి కూలి పనులు చేసు కుంటు జీవిస్తున్నారు. గృహ కార్మికులుగా, విధి వ్యాపారులుగా, భవన నిర్మాణ కార్మికులుగా, మార్కెట్ దుకాణాలలో తదితర పనులు చేసుకుంటు అర్ధకాలితో బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ నది ఒడ్డున గుడిసెలు వేసుకునే క్రమంలో రేకుల ఇండ్లుగా మార్చుకొని ఇరుకు గదుల్లో జీవిస్తున్నారన్నారు. ఈ గుడిసెలకు ప్రభుత్వం సైతం విద్యుత్, మంచినీటి కనెక్షన్ లను సైతం మంజూరు చేసింది. రోడ్లు, డ్రయినేజీ తదితర కనీస సదుపాయాలు ప్రభుత్వం అరకొరగా కల్పిస్తుందన్నారు. సామాజిక కార్యకర్త ఆర్.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కొంత మంది పేదల నుండి ప్రభుత్వం ఇంటి పన్నును సైతం వసూలు చేస్తుందని ఇక్కడి పేదలకు ఆధార్ కార్డులతో పాటు ఓటర్ గుర్తింపు కార్డులు సైతం ఉన్నా యన్నారు. ఈ పేదలే నగరాల నిర్మాతలు వారు చేస్తున్న శ్రమ ఎంత వారికి నగరంలో లభిస్తున్న వాటా ఎంత అని ప్రశ్నిం చారు. మానవ హక్కుల వెదిక రాష్ట్ర నాయకులు బాల్ రాజ్ మాట్లాడుతూ వీళ్ళు ప్రభుత్వ ఉద్యోగులు కారు, వాళ్ళే రకరకాల జీవనోపాదులను అన్వేషించుకొని, జీవించే హక్కును కాపాడుకుంటూ ప్రభుత్వాలకు విశ్వసనీయత చేకూరుస్తున్నాం "న్నారు. కొత్త ప్రభుత్వం వచ్చినపుడల్లా మూసీప్రక్షాళన, సుందరీకరణల పేరుతో పేదల గూడులను అక్రమంగా కూల్చివేస్తు నగరం బయటకు పేదలను తరలిస్తు పేదలు ,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు నగరంలో నివసించే హక్కులను కాలరాస్తున్నారు. వానలు, వరదల నివారణకు ప్రత్యామ్నాయ ప్రణాళికలను అమలు చేయకుండా మూసీ ప్రక్షాళన, సుందరీకరణల పేరుతో పేదల గూడులను కూల్చివేసే చేసి మూ సీ సుందరీకరణ పేరుతో రాజకీయ క్రీడలు కొనసాగిస్తున్నారు. మూసీనది సుందరీకరణ చేయాలంటే పేదల ఇండ్లను ముందుగా తీసివేయడం సరికాదు. ప్రాజెక్ట్ ఇతర అంశాలు పూర్తి అయిన తర్వాత, న్యాయమైన పునరావాసం కల్పించడం సరియైన ఆలోచన ప్రత్యామ్నాయ మార్గాల గురించి కూడా ఆలోచించాలన్నారు. గత 30 సంవత్సరాలు గా శివాజీ బ్రిడ్జి కింద 150 ర్యాక్ పిక్కర్స్ కుటుంబాలు గుడిసెలు వేసుకోని జీవిస్తున్నారు.వారి గుడిసెలకు సైతం ఆర్‌బీఎక్స్ మార్క్ చేశారు. గుడిసెలు తొలగిస్తామని అధికారులు బెదిరిస్తున్నారు. స్థానికులు కాదని, ఆధార్ కార్డులు లేవని, డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వమని అధికారా యంత్రాంగం భయాందోళనకు గురి చేస్తున్నారు. నగరాన్ని నమ్ముకుని జీవిస్తున్న ర్యాక్ పిక్కర్స్ కు డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులైన ర్యాక్ పిక్కర్స్ భూలక్ష్మి, లాలప్ప, చెన్నమ్మ హరిబాబులు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి జీవిస్తున్నామని మా గుడిసెలను తొలగిస్తామంటు ఆర్బిఎక్స్ రెడ్ మార్క్ పెట్టి వేధిస్తున్నారని తమకు నగరంలోనే డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రాంతి దళ్ నాయకులు పృథ్వీ రాజ్, పీఒడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, రఘునందన్, జాన్, హర్ష, చైతన్యపురి జేఏసీ కన్వీనర్ నర్సింహ్మా ప్రసాద్, పులి కల్పన తదితరులు పాల్గొన్నారు.

'ఉన్నత విద్యా రంగంపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు'

ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ 'వై' జంక్షన్ వద్ద నిరసన



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న రూ.7,700 కోట్ల ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, పీజీ, బీఈడీ తదితర కోర్సుల విద్యార్థుల బోధన, ఉపకార వేతన ఫీజు బకాయిలను సత్వరమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం హిమాయత్ నగర్‌లోని 'వై' జంక్షన్ కూడలి వద్ద రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా సమితి అధ్యక్షులు ఆర్.బాలకృష్ణ, కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ గత 3 ఏండ్లుగా సంక్షేమ విద్యార్థులకు ఫీజులు విడుదల చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. బోధన రుసుములు, ఉపకార వేతనాల కోసం రాష్ట్రంలో ఏటా 12.50 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికే కోర్సులు పూర్తి చేసి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు ఉపకార వేతనాలు, బోధన ఫీజులు కలిపి 2021-24 విద్యా సంవత్సరం నాటికే రూ. 7,700 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సిందన్నారు. సీఎం ఎ.రేవంత్ రెడ్డి విద్య శాఖ మంత్రిగా ఉండి విద్యా రంగ సమస్యలపై సమీక్ష చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వన్ టైం సెటిల్ మెంట్ అంటూ ప్రయివేట్ కళాశాలలను భయ భ్రాంతులకు గురి చేస్తుందని విమర్శించారు. ఉన్నత విద్యా రంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్య క్షులు శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, కార్యవర్గ సభ్యులు కళ్యాణ్, అనీల్ కుమార్, మురళీ, కిషన్, రవి, మృణాళిని, దీప్తి, హసీ నా, రమ్య, రవళి, సునయన తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎం కాంట్రాక్టు ఉద్యోగులకు ఎన్నాళ్లీ శ్రమదోపిడి



- పనికి తగ్గ వేతనం వచ్చేవరకు పోరాడుదాం
- ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ పిలుపు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గ్రామీణ స్థాయిలో పేదలకు వైద్య సౌకర్యాలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పని చేయుచున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పనికి తగిన జీతం ఇవ్వకుండా శ్రమదోపిడికి గురిచేయుచున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. నరసింహ విమర్శించారు. బుధవారం కోఠిలోని ఎన్‌హెచ్ఎం కార్యాలయం ముందు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ రకాల క్యాడర్ల ఉద్యోగులతో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా ఎన్‌హెచ్ఎం స్కీంలో వివిధ క్యాడర్లుగా పని చేయుచున్నటువంటి ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కానీ, కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ గైడ్ లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చట్టం ఉన్నప్పటికీని అమలు చేయకుండా అధికారులు నిర్లక్ష్య ధోరణతో వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. ఉద్యోగుల బేసిక్ వేతనాన్ని కాంట్రాక్టు ఉద్యోగులకు చెల్లించే పద్ధతి ఉందని కానీ గత పది సంవత్సరాలుగా ఆ విధానాలకు తిరోధకాలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం తమ ఇష్టానుసారం తక్కువ జీతాలతో ఉద్యోగులతో పనులు నిర్వహించుకుంటుందని ఈ విషయంపై గతంలో అనేక సందర్భాలలో అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసిన సమస్య పరిష్కారం కానందుకు నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామారావు రాజేష్ ఖన్నా మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాల క్రితం వచ్చినటు వంటి పీఆర్సీ సందర్భంగా ఇవ్వాల్సిన ఏడు నెలల ఏరియాస్ బకాయిల కోసం నిత్యం అధికారుల చుట్టూ తిరుగుతున్న నేటికి కూడా విడుదల చేయక పోవడం అన్యాయమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ మిషన్ స్కీం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల సుబ్రహ్మణ్యం ఉప ప్రధాన కార్యదర్శి బాపు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సెట్విన్ ఆధ్వర్యంలో ఎల్పిజి కోర్సులలో దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ధూల్ పేట్



రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో ఎల్పిజి రంగంలో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి వివిధ కోర్సుల్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె వేణు గోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎల్పిజి మెకానిక్ (మూడు నెలలు), ఎల్పిజి డెలివరీ బాయ్ (రెండు నెలలు) ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. తమ సంస్థకు చెందిన శిక్షణా కేంద్రాలైన మోతిగల్లి, సీతాఫల్మండిలో ప్రవేశపెడుతున్నామని, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు ఎల్పిజి డిస్ట్రిబ్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎల్పిజి షోరూంలలో ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కూడా తెలంగాణ ఎల్పిజి డిస్ట్రిబ్యూషన్ వారి సహకారంతో నిర్వహించబడుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు 9010157312, 8142439336 ద్వారా అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మూసీ నిర్వాసితుల పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రవేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మూసి ప్రక్షాళనలో భాగంగా ఇల్లు కోల్పోయిన రెండు కుటుంబాలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రవేశం కల్పించారు. జీహెచ్ఎంసీ అర్బన్ కమ్యూనిటీ విభాగానికి చెందిన పీ.ఓలు, ఆర్.పిలు కృషితో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఎలాంటి ఎంట్రన్స్ పరీక్ష లేకుండా ప్రవేశం కల్పించారు.

విద్యార్థుల వివరాలు

మాధవి 7వ తరగతి, శిరీష 8వ తరగతి, తేజస్వీ 5వ తరగతిలో ప్రవేశం పొందారు. సరూర్‌నగర్ టీజీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్‌లో వీరికి ప్రవేశం కల్పించారు. యూసీడీ అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో టీజీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ ప్రశాంతితో మాట్లాడి ఎలాంటి ఎంట్రన్స్ లేకుండా విద్యార్థులు ఉచిత విద్య పొందేలా అడ్మిషన్ చేయించారు.

'ఉచితంగా ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు'

- తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ

నవతెలంగాణ-హిమాయత్ నగర్



నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ, రాష్ట్ర ప్రభుత్వం, సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచితంగా 'ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు' నిర్వహిస్తున్నా మని తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ వెల్లడించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ కార్యాలయంలో బుధవారం రెండవ బ్యాచ్ ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు వాల్ పోస్టర్‌ను అకాడమీ చైర్మన్ ఎం.సీ.శేఖర్, కె.జనార్దన్‌ల తో కలిసి మామిడి హరికృష్ణ ఆవిష్కరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఫోటోగ్రఫీ నేర్చుకోవడం పట్ల ఉత్సాహంగా ఉన్నట్ల యితే, వారు ఈ సమగ్ర ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సును పూర్తి చేసిన తర్వాత ఉపాధి పొందవచ్చునని తెలిపారు. అనంతరంఎం.సీ.శేఖర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిర్వహించే ఈ ఆరు నెలల (ఆఫ్ లైన్/ఆన్‌లైన్) ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి ఫోటోగ్రఫీ అభిరుచి గల వారు లేదా వృత్తిగా స్వీకరించే వారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ప్రాథమిక ఫోటోగ్రఫీతో పాటు పిక్టోరియల్ షుటింగ్ నైపుణ్యాలను, ఆధునాతన సాంకేతికతలు, కంపొజిషన్, లైటింగ్, ఫ్రేమ్మింగ్ లలో కలిగిన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వ బడుతుందని, ఈ ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్స్ ఫోటో గ్రఫీ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో పట్టణ, గ్రామీణ యువతకు సహాయం చేయడమే కాకుండా ఫోటో గ్రాఫర్‌గా ఎదిగి, వృత్తిగా స్వీకరించే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ రెండవ బ్యాచ్ ఉచిత ఫోటో గ్రఫీ డిప్లొమా కోర్సు వచ్చే నెల నవంబర్ 14 నుండి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నంబర్లలో (8008021075 - 7095692175) ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల లోపు సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని, అలాగే వెబ్ సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే వారు https:// sapindia. org/ free-workshops/ లింక్ ద్వారా చేసుకోవాలని, ఆఖరు తేదీ అక్టోబర్ 31, 2024 అని ఎం.సీ.శేఖర్ తెలిపారు.

ప్రభుత్వం పెండింగ్ ఫీజు రీయంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి

- కళాశాలల బంద్‌తో పేద విద్యార్థుల చదువులు నష్టం
- తక్షణమే ఫీజులను విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రభుత్వం తక్షణమే పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కే.అశోక్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి 8 వేల కోట్ల పైగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ ఫీజులను విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వేళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పేద విద్యార్థులు తమ అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారని తెలిపానెరు. ఒక్క ప్రక్కన విద్యా ర్థులు ఇబ్బందులు, మరో వైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి నడిపిస్తున్నామని, వేతనాలు చెల్లించలేమని ఈరోజు నుంచి కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చారన్నారు.. దీనిని ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద విద్యా ర్థులు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ, పీజీ కళాశాలలు కంటే ప్రయివేట్ రంగంలో ఎక్కువ ఉన్నా యని వాటిలో ఎక్కువ మంది పేద విద్యార్థు లు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులే నష్టపోతారని, ఒక్క ప్రక్కన విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థుల ఫీజులను గత ప్రభుత్వం వలె విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను ప్రయివేట్ రంగంలో మార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రభుత్వం ఫీజులను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

20న మున్నూరుకాపు సంఘం రాష్ట్రస్థాయి సమావేశం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మున్నూరుకాపు సంఘం రాష్ట్రస్థాయి సమావేశం ఈనెల 20న బర్కత్‌పుర లోని సంఘం కార్యాలయంలో జరుగుతుందని ఆసంఘం గ్రేటర్ అధ్యక్షుడు ఆర్‌వి మహేందర్ కుమార్ తెలిపారు. కోఠిలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య ఆధ్వర్యంలో 33 జిల్లాల అధ్యక్షుల నియామకం, కమిటీలను ఏర్పాటు జరుగుతుందన్నారు. మహిళా, రైతు, యూత్, సీనియర్ సిటిజన్, లీగల్ సెల్ వంటి అనుబంధ కమిటీల ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపులు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరి శంకర్ ,జీవీఆర్, వాసాల వెంకటేష్, రాజు, దేవి శెట్టి శివ, తోట శ్రావణ్‌కుమార్, వాసాల రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఫార్మసిస్టులను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ శాఖలో 2005లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 60 మందిని ఎస్-ఎస్‌సీ విద్యా అర్హతతో కాంపౌండర్‌గా ఆయా ఆయుర్వేద, యునాని హెూమియో డిస్పెన్సరీలో కాంట్రాక్ట్ ఫార్మసిస్టులను ఉద్యోగులుగా ట్రైనింగ్ ఇచ్చి పరీక్ష రాసి సర్టిఫికెట్ అందజేసి కాంట్రాక్ట్ ఫార్మసిస్టు ఉద్యోగులుగా తీసుకున్నారని తమను వెంటనే ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బుధవారం కోఠిలో వారు మాట్లాడుతూ.. 2017 సంవత్సరంలో కాంపౌండర్ హెూదాను సదలించి ఫార్మసిస్టుగా మార్చారని తెలిపారు. జీవో నెంబర్ 147 ద్వారా ఆయుర్వేద, యునాని హెూమియో డిప్లొమా చేసిన వారికి అర్హత అని ప్రకటించారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ కోర్సు లేదన్నారు. దాదాపు 20 సంవత్సరాలుగా వివిధ దవఖానా డిస్పెన్సరీలో సేవలందిస్తున్నామన్నారు తమను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని తమ విద్య అర్హతతోనే 60 మందిని రెగ్యులర్ చేయాలన్నారు. రెగ్యూలర్ చేయాలని ఉన్నత అధికారులను కోరారు.


గుణాత్మక విద్యకు చిరునామా సిటీ కాలేజీ

- ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆచార్య లింబాద్రి

నవతెలంగాణ-ధూల్‌పేట్




గుణాత్మక విద్యకి చిరునామా సిటీ కాలేజీ అని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆచార్య ఆర్.లింబాద్రి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాలలో 2018 -23 సంవత్సరా లలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు జరిగిన 3వ స్నాతకోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి డిగ్రీ కోర్సు లలో ఏ కొత్త కోర్స్ రూపొందించినా అది మొదట సిటీ కాలేజీలోనే ప్రవేశ పెట్టామని, కొత్త కోర్సులకు, గుణాత్మక విద్యా కార్యక్ర మాలకు సిటీ కాలేజీ ప్రయోగశాలగా నిలబడిందన్నారు. ఈ కాలేజీలో చదువుకొన్న వారిలో ఎందరో ప్రముఖ రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు, న్యాయమూర్తు లు, శాస్త్రవేత్తలు, గొప్ప కళాకారులు, కవులు, రచయిత "లు, మేధావులు, విద్యావేత్తలు, ఉత్తమ అధ్యాపకులు, ఉద్యమకారులు ఉన్నారన్నారు. ఈ కాలేజీ రాష్ట్రానికి చిరునామా అని, ప్రతి జిల్లాలోని ప్రతి పల్లె నుండి విద్యార్థులు ప్రాతినిధ్యం వహించటమే కాక, సరిహద్దు రాష్ట్రాల్లోని పిల్లలు సైతం ఈ కాలేజీలో చదువుకోవడం విశేషమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు ఆచార్య జి.యాదగిరి, ఆచార్య రాజేందర్ సింగ్, ఆచార్య రాములు అతిథులుగా పాల్గొన్నారు. వివి ధ సబ్జెక్టులలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థు లతో సహా సుమారుగా 400 మంది విద్యార్థులు తమ ధ్రువపత్రాలు అందుకున్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. విప్లవ్ దత్ శుక్లా, డాక్టర్.యాదయ్య, డాక్టర్.నైన వినోదిని, ఎక్జాం బ్రాంచ్ కంట్రోలర్ డా.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్.శ్రీనివాస్, డాక్టర్.ఝాన్సీ, డాక్టర్.వాసుదేవ రెడ్డి, డాక్టర్.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



దసరా పండుగను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరీ కృష్ణగౌడ్, అంబర్‌పేట మహంకాళి ఆలయ కమిటీ వైస్ చైర్మెన్ లక్ష్మణ్ గౌడ్‌కు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియ జేసిన అంబర్‌పేట నియోజకవర్గం చెందిన జగన్ ఈసందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీమంతుగిరి, తోలుపు నూరి నరేష్ గౌడ్ నాయకులు తదితర పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

నవతెలంగాణ-ముషీరాబాద్



దసరా ముగింపు ఉత్సవాలలో చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భాగంగా అమ్మ వారి శాంతి పూజ అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగేష్ ముదిరాజ్, కమిటీ సభ్యులు విన్ను ముదిరాజ్, కిరణ్, రవి, ధీరజ్, సాయి కృష్ణ యాదవ్, శ్రీనివాస్, రాము, ప్రీతం, దినేష్, పాల్గొన్నారు.

అరటి... అదిరే రుచి

అరటికాయలో మన శరీరానికి అవసరమైన ఎన్నోరకాల పోషకాలున్నాయి. ఇందులో అధికంగా వున్న విటమిన్స్, మెగ్నీషియం, క్యాల్షియం ఎముకల బలానికి ఎంతో తోడ్పడతాయి. అలాగే కీళ్ల నొప్పులనూ నివారిస్తాయి. కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గిస్తాయి. అలాగే ఇందులో ఉండే స్టార్చ్ కంటెంట్ శరీరంలో ఫ్యాట్ నిల్వచేరకుండా, ఇన్సులిన్ మీద ప్రభావం చూపకుండా సహాయపడుతుంది. దీనివల్ల బరువు పెరగడం, ఇతర అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చు. ఇన్ని ప్రయోజనాలున్న ఈ అరటికాయతో చేసుకునే వివిధ రకాల రెసిపీలు ఈ వారం మీకోసం...





బజ్జీలు

కావలసిన పదార్థాలు: అరటికాయలు 2, శెనగపిండి రెండు కప్పులు, బియ్యం పిండి కొద్దిగా, పసుపు - చిటికెడు, ఉప్పు - రుచికి తగినంత, కారం - రెండు స్పూన్లు, జీలకర్ర కొద్దిగా, నూనె - డీప్ ఫ్రైకి సరిపడా. నూనెలో వేయించిన పల్లీలు - కొద్దిగా. సన్నగా తరిగిన కొత్తిమీర తరుగు.

తయారీ విధానం: ముందుగా అరటికాయలను కడిగి పైనున్న తొక్కను సన్నగా తీసుకోవాలి. పూర్తిగా అరటికాయ లోపలిభాగం తెల్లగా కనబడేదాకా తీయక్కర్లేదు. ఇప్పుడు వాటిని అడ్డంగా లేదా నిలువుగా సన్నం ముక్కలుగా కట్ చేసి పెట్టుకోవాలి.



ఒక బౌల్‌లో శనగపిండి, బియ్యంపిండి, పసుపు, ఉప్పు, కారం, జీలకర్ర వేసుకోవాలి. అన్నీ ఒకసారి కలిపాక రెండు చెంచాలు వేడి చేసిన నూనె వేసుకొని మరోసారి కలపాలి. ఇప్పుడు కొద్దికొద్దిగా నీళ్ల పోసుకుంటూ పిండి కొద్దిగా పలుచగా కలుపుకోవాలి. ఈ పిండిలోనే తరిగిపెట్టుకున్న అరటికాయ ముక్కలు వేసుకోవాలి. స్టవ్ ఆన్‌చేసుకొని కడాయిలో నూనె పోసుకోవాలి. నూనె వేడెక్కాక ఒక్కో అరటికాయ ముక్కకు పిండి అంటుకునే విధంగా తీసి నూనెలో వేసుకోవాలి.

మీడియం మంట మీద వాటిని వేయించుకుని రంగు మారగానే బయటకు తీసుకోవాలి. పెద్ద మంట మీద వేయిస్తే లోపల అరటికాయ వేగదని గుర్తుంచుకోండి. వీటిని వేడివేడిగా సర్వ్ చేసుకోవడమే.

చాట్ లాగా సర్వ్ చేయాలి అనుకుంటే.. ఈ బజ్జీ మధ్యలో గాటు పెట్టాలి. అందులో వేయించిన పల్లీలు, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర, కొద్దిగా ఉప్పు, కారం చల్లుకుని సర్వ్ చేయొచ్చు. దీంతో రుచి మరింత పెరుగుతుంది. శనగపిండితో పాటు బియ్యం పిండి వేయడం వల్ల బజ్జీ కరకరలాడుతుంది. అలాగే పిండి కలిపేటప్పుడు వేడి నూనె వేయడం వల్ల బజ్జీలు నూనె ఎక్కువగా పీల్చుకోవు. అలాగే అరటికాయ ముక్కల్ని మరీ మందంగా కట్ చేసుకోకండి. సన్నగా ఉంటే తొందరగా ఉడికిపోతాయి. బజ్జీ తింటున్నప్పుడు పచ్చిదనం రుచి తెలీదు.

బోండాలు

కావలసిన పదార్థాలు: అరటికాయలు - రెండు, ఉల్లిపాయలు - రెండు, మైదా - మూడు స్పూన్లు, పసుపు - పావు స్పూను, కారం - రెండు స్పూన్లు, గరం మసాలా - ఒక స్పూను, బ్రెడ్ పౌడర్ - 25 గ్రా., సన్నగా తరిగిన కొత్తిమీర - పావు కప్పు, ఉప్పు - అవసరమైనంత, నూనె వేయించడానికి సరిపడా.

తయారీ విధానం: ముందుగా అరటికాయలను రెండు ముక్కలుగా కట్ చేసి ఆవిరి మీద ఉడికించాలి. ఉడికిన అరటికాయల తొక్క తీసి, చిన్న ముక్కలుగా కోసుకొని, అందులో



సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పసుపు, కారం వేసి బాగా కలపాలి. ఆ తర్వాత గరం మసాలా, సన్నగా తరిగిన కొత్తిమీర, రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి. ఈ మిశ్రమంలో బ్రెడ్ పౌడర్ వేసి కొద్దిగా నీళ్ల పోసి పిండిలా చేసుకోవాలి. మరోవైపు మైదా పిండిని కూడా నీళ్లతో కలిపి మొత్తం మిశ్రమాన్ని చిన్న చిన్న ముద్దలుగా చేసుకోవాలి. ఇప్పుడు ఈ పిండి బంతులను బ్రెడ్ పౌడర్‌లో ముంచి, నూనెలో వేయించాలి. బోండాలు నూనెలో బ్రౌన్ కలర్ వచ్చేవరకు రెండుసార్లు వేయించాలి, ఇలా వేయించిన బోండాలను గిన్నెలోకి తీసుకోవాలి. అరటికాయ బోండాలు రెడీ. వీటిని టొమాటో చట్నీతో తింటే చాలా రుచిగా ఉంటాయి.

మసాలా వేపుడు

కావలసినవి పదార్థాలు : అరటికాయలు: రెండు, పసుపు: అరస్పూను, నూనె: పావు కప్పు, ఆవాలు: ఒక స్పూను, మినపప్పు: ఒక స్పూను, కరివేపాకు రెబ్బలు - రెండు, ఉప్పు- తగినంత, ఉల్లిపాయ - ఒకటి, మసాలాకోసం : కొబ్బరి తురుము- పావుకప్పు, దనియాలు - రెండు టేబుల్ స్పూన్లు. మిరియాలు - ఒకటిన్నర స్పూను, జీలకర్ర - ఒక స్పూను, ఎండుమిర్చి - నాలుగు, వెల్లుల్లి రెబ్బలు: నాలుగు.

తయారీ విధానం : అరటికాయల చెక్కు తీసి ముక్కల్లా కోసి నీళ్లల్లో వేసుకోవాలి. మసాలా కోసం పెట్టుకున్న పదార్థాలను మిక్సీలో తీసుకుని కొద్దిగా నీళ్ల పోసి మెత్తగా గ్రైండ్ చేసి పెట్టుకోవాలి. ఇప్పుడు స్టౌమీద కడాయి పెట్టి కొద్దిగా నూనె వేసుకోవాలి. నూనె కాగాకా ఆవాలు, మినప్పప్పు, కరివేపాకు వేయించుకోవాలి. ఆ తర్వాత ఉల్లిపాయముక్కలు వేయాలి. అవి కూడా వేగాయనుకున్నాక అరటికాయ ముక్కల్ని వేసి బాగా కలిపి పావుకప్పు నీళ్ల, ముందుగా చేసుకున్న మసాలా, తగినంత ఉప్పు, పసుపు వేసి మూత పెట్టాలి. అరటికాయముక్కలు ఉడికి నీళ్లన్నీ ఆవిరైపోయాక మిగిలిన నూనె వేసి బాగా వేయించుకుని తీసుకోవాలి.

అరటికాయ ఉల్లికారం

కావలసిన పదార్థాలు : అరటికాయలు - రెండు, పసుపు - కొద్దిగా, ఉప్పు- కొద్దిగా, ఉల్లిపాయ తరుగు, అల్లం ముద్ద - ఒక స్పూను, ఆవాలు - ఒక స్పూను, నూనె - నాలుగు స్పూన్లు, పచ్చిమిర్చి - 4, 5, కొత్తిమీర - కొద్దిగా, పచ్చి శెనగపప్పు - ఒక స్పూను, జీలకర్ర - ఒక స్పూను, కరివేపాకు - రెండు రెబ్బలు, మినపప్పు - ఒక స్పూను, నిమ్మరసం - కొద్దిగా, పసుపు - అర స్పూను, ఎండుమిర్చి - నాలుగు.

తయారీ విధానం: మందుగా అరటి కాయలను చిన్నగా కట్ చేసి ఓ చిన్న బౌల్‌లో వేసి ఉప్పు, పసుపు వేసి 80 శాతం ఉడికించుకోవాలి. చల్లారిన తర్వాత అరటి ముక్కల పొట్టును తీసి ముద్దగా చేసుకోవాలి. ఉల్లిపాయ, అల్లం, పచ్చిమిర్చిలను గ్రైడ్ చేసి మరీ మెత్తగా కాకుండా రుబ్బుకోవాలి. స్టవ్ వెలిగించుకొని బాండీలో కొద్దిగా నూనె వేసి వేడయ్యాక పోపు దినుసులు వేసి ఎర్రగా వేపుకోవాలి. ఆ పోపులో ఉల్లి ముద్ద, ఉప్పు, పసుపు, కరివేపాకును వేసి దోరగా వేయించాలి. అవివేగాక అరటి కాయ మిశ్రమాన్ని వేసి 8 నుంచి 9 నిమిషాల పాటు వేపుకోవాలి. నూనె పైకి వచ్చాక అందులో కొత్తిమీరను, మసాల, నిమ్మరసం వేసి దింపుకోవాలి. అంతే ఆరటికాయ ఉల్లికారం రెడీ..

కోఫ్తా కరీ

కావలసిన పదార్థాలు : అరటికాయలు- రెండు, పనీర్ తురుము - అరకప్పు, ఉల్లిపాయ - ఒకటి, శనగపిండి -ఒక స్పూను, అల్లం- పచ్చిమిర్చి ముద్ద - ఒక స్పూను, దనియాలపొడి - అర స్పూను, కొత్తిమీర - ఒక కట్ట, నూనె - వేయించేందుకు సరిపడా, దాల్చినచెక్క - చిన్న ముక్క, యాలకులు - రెండు, ఉల్లిపాయ -ఒకటి, టమాటో - ఒకటి, పసువు - పావు స్పూను, కారం - ఒక స్పూను, జీలకర్ర పొడి - ఒక స్పూను, గరంమసాలా - పావు స్పూను, జీడిపప్పు - పది (పావుగంటముందు నానబెట్టుకుని తరువాత మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి), క్రీమ్: రెండు స్పూన్లు, ఉప్పు: తగినంత.

తయారీ విధానం : అరటికాయల్ని ఉడికించుకుని చెక్కు తీసి మెత్తగా చేసుకోవాలి.



ఇందులో ఉల్లిపాయ ముక్కలు, పనీర్ తురుము, అల్లం, పచ్చిమిర్చి ముద్ద, దనియాలపొడి, కొత్తిమీర, శనగపిండి, తగినంత ఉప్పు వేసి బాగా కలిపి చిన్నచిన్న ఉండల్లా చేసుకోవాలి. వీటిని కాగుతున్న నూనెలో వేసి ఎర్రగా వేయించుకుని తీసుకోవాలి. ఇప్పుడు ఇంకో బాండీ స్టౌమీద పెట్టి రెండు స్పూన్ల నూనె వేసి దాల్చినచెక్క యాలుకలు వేసి వేయించుకోవాలి. ఉల్లిపాయ ముక్కలు వేయాలి. అవి వేగాక పసుపు, జీలకర్రపొడి, దనియాలపొడి, కారం, తగినంత ఉప్పు, టొమాటో ముద్ద వేయాలి. అది కూడా ఉడికాక జీడిపప్పు ముద్ద వేసి ఒకటిన్నర కప్పుల నీళ్ల పోయాలి. అన్నీ ఉడికి దగ్గరకు అవుతున్నప్పుడు ముందుగా చేసుకున్న అరటి ఉండలు, క్రీమ్ వేసి బాగా కలిపి దింపేయాలి. ■

తలనొప్పి వేధిస్తోందా?

తలనొప్పి ప్రతీ ఒక్కరిలో సర్వసాధారణంగా వచ్చే సమస్య దీనికి ఎన్నో కారణాలున్నాయి. నిద్రలేకపోవడం మొదలు మరెన్నో కారణాలతో తలనొప్పి వేదిస్తుంటుంది. మనలో చాలా మంది తలనొప్పి రాగానే వెంటనే మందులు వేసుకుంటారు. అయితే ట్యాబ్లెట్ వేసుకుంటే వెంటనే ఉపశమనం లభించినా వాటివల్ల కలిగే దుష్ప్రభావాలు కూడా అదే స్థాయిలో ఉంటాయి. అందుకే తలనొప్పిని వీలైనంత వరకు సహజ మార్గాల ద్వారానే తగ్గించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పెయిన్ కిల్లర్స్‌కి అలవాటు పడడం ఏమాత్రం మంచిది కాదంటున్నారు. ఇంతకీ తలనొప్పిని తగ్గించే ఆ నేచురల్ టిప్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

- ఉదయం నిద్రలేవగానే తలనొప్పిగా ఉండే వెంటనే మనలో చాలా మంది చేసే పని టీ తాగడం. అయితే టీకి బదులు తులసి టీ తాగడం వల్ల మెరుగైన ఫలితం పొందొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం కొన్ని తులసి ఆకులను తీసుకొని నీటిలో మరిగించి తీసుకోవాలి. దీనివల్ల తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.
- ఇక తలనొప్పికి డీహైడ్రేషన్ కూడా ఒక కారణంగా చెప్పొచ్చు. తగినంత నీరు తీసుకోకపోతే తలనొప్పి సమస్య వేధిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే కచ్చితంగా ప్రతీ రోజూ 3 నుంచి 4 లీటర్ల నీటిని తీసుకోవాలని సూచిస్తున్నారు.
- నిద్రలేమి కూడా తలనొప్పికి దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి కచ్చితంగా రోజు 7 నుంచి 8 గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలని చెబుతున్నారు.
- స్మార్ట్ ఫోన్ వాడకం పెరగడం, గంటలతరబడి కంప్యూటర్ల ముందు కూర్చోవడం కారణం ఏదైనా వీటివల్ల కూడా ఇటీవల తలనొప్పి సమస్య చాలా మందిలో పెరిగిపోయింది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే గ్యాడ్జెట్ల వినియోగాన్ని తగ్గించాలి. ■

శుభకార్యానికి వెళ్లి తిరిగొస్తూ..

నవతెలంగాణ-నర్సాపూర్

అతివేగంతో దూసుకొచ్చిన ఓ కారు బ్రిడ్జీ వద్ద చెట్టును ఢీకొట్టి వాగులో పడిపోయింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఏడుగురు మృతి చెందారు. ఈ హృదయ విదారకమైన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి బస్టాండ్ సమీపం వాగు బ్రిడ్జి వద్ద బుధవారం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివ్వంపేట మండలంలోని శంకర్‌తండా, సీతారాంతండా, తాళ్లపల్లితండాకు చెందిన ఎనిమిది మంది.. ఓ కారులో తూప్రాన్ మండలం వెంకటాయపల్లి తండాలో జరిగిన బంధువుల శుభకార్యానికి హాజరై తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో ఉసిరికపల్లి చక్కెర ఫ్యాక్టరీ సమీపంలోని వాగు బ్రిడ్జి వద్ద వారి కారు అతివేగంగా వచ్చి అదుపుతప్పి కల్వర్టు దగ్గర తుమ్మ చెట్టుకు బలంగా ఢీకొని వాగులో పడిపోయింది. ఈ ప్రమాదంలో తాళ్లపల్లి తండాకు చెందిన ధనవత్ శివరాం (55), ధనవత్ దుర్గమ్మ (45), జెగ్య తండాకు చెందిన మాలోత్ అనిత (30), మాలోత్ బిందు (14), మాలోత్ శ్రావణి (12), భీమ్లాతండాకు చెందిన గుగులోత్ శాంతి (45), గుగులోత్ మమత (16) అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మహిపాల్ రెడ్డి హుటాహుటినా ఘటనా స్థలానికి చేరుకుని స్థానికులు, జేసీబీ సహాయంతో వాగులోని కారును బయటకు తీశారు. రోడ్డు ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కావడంతో మృతదేహాలను బయటకు తీసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. మృతులంతా గిరిజనులే కావడంతో సమీప తండాల ప్రజలు అక్కడికి చేరుకుని బోరున విలపించారు. డ్రైవర్ నామ్‌సింగ్‌కు తీవ్రగాయాలు కావడంతో ఆస్పత్రికి తరలి ంచారు. ఘటనా స్థలాన్ని తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి సందర్శించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సీఎం దిగ్భ్రాంతి

మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెదక్ జిల్లా శివంపేట మండలంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడి ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్య చికిత్సతో పాటు, అవసరమైన సాయమందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రోడ్డు ప్రమాదబాధితులకు మెరుగైన వైద్యం : మంత్రి దామోదర రాజనర్సింహ

మెదక్ జిల్లా శివంపేట మండలం ఉసిరికపల్లి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పాముబండ తండాకు చెందిన ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమైన ఘటనగా పేర్కొన్నారు. తక్షణం సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని తెలిపారు.

అశోక్‌నగర్‌లో గ్రూప్స్ అభ్యర్థుల నిరసన

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్

నవతెలంగాణ - ముషీరాబాద్

ఈనెల 21 నుంచి జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ అశోక్‌నగర్ చౌరస్తాలో అభ్యర్థులు నిరసనకు దిగారు. అకస్మాత్తుగా పెద్దఎత్తున విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని అభ్యర్థులను ఎక్కడికక్కడా అదుపులోకి తీసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ పరిణామంతో కాసేపు అశోక్‌నగర్ ప్రాంతంలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. గతంలో ప్రిలిమ్స్ పరీక్షల్లో తప్పులు జరిగాయని, జీవో 29 సవరించిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని గ్రూప్ అభ్యర్థులు డిమాండ్ చేశారు. గ్రూప్ 1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని ఆందోళన చేస్తున్న అభ్యర్థులను అరెస్టు చేయడం అక్రమమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

నెలాఖరుకు రేషన్ కార్డు లేని రైతుల రుణమాఫీ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ.31 వేల కోట్ల రైతు రుణమాఫీని పూర్తి చేస్తుందని, రేషన్ కార్డుల్లేని నాలుగు లక్షల మంది రైతుల రుణాలను ఈ నెలాఖరుకు మాఫీ చేస్తుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్ర సమీపంలోని ఎస్ఎల్‌బీసీ బత్తాయి మార్కెట్ యార్డ్‌లో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 22 లక్షల తెల్ల రేషన్ కార్డులు కలిగిన రైతులకు రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. నెలాఖరు నాటికి కార్డుల్లేని 4 లక్షల మంది రైతులకు, అదేవిధంగా రూ.2 లక్షలపైన రుణాలు ఉన్న రుణాల మాఫీకి కూడా షెడ్యూల్ ప్రకటిస్తామని అన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా రైతుబంధు ఇస్తామని వెల్లడించారు.ఈ ఏడాది నుండే రైతు పంటల బీమాను అమలు చేస్తామని, ప్రభుత్వమే ప్రీమియం



చెల్లించి బీమా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రంలో కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతితో దేశానికి అన్నం పెట్టే విధంగా తెలంగాణ తయారు కానుందని తెలిపారు. జనవరి నుంచి రేషన్ కార్డుల ద్వారా అందరికీ సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించామని, అందుకే సన్న రకాలకు మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ ఇస్తామని తెలిపారు. ఆయిల్‌పామ్ వల్ల మంచి లాభాలు, దిగుబడి ఉన్నందున రైతులు ఆ పంట సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఐదేండ్లలో రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని చెప్పారు. కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్‌లో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తున్నామని, తర్వాత నల్లగొండలోనూ నిర్మిస్తామని అన్నారు.

రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే 24 గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించే ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. ఎస్ఎల్‌బిసి వద్ద బత్తాయి కోసం నిర్మించిన షెడ్డులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతపూర్ తర్వాత నల్లగొండ జిల్లాలోనే అత్యధికంగా బత్తాయి సాగు ఉందని, సుమారు 50వేల ఎకరాల్లో బత్తాయి పండ్ల తోటలున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ నాగేశ్వరరావు, కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్

(మొదటిపేజీ తరువాయి)

చెల్లించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదాన్ని తెలిపిందన్నారు. ఇది మూల వేతనం, పింఛన్‌లో ఇప్పుడు వస్తున్న 50 శాతం రేటు కంటే మూడు శాతం అధికంగా ఉంటుందన్నారు. ధరల పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని, ఆ భారాన్ని తొలగించడానికి ఈ చర్యను తీసుకొన్నామన్నారు. ఈ పెంపు ఏడో కేంద్ర వేతన సంఘం సిఫారసుల ఆధారంగా ఆమోదించిన ఫార్ములాకు అనుగుణంగా ఉందని, తాజా నిర్ణయం ఫలితంగా డీఏ, డీఆర్‌లలో పెరుగుదల మూలంగా ఏడాదికి రూ. 9,448.35 కోట్ల భారం పడుతుందని అన్నారు. ఈ నిర్ణయంతో దాదాపుగా 49.18 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు 64.89 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.

ఆరు రబీ పంటలకు ఎంఎస్పీ

రబీ పంటల ఎంఎస్పీకి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ క్రమంలో 2025-26 సీజన్‌లో ఆరు రబీ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పి) నిర్ణయించినట్టు చెప్పారు. గోధుమలు క్వింటాల్‌కు రూ. 2,425, బార్లీ క్వింటాల్‌కు రూ. 1,980, శనగలు క్వింటాల్‌కు రూ. 5,650, కందులు క్వింటాల్‌కు రూ. 6,700, ఆవాలు క్వింటాల్‌కు రూ. 5,950, కుసుమలు క్వింటాల్‌కు రూ. 5,940గా ధర నిర్ణయించినట్టు చెప్పారు. ఈ ఎంఎస్‌పి గతం కంటే పెరిగిందని తెలిపారు.

రూ. 2,642 కోట్లతో వారణాసిలో రైల్-రోడ్ బ్రిడ్జ్

కొత్త రైల్-రోడ్ బ్రిడ్జిని రూ.2,642 కోట్లతో నిర్మించేందుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. గంగానదిపై రైలు, రోడ్డు మార్గాల బ్రిడ్జి సహా 'వారణాసి-పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ బహుళ మార్గాల బ్రిడ్జి' నిర్మాణం చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. "మాల్వీయ బ్రిడ్జి కట్టి 137 ఏండ్లైంది. ఇప్పుడు కొత్త బ్రిడ్జి నిర్మాణం జరపనున్నాం. లోయర్ డెక్‌లో 4 రైల్వే లైన్లు, అప్పర్ డెక్‌పై 6 లేన్ల హైవే ఉంటుంది. ట్రాఫిక్ కెపాసిటీ దృష్ట్యా ప్రపంచంలోనే అతి పెద్ద బ్రిడ్జిలలో ఇదొకటి అవుతుంది" అని మంత్రి తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి-చౌందాలి జిల్లాల గుండా కొత్త వంతెన నిర్మాణం జరుగనుందని తెలిపారు.

ఆరోగ్య బీమాపై జీఎస్టీ పిడుగు

(మొదటిపేజీ తరువాయి)


గత నెలలో నిర్ణయం తీసుకుంది. అయితే పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల కోసం ప్రభుత్వం ఎలాంటి బీమా సౌకర్యాన్ని అందించడం లేదు.

నిపుణులు ఏమంటున్నారు?

అమెరికా, బ్రిటన్, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, జర్మనీ దేశాలలో అమలులో ఉన్న బీమా పాలసీలపై పన్నులు తక్కువగానే ఉన్నాయి. మన దేశంలో కూడా ఆరోగ్య బీమాపై జీఎస్టీ రేటును తగ్గించాల్సిన అవసరం ఉన్నదని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఇన్సూరెన్స్ సేవలపై జీఎస్టీని తగ్గిస్తే బీమా ప్రీమియం చౌక అవుతుందని, ఫలితంగా సామాన్య ప్రజలు మరింత ఆకర్షితులై పాలసీలు తీసుకుంటారని, తద్వారా ప్రతి ఒక్కరికీ వైద్య సౌకర్యాలు లభిస్తాయని కస్టమ్స్-జీఎస్టీ మాజీ ప్రధాన కమిషనర్ ఆర్‌సీ సంఖ్లా చెప్పారు. ప్రీమియం రేటు తక్కువగా ఉంటే పాలసీదారులు ప్రయోజనం పొందుతారని పన్ను నిపుణుడు సందీప్ అగర్వాల్ తెలిపారు. బీమా ఉత్పత్తులపై జీఎస్టీని తగ్గిస్తే ఇన్సూరెన్స్ ప్రీమియంల ఖర్చు తగ్గుతుందని టీమ్‌లీజ్ రెగ్‌టెక్ డైరెక్టర్, వ్యవస్థాపకుడు అగర్వాల్ అన్నారు. ప్రీమియం తగ్గితే బీమా మార్కెట్ విస్తరిస్తుందని, అంతిమంగా ప్రజలకు ఆర్థికంగా రక్షణ లభిస్తుందని వివరించారు. రేట్లు తగ్గడం వల్ల మరిన్ని ఉద్యోగాలు వస్తాయని, ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుందని సంఖ్లా చెప్పారు.

సహకరించిన అందరికీ ధన్యవాదాలు

ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇప్పటి వరకు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ తెలంగాణ ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్‌ఈ) చైర్మెన్ ఆర్ లింబాద్రి ధన్యవాదాలు తెలిపారు. విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లోని విద్యావేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు తనకు ఎంతో సహకారం అందించారని బుధవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధి కోసం అనేక ఆవిష్కరణలను చేపట్టామని గుర్తు చేశారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్నత విద్యలో నాణ్యమైన విద్య అందించేందుకు అనేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. తనకు ఇంతకాలం సహకరించిన ఉన్నత విద్యామండలి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. తాము విద్యాభివృద్ధి కోసం చేపట్టిన అనేక కార్యక్రమాలను ప్రజలకు వివరించిన మీడియాకు కూడా కృతజ్ఞతలు ప్రకటించారు.

మీ అప్పుల వడ్డీలు కట్టడానికే..

ప్రతి రోజూ రూ.207 కోట్ల చెల్లింపు

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నడ్డి విరిచిన మిమ్మల్ని దేనితో కొట్టాలి : కేటీఆర్ ట్వీట్‌కు మంత్రి డాక్టర్ సీతక్క కౌంటర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



'తొమ్మిదున్నరేండ్ల పాలనలో మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికి కొత్త అప్పులు చేయాల్సిన దుస్థితిని తీసుకొచ్చింది మీరు. అప్పుల వారసత్వానికి ఆద్యులే మీరు. మీ హయాంలో అక్షరాల రూ. 7 లక్షల కోట్ల అప్పులు చేసారు. వాటికి కిస్తీలు, వడ్డీల కోసం ప్రతి రోజు టంచన్‌గా రూ. 207 కోట్లు చెల్లించాల్సి వస్తోంది. అంటే ప్రతి నెలా సగటున 6 వేల కోట్ల ప్రజాధనాన్ని మీ అప్పుల కుప్పను కడగడానికే సరిపోతుంది. పది నెలల కాలంలో అక్షరాలా 64,170 కోట్ల వడ్డీలు చెల్లించాం. అప్పుల అప్పారావులుగా అందిన కాడల్లా అప్పులు చేసి.. రాష్ట్రాన్ని తిప్పలు పెట్టి, వడ్డీలతో ఆర్థిక వ్యవస్థ నడ్డి విరిచిన మిమ్మల్ని దేనితో కొట్టాలి? ' అంటూ కేటీఆర్‌ను మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) ప్రశ్నించారు. కేటీఆర్ ట్వీట్‌కు ప్రతిస్పందిస్తూ ఎక్స్‌వేదికగా కౌంటర్ ఇచ్చారు. 'అప్పులు చాలవన్నట్లు వేల కోట్ల రూపాయల బకాయిలను మీరు చెల్లించలేదు. చేసిన పనులకూ బిల్లులు చెల్లించలేదు. రూ.5 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఆరోగ్య శ్రీ బకాయిలు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు, సర్పంచులకు పెండింగ్ బకాయిలు, విద్యుత్ సంస్థలకు బకాయిలు, ఆర్టీసీకి బకాయిలు, గురుకుల భవనాల ఓనర్లకు అద్దె బకాయిలు, ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిధుల పెండింగ్..ఇలా ప్రతి శాఖలో వందల కోట్ల బకాయిలు పెట్టి...ఇప్పుడు బుకాయిస్తే ఎలా కేటీఆర్?' అని నిలదీశారు. 'మీ నిర్వాకంతో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ఈ పది నెలల కాలంలో రూ.18 వేల కోట్ల పంట రుణాలను ప్రజా ప్రభుత్వం మాఫీ చేసింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళల వంటింటి భారం దించేందుకు రూ. 500 కే గ్యాస్ సిలిండర్, సామాన్యులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నాం. ఇప్పటికే 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తి చేసింది ప్రజా ప్రభుత్వం. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటు..ఇలా ఎన్నో ప్రతిష్టాత్మక పథకాలకు శ్రీకారం చుట్టింది' అని వివరించారు. అయినా మీరు అప్పులు, బకాయిలు, హామీల గురించి నీతులు చెప్పడం దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉందని కేటీఆర్‌కు సీతక్క చురకలు అంటించారు.

10 నెలల్లో రూ.80,500 కోట్ల అప్పులు

(మొదటిపేజీ తరువాయి)

సృష్టికి కాకుండా సొంత ఆస్తులు పెంచుకోవడానికి అప్పులు చేయడం క్షమించరాని నేరమనీ, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు పెను ప్రమాదమని పేర్కొన్నారు.

డీ ఫాల్టర్లకు ధాన్యం కేటాయించం


(మొదటిపేజీ తరువాయి)

స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహన్, జీఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు చుక్కెదురు

డీవోపీటీ ఆదేశాలకనుగుణంగా రిలీవ్ కావాల్సిందే

- పిటిషన్లు కొట్టివేత
- రిలీవైన వారి స్థానాల్లో పలువురు ఐఏఎస్‌లకు అదనపు బాధ్యతలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'ఆ నలుగురు' ఐఏఎస్ అధికారులకు హైకోర్టులోనూ చుక్కెదురైంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ (డీవోపీటీ) ఆదేశాలను నిలుపుదల చేయాలని పలువురు అధికారులు దాఖలు చేసిన పిటిషన్లను బుధవారం హైకోర్టు డిస్మిస్ చేసింది. ఏపీ కేడర్‌కు కేటాయించిన అధికారులు వెంటనే రిపోర్టు చేయాలని ఆదేశించింది. హైదరాబాద్‌లోని కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ (క్యాట్) ఆదేశాలను హైకోర్టు సమర్థించింది. క్యాట్‌లో కేసు విచారణ జరిగే నవంబర్ 4వ తేదీ వరకు స్టే ఇవ్వాలన్న చిట్టచివరి వినతిని జస్టిస్ అభినంద్‌కుమార్ షావలి, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టిలతో కూడిన డివిజన్ బెంచ్ నిరాకరించింది. లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశామనీ, అత్యవసర విచారణ చేపట్టాలని పిటిషన్ల తరపు న్యాయవాదుల వాదనలను సమ్మతించలేదు. మధ్యాహ్నం వాదనల సమయంలో పిటిషనర్ల న్యాయవాదులు కేంద్రం జారీ చేసిన బదిలీ ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని పదేపదే కోరగా, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది వ్యతిరేకించారు. అధికారుల కేటాయింపు ఏకపక్షంగా, అన్యాయంగా, చట్టవిరుద్ధంగా ఉన్నాయనే పిటిషన్లను క్యాట్‌లో తేల్చుకోవాలని కోర్టు సూచించింది. ఐఏఎస్ పోస్టింగ్‌లు ప్రభుత్వ విధాన నిర్ణయంలో భాగమనీ, ఈవిషయంలో జోక్యం చేసుకునేందుకు కోర్టుల పరిధి చాలా తక్కువని సుప్రీంకోర్టు తీర్పులున్నాయని గుర్తు చేసింది. డీవోపీటీ విధానాలు, నిబంధనల ప్రకారం కేటాయింపులు చేసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వాని దేనని స్పష్టం చేసింది. "పదేండ్లుగా ఆయా రాష్ట్రాల్లో పనిచేస్తున్నారు. తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు కూడా అధికారులను ఇప్పుడు పనిచేస్తున్న ప్రాంతంలో సేవలు అవసరమని లేఖ రాశాయి. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు సమర్పించిన వినతిపత్రాలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఖండేకర్ కమిటీ కనీసం పరిశీలించకుండానే తిరస్కరించింది. కమిటీ నివేదిక కూడా ఇవ్వలేదు.

జూన్‌లో నివేదిక సమర్పిస్తే, ఏ రాష్ట్రానికి కేటాయించిన అధికారులు ఆ రాష్ట్రానికి వెళ్లాలని అక్టోబర్‌లో కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై క్యాట్‌ను ఆశ్రయిస్తే, తుది ఉత్తర్వుల మేరకు కేటాయింపులు ఉంటాయని తెలిపింది. సోమేశ్‌కుమార్ తీర్పు అందరికీ వర్తించదు. కేడర్, సీనియారిటీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్.. ఇలా పలు అంశాల్లో తేడాలున్నాయి" అని పిటిషనర్ల న్యాయవాదులు వాదనలు వినిపించారు. సోమేశ్‌కుమార్ పిటిషన్‌లో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు వీరికి కూడా వర్తిస్తాయనీ, ఆలిండియా సర్వీస్ అధికారులు ఎక్కడికైనా వెళ్లి పనిచేయాల్సిందేనని ఏఎజీ వాదనలు వినిపించారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ఇచ్చిన వినతిపత్రాలను ఎన్ని రోజుల్లో పరిష్కరిస్తారు అని ఏఎస్‌జీని ప్రశ్నించగా.. ఈ నెల చివరి వరకు పరిష్కరిస్తామన్నారు. "ఆలిండియా ఆఫీసర్లు ఎక్కడికైనా వెళ్లి జనం కోసం పనిచేయాలి. కోర్టులకు వస్తే స్టే వచ్చేస్తుందని అనుకోవద్దు. ఒక రాష్ట్రం నుంచి ముగ్గురు అధికారులు వెళ్లినంత మాత్రాన పరిపాలన వ్యవస్థ దెబ్బతింటుందా? అధికారులు ప్రజాసేవ కోసమే ఉన్నారని గుర్తుంచుకోవాలి. గత పదేండ్లుగా కోర్టు ఉత్తర్వులతో కొనసాగుతున్నారు. ఎక్కడ పోస్టింగ్ ఇస్తే అక్కడికి వెళ్లి పనిచేయాలి. ఇక పిటిషనర్లు కోరినట్లు స్టే ఇస్తూ పోతే ఈ అంశం ఎప్పటికీ తేలదు అని హైకోర్టు తేల్చి చెప్పింది. చివరికి స్టే మంజూరు చేయాలన్న ఐఏఎస్ అధికారుల మధ్యంతర పిటిషన్లను హైకోర్టు కొట్టివేస్తూ బుధవారం తీర్పు చెప్పింది. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న ఐఏఎస్‌లు సృజన, శివశంకర్, హరికిరణ్ బుధవారం సాయంత్రం తెలంగాణ సచివాలయం లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి రిపోర్టు చేశారు. తెలంగాణలో పనిచేస్తున్న వాణి ప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి కట్టాలను తెలంగాణ ప్రభుత్వం బుధవారం రిలీవ్ చేసింది. మెయిల్ ద్వారా వారు ఏపీలో రిపోర్టు చేసినట్టు సమాచారం.

జీహెచ్ఎంసీ ఇన్‌చార్జి కమిషనర్‌గా ఇలంబర్తి

డీవోపీటీ ఆదేశాల మేరకు తెలంగాణ నుంచి రిలీవ్ అయిన ఐఏఎస్‌ల స్థానాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌చార్జీలను నియమించింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తి, విద్యుత్‌శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ కుమార్ సుల్తానియా, టూరిజంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎస్.శ్రీధర్, మహిళా సంక్షేమశాఖ కార్యదర్శిగా టి.కె.శ్రీదేవి, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవోగా ఆర్.వి.కర్ణన్, ఆయుష్ డైరెక్టర్‌గా క్రిస్టినా జెడ్ చోంగ్తూకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

గ్రూప్1పై స్టేకు

హైకోర్టు నో

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వికలాంగులకు సంబంధించిన రిజర్వేషన్ల వివాదంలో హైకోర్టు గ్రూప్ 1 పరీక్షల వాయిదాకు నిరాకరించింది. పోస్టుల భర్తీ కేసులో ఇచ్చే తుది తీర్పుకు లోబడి ఉండాలంది. ఈనెల 21 నుంచి పరీక్షలు జరగున్నాయనీ, ఈ పరిస్థితుల్లో స్టే ఇవ్వలేమని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సర్వీస్ కమిషన్ కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022 నాటి జీవో 55కు ప్రభుత్వం సవరణ తెస్తూ మరో జీవో 29 తేవడం అన్యాయమంటూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సుజయ్‌పాల్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారించింది. స్టే ఇవ్వబోమని చెప్పింది. పరీక్షల తర్వాత నియామకాలు తామిచ్చే తీర్పుకు లోబడి ఉంటాయని ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది.

కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యను

సీఎం దృష్టికి తీసుకెళ్లండి

- తమ్మినేనికి టీజీజేఎల్ఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీల్లో క్రమబద్ధీకరణ కాకుండా మిగిలిపోయిన కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం (టీజీజేఎల్ఏ-475) కోరింది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ కలిసి వినతిపత్రం సమర్పించారు. జీవో నెంబర్ 16 ప్రకారం గతంలో కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణ సమయంలో కొంతమంది అధికారుల సమన్వయం, సమాచారం లోపం వల్ల, 20 ఏండ్లకుపైగా పనిచేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సుమారు 450 మంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న సుమారు 700 మంది కాంట్రాక్టు అధ్యాపకులు క్రమబద్ధీకరణ జరగలేదని తెలిపారు. వారి కుటుంబాలు మానసికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, క్రమబద్ధీకరణ జరిగేటట్టు సహకరించాలని కోరారు.



కోహ్లికి 12వ ర్యాంక్

ఐసిసి ఆల్‌టైమ్ టెస్ట్ ర్యాంకింగ్స్

దుబాయ్ : ఐసిసి ఆల్‌టైమ్ టెస్ట్ ర్యాకింగ్స్‌లో టాప్-20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లి చోటు దక్కించుకున్నాడు. విరాట్ కోహ్లి 937 పాయింట్లతో 12వ స్థానంతో ఈ క్లబ్‌లో కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో నిలిచిన ఏకైక భారత బ్యాటర్ విరాట్ మాత్రమే. ఇక జో రూట్ 932 పాయింట్లతో ఆల్ టైమ్ టెస్ట్ ర్యాకింగ్స్‌లో 17వ స్థానాన్ని చేరుకున్నాడు. పాక్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో జో రూట్ తొలి డబుల్ సెంచరీని బాదాడు. పాక్‌పై 262 పరుగులు సాధించి తన ర్యాంకును మెరుగు పరుచుకున్నాడు. ఇంతకు ముందు ఆల్‌టైమ్ టెస్టింగ్ ర్యాకింగ్స్‌లో ఆస్ట్రేలియా లెజెండరీ ఆటగాడు డాన్ బ్రాడ్‌మ్యాన్ 961 పాయింట్ల తో టాప్-1లో ఉన్నాడు. ఆ తర్వాత స్టీవ్ స్మిత్, లెన్ హటన్, రికీ పాంటింగ్, జాక్ హబ్స్, పీటర్ మే చోటు దక్కించుకున్నారు. ఇక వారి సరసన జో రూట్ స్థానం సంపాదించాడు.



డకెట్ సెంచరీ

ఇంగ్లండ్ 239/6

ముల్తాన్ : పాకిస్తాన్‌తో జరుగుతున్న రెండోటెస్ట్‌లో ఇంగ్లండ్ ఓపెనర్ డకెట్ సెంచరీతో కదం తొక్కాడు. దీంతో ఇంగ్లండ్ జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 6వికెట్ల నష్టానికి 239పరుగులు చేసింది. ఇంగ్లండ్ ఓపెనర్ క్రాలే(27) నిరాశపరిచినా.. మరో ఓపెనర్ డకెట్(114) సెంచరీతో కదం తొక్కాడు. కెప్టెన్ పోప్(29), రూట్(34) సహకారంతో సెంచరీని పూర్తి చేశాడు. రెండోరోజు ఆట ముగిసే సమయానికి స్మిత్(12), కర్సే(2) క్రీజ్‌లో ఉన్నారు. పాకిస్తాన్ బౌలర్లు సాజిద్ ఖాన్‌కు నాలుగు, నోమన్ అలీకి రెండు వికెట్లు దక్కాయి. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోర్ 5వికెట్ల నష్టానికి 259పరుగులతో శుక్రవారం రెండోరోజు ఆటను కొనసాగించిన పాకిస్తాన్ జట్టు 366పరుగులకు ఆలౌటైంది. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు నోమన్ అలీ(32), అమీర్ జమాల్(37) బ్యాటింగ్‌లో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లు లీచ్‌కు నాలుగు, బ్రాడెన్ కర్సేకు మూడు, పోట్‌కు రెండు వికెట్లు దక్కాయి.

తొలి రోజు వర్షార్పణం

భారత్-న్యూజిలాండ్ తొలి టెస్టు



బెంగుళూరు : బెంగుళూరు వేదికగా భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య జరగాల్సిన తొలి టెస్ట్‌కు వర్షం అడ్డంకిగా నిలిచింది. భారీ వర్షం కారణంగా తొలుత తొలి రెండు సెషన్ల ఆటను రద్దు చేసిన అంపైర్లు టి విరామం తర్వాత మూడో సెషన్ ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. బుధవారం ఉదయం నుంచి చిన్నస్వామి స్టేడియంలో కవర్స్ కప్పి అలానే ఉంచారు. బుధవారం రోజంతా అడపాదడపా జల్లు కురుస్తానే ఉంది. మరోవైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్ ఇండోర్ ప్రాక్టీస్ చేశారు. టీ బ్రేక్ తర్వాత.. పిచ్‌ను పరిశీలించిన అంపైర్లు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కనీసం టాస్ వేసేందుకు కూడా అవకాశం దక్కలేదు. బెంగళూరులో భారీ వర్షాలు కురుస్తుండడంతో రెండోరోజు ఆట అయినా సజావుగా సాగుతుందా? లేదా? అనేది సందేహాస్పదమే. మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. న్యూజిలాండ్ జట్టు గత ఐదు టెస్టుల్లో 4 మ్యాచ్‌లలో ఓడిన నిరాత్సాహంలో ఉండగా.. భారత జట్టు బంగ్లాదేశ్‌పై క్లీన్‌స్వీప్ చేసిన ఉత్సాహంతో ఈ సిరీస్‌కు సిద్ధమైంది. న్యూజిలాండ్‌తో సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేస్తే ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ ఫలితంతో సంబంధం లేకుండా భారతజట్టు వరుసగా మూడోసారి డబ్ల్యూటిసి ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంటుంది.

జైస్వాల్‌కు 4వ ర్యాంక్

ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో జైస్వాల్ 4వ ర్యాంక్‌లో నిలిచాడు. బ్యాటర్ల విభాగంలో కోహ్లి, రిషబ్ పంత్ టాప్-10లో చోటు దక్కించుకున్నారు. జైస్వాల్ 792రేటింగ్ పాయింట్లతో 4వ స్థానంలో నిలువగా.. ఇంగ్లండ్ కెప్టెన్ హారీ బ్రూక్ 829రేటింగ్ పాయింట్లతో జైస్వాల్‌ను అధిగమించి మూడో స్థానానికి ఎగబాకాడు. కోహ్లి(724పాయింట్లు) 7వ స్థానంలో నిలువగా.. టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్(718) 9వ స్థానంలో ఉన్నాడు. ఐసిసి బుధవారం విడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ ఆటగాళ్ల హవా కొనసాగింది. ఆ జట్టు స్టార్ ఆటగాళ్ల జో రూట్, హ్యారీ బ్రూక్ తాజా ర్యాంకింగ్స్‌లో టాప్-3లో నిలిచారు. పాకిస్తాన్‌తో ముగిసిన తొలి టెస్ట్‌లో హ్యారీ బ్రూక్ ట్రిపుల్ సెంచరీ, జో రూట్ డబుల్ సెంచరీ చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రదర్శనలతో రూట్ కెరీర్ అత్యుత్తమ రేటింగ్ పాయింట్లు (932) సాధించి టాప్ ర్యాంక్‌ను సుస్థిరం చేసుకున్నాడు. బ్రూక్ ఏకంగా 11 స్థానాలు ఎగబాకి కేన్ విలియమ్సన్‌తో సహా రెండో స్థానాన్ని ఆక్రమించాడు.

రూట్, బ్రూక్ దెబ్బకు భారత ఆటగాళ్ల యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి చెరో స్థానం కోల్పోయి నాలుగు, ఏడు స్థానాల్లో ఉన్నారు. ఇంగ్లండ్‌తో టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీలు చేసిన పాక్ ఆటగాళ్ల అఘా సల్మాన్, షాన్ మసూద్ 11, 12 స్థానాలు మెరుగపర్చుకుని 22, 51వ స్థానాలకు ఎగబాకారు. టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్ విషయాని కొస్తే.. ఈ విభాగం టాప్-10లో చెప్పుకోదగ్గ మార్పులేమీ జరగలేదు. బుమ్రా, అశ్విన్ టాప్-2లో కొనసాగుతుండగా.. రవీంద్ర జడేజా ఆరు, కుల్దీప్ 16 స్థానాల్లో ఉన్నారు. పాక్‌తో టెస్ట్ మ్యాచ్‌లో మెరుగైన ప్రదర్శన కనబర్చిన జాక్ లీచ్ తొమ్మిది స్థానాలు మెరుగుపర్చుకుని 28వ స్థానానికి ఎగబాకాడు. టెస్ట్ ఆల్‌రౌండర్ల విభాగంలో జడేజా, అశ్విన్ టాప్-2లో కొనసాగుతుండగా.. జో రూట్ ఓ స్థానం మెరుగుపర్చుకుని మూడో స్థానానికి చేరాడు.

త్రీసా-గాయత్రి జోడీ ఓటమి

డెన్మార్క్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ



ఒడెన్సె(డెన్మార్క్) : డెన్మార్క్ ఓపెన్ సూపర్-750లో భారత షట్లర్ల ఓటముల పరంపర కొనసాగుతోంది. తొలిరోజు లక్ష్యసేన్, మాల్విక, ఆకర్షి కశ్యప్, పాండా సిస్టర్స్ నిష్క్రమించగా.. రెండోరోజు కరుణాకరన్, త్రీసా జోలీ-గాయత్రీ జంట పరాజయాన్ని చవిచూశాడు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో గాయత్రి గోపీచంద్-త్రీసా జోలీ జంట 21-19, 17-21, 15-21తో మలేషియా జంట చేతిలో పోరాడి ఓడారు. ఇక పురుషుల సింగిల్స్‌లో కరుణాకరన్ 15-21, 21-17, 20-22తేడాతో చైనీస్ తైపీకి చెందిన ఎల్.వై. సూ చేతిలో ఓటమిపాలయ్యాడు.



15 ఎకరాల్లో భారీ సెట్

హీరో శర్వానంద్ ఇటీవలే తన తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'శర్వా38'ని అనౌన్స్ చేశారు. సంపత్ నంది దర్శకత్వంలో ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె.రాధామోహన్ ప్రొడక్షన్ నెం. 15గా నిర్మించనున్నారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. 1960లో ఉత్తర తెలంగాణ, తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు లోని రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే పల్సేటింగ్ పీరియడ్ యాక్షన్ డ్రామాతో ఈ సినిమాని రూపొందిస్తున్నారు.

బుధవారం చిత్ర బృందం భూమి పూజతో సెట్ వర్క్‌ను ప్రారంభించింది. ఉత్తర తెలంగాణ స్వరూపాన్ని, ఆ ప్రపంచాన్ని, కల్చర్‌ని రీక్రియేట్ చేసే మ్యాసివ్ సెట్‌ని హైదరాబాద్ సమీపంలోని 15 ఎకరాల విస్తీర్ణంలో హై బడ్జెట్‌తో ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ మన్నె రూపొందించారు.

ఈ సెట్‌లో కొన్ని అద్భుతమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. అలాగే మునుపెన్నడూ చూడని పాత్రలో శర్వానంద్ కనిపించనున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. శర్వానంద్, సంపత్‌నంది వంటి డిఫరెంట్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌పై అందరిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. పైగా ఇది 1960 బ్యాక్‌డ్రాప్ కావడంతో మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా నిర్మాత కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఓ సరికొత్త నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఓ మంచి అనుభూతిని అందిస్తుందనే నమ్మకాన్ని చిత్ర బృందం వ్యక్తం చేసింది. ఈ చిత్రానికి డీవోపీ: సౌందర్ రాజన్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ కుమార్ మన్నె.

శర్వానంద్



బాలకృష్ణ

ఈసారి అఖండ తాండవమే..

బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ 'సింహ, లెజెండ్, అఖండ' సినిమాలతో హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్స్ అందుకున్నారు. తాజాగా ఈ కాంబో 4వసారి కలిసి పని చేయనున్నారు. వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ' బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. దీనికి సీక్వెల్‌గా 'అఖండ 2'ని తెరకెక్కించబోతున్నారు. ఎం. తేజస్విని నందమూరి సమర్పకురాలిగా 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట పాన్ ఇండియా మూవీగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా పలువురు అతిథుల సమక్షంలో బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ముహూర్తం షాట్‌కు తేజస్విని కెమెరా స్విచాన్ చేయగా, బ్రాహ్మణి క్లాప్ కొట్టారు. ముహూర్తం షాట్‌కు బాలకృష్ణ పవర్‌ఫుల్ డైలాగ్ చెప్పారు. 'అఖండ'లో హీరోయిన్‌గా నటించిన ప్రగ్యా జైస్వాల్ ఈ సీక్వెల్‌లో పార్ట్ అయ్యారు. కథలో ఆధ్యాత్మిక అంశాలను తెలిపే 'అఖండ 2' టైటిల్ థీమ్‌ను నందమూరి రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట, డీవోపీ: సి రాంప్రసాద్, సంతోష్ డి డెటాకే, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కోటి పరుచూరి, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు.

నవచిత్రం

క్రిస్మస్ కానుకగా మ్యాజిక్ రిలీజ్




సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో 'మ్యాజిక్' అనే సినిమా రూపొందుతోంది. ఈ మ్యూజికల్ డ్రామాలో చాలా మంది నూతన నటీనటులు నటిస్తున్నారు.

అనిరుధ్ రవిచందర్ స్వరకర్తగా వ్యవహరిస్తున్నారు. ఆయన పుట్టినరోజు నేపథ్యంలో క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 21న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు నిర్మాతలు తెలిపారు. తమ కాలేజీ ఫెస్ట్ కోసం సొంతంగా ఒక పాటను స్వరపరచడానికి నలుగురు టీనేజర్లు చేసే ప్రయత్నం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఈ సినిమాలో యువతను ఆకట్టుకునే అంశాలు ఎన్నో ఉన్నాయి. కల నెరవేరాలంటే మొదట ప్రయత్నించాలి. ఆ ప్రయత్నాన్ని అందమైన ప్రయాణంలా చూపించే 'మ్యాజిక్' చిత్రం థియేటర్లలో ప్రేక్షకులను మాయ చేయనుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.

భిన్న కథతో గగన మార్గన్

ఎప్పటికప్పుడు వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో అలరిస్తున్న విజయ్ ఆంటోని ఈసారి డిటెక్టివ్ ఫిక్షన్ ప్రపంచంలోకి తీసుకెళ్లేందుకు గ్రిప్పింగ్ మర్డర్ మిస్టరీ-క్రైమ్ థ్రిల్లర్‌తో రాబోతున్నారు. విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ ఆంటోని నిర్మిస్తున్నారు. ఈ మూవీ టైటిల్‌ను తాజాగా రివీల్ చేశారు.

'గగన మార్గన్' అంటూ రిలీజ్ చేసిన టైటిల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో విజయ్ ఆంటోని రెండు రకాలుగా కనిపించడం విశేషం. 'అట్టకత్తి', 'బీడ', 'సూదు కవ్వుం', 'ఏ1', 'మాయవన్' వంటి చిత్రాలకు ఎడిటర్‌గా మంచి పేరు తెచ్చుకున్న లియో జాన్ పాల్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని త్వరలోనే థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



విజయ్ ఆంటోని

సరికొత్త ముక్కోణ ప్రేమకథ

విశ్వక్ సేన్ నటిస్తున్న మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'. రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మిస్తున్నారు. ఈ నెల 20న ట్రైలర్ లాంచ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. జేక్స్ బిజోయ్ కంపోజ్ చేసిన మొదటి రెండు పాటలకు కూడా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ముక్కోణ ప్రేమకథగా తెరకెక్కుతున్న ఈచిత్రంలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. నవంబర్ 22న ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా రిలీజ్ కానుంది. నరేష్, వైవా హర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘు రామ్ తదితరులు నటిస్తున్న దీనికి డీవోపీ: మనోజ్ కటసాని, ప్రొడక్షన్ డిజైనర్: క్రాంతి ప్రియం, ఎడిటర్: అన్వర్ అలీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: సత్యం రాజేష్, విద్యాసాగర్ జె.



మీనాక్షి చౌదరి, విశ్వక్‌సేన్, శ్రద్ధా శ్రీనాథ్

మెప్పించే మిస్టరీ థ్రిల్లర్



కశ్వి, రామ్ కార్తీక్

రామ్ కార్తీక్, కశ్వి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'వీక్షణం'. పద్మనాభ సినీ ఆర్ట్స్ బ్యానర్‌పై పి.పద్మనాభ రెడ్డి, అశోక్ రెడ్డి నిర్మించారు. కామెడీ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు మనోజ్ పల్లేటి తెరకెక్కించారు. ఈ సినిమా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

ఈ నేపథ్యంలో బుధవారం ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని రామానాయుడు స్టూడియోలో ఘనంగా నిర్వహించారు.

దర్శకుడు మనోజ్ పల్లేటి మాట్లాడుతూ, 'ఈసినిమా తప్పకుండా సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు.

'మా సినిమా మిస్టరీ థ్రిల్లర్ జోనర్‌లో సరికొత్తగా ఉంటూ ఆకట్టుకుంటుంది' అని హీరో రామ్ కార్తీక్ చెప్పారు.

నాయిక కశ్వి మాట్లాడుతూ, 'ఇదొక డిఫరెంట్ స్క్రిప్ట్. పక్కవాళ్ళ జీవితాల్లోకి తొంగి చూసే కుర్రాడి జీవితంలోకి వచ్చే అమ్మాయిగా నటించా. నా పాత్ర మిమ్మల్ని అలరిస్తుంది' అని తెలిపారు.



సోని చరిష్ట

ఆ ఇద్దరు ఏం చేశారు?

అర్జున్, జె.డి చక్రవర్తి కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'ఇద్దరు'. డి.ఎస్.రెడ్డి సమర్పణలో ఎఫ్ ఎస్ ఎంటర్టైన్మెంట్స్ పై ఎస్ ఎస్ సమీర్ దర్శకత్వంలో మహమ్మద్ ఫర్హీన్ ఫాతిమ నిర్మించారు.

ఈ సినిమా ఈనెల 18న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాత డి ఎస్ రెడ్డి మాట్లాడుతూ, 'ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా మంచి క్వాలిటీతో తీసిన సినిమా ఇది. ప్రేక్షకులందరూ ఈ సినిమా చూసి మంచి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని అన్నారు.

'నాకు ఈ అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ సమీర్‌కి కృతజ్ఞతలు. అర్జున్, చక్రవర్తి నాకు చాలా సపోర్ట్ చేశారు. ఇందులో ఓ మంచి పాత్ర చేశాను. అది మీ అందరికీ బాగా నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని హీరోయిన్ సోని చరిష్ట చెప్పారు. నిర్మాత, దర్శకుడు సమీర్ మాట్లాడుతూ, 'మమ్మల్ని సపోర్ట్ చేసిన ప్రసన్న కుమార్, రామకృష్ణ గౌడ్, జేవిఆర్, రవి, డిఎస్ రెడ్డికి కృతజ్ఞతలు. ఈ సినిమాని మంచి మంచి లోకేషన్స్‌లో, హై క్వాలిటీలో చేశాం. అర్జున్, చక్రవర్తి పోటీ పడి మరీ నటించారు. హీరోయిన్స్‌గా రాధిక కుమారస్వామి, సోనీ చాలా బాగా నటించారు. కళాతపస్వి కె. విశ్వనాథ్‌కి ఇది చివరి సినిమా. అమీర్ ఖాన్ తమ్ముడు ఫైజల్ ఖాన్ కూడా నటించారు' అని తెలిపారు.

అదే పొట్టేల్ ప్రత్యేకత..



శేఖర్ చంద్ర

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్కూరి డైరెక్ట్ చేసిన రూరల్ యాక్షన్ డ్రామా 'పొట్టేల్'. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే ఈ చిత్రాన్ని నిర్మించారు. శేఖర్ చంద్ర అందించిన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి.

ఈ సినిమా ఈనెల 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. 'డైరెక్టర్ సాహిత్‌తో 'సవారి' సినిమా చేశాను. తను కొత్త థాట్స్‌తో 'పొట్టేల్' కథ చెప్పినప్పుడు షాక్ అయ్యాను. కథ విని కన్నీరొచ్చింది. పిల్లల చదువు కోసం పేరెంట్స్ ఎంత స్ట్రగుల్ అయినా పడాలి అనే మంచి పర్పస్ ఈ సినిమాలో ఉంది. ఈ సినిమా డిఫరెంట్. ఏదో సినిమాకి రీ-రికార్డింగ్ చేసినట్లు ఉండదు. సందర్భం నుంచి మ్యూజిక్ క్రియేట్ అవుతున్నట్లుగా ఉంటుంది. అదే ఈ సినిమా ప్రత్యేకత. దీన్ని చాలా నేచురల్‌గా తీశారు. దానికి తగినట్టుగానే మ్యూజిక్ ఇవ్వడం పెద్ద ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఇందులో ఉన్న 4 పాటలను కాసర్ల శ్యామ్ రాశారు. ప్రతి లిరిక్ కథకు చాలా ఇంపార్టెంట్. సినిమా రిలీజ్ తర్వాత పాటలు మరింతగా రీచ్ అవుతాయి'.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

ఎయిర్‌బస్‌లో 2500 ఉద్యోగులపై వేటు



న్యూయార్క్ : బోయింగ్ బాటలో ఎయిర్‌బస్ కూడా వేలాది మంది ఉద్యోగులను ఇంటికి పంపించే పనిలో పడింది. రక్షణ, అంతరిక్షయాన రంగంలో నెలకొన్న స్తబ్దతతో ఆర్డర్లు పడిపోవడంతో తయారీ సంస్థలు పొదుపు చర్యలకు దిగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే యూరోపియన్ ఏవియేషన్ కంపెనీ ఎయిర్‌బస్ తన రక్షణ, అంతరక్ష (స్పేస్) రంగంలోని ఉద్యోగులపై వేటు వేయనుందని రిపోర్టులు వస్తోన్నాయి. ఈ కంపెనీ డిఫెన్స్, స్పేస్ రంగాల్లో 35,000 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. పెరుగుతున్న వ్యయాలను తగ్గించుకోవడానికి, రక్షణ ప్రాజెక్టుల్లో ఆలస్యం నేపథ్యంలో పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఆ కంపెనీ వర్గాల సమాచారం. ఇటీవల పశ్చిమ దేశాల్లో నెలకొంటున్న వరుస ఆందోళనలు అనేక వ్యాపారాలను దెబ్బతీస్తున్నాయి. ఇందులో అంతరిక్షయానం కూడా ఒక్కటి.

ఎయిర్‌బస్‌లో అత్యధికంగా అంతరిక్ష విభాగంలోని ఉద్యోగులపై ఎక్కువ ఉద్వాసనల ప్రభావం పడనుంది. తొలగింపుల విభాగాల్లో ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్, సైబర్ సెక్యూరిటీ కార్యకలాపాలు కూడా ఉన్నాయని బ్లూమ్‌బర్గ్ నివేదించింది. ఈ వార్తలపై ఎయిర్‌బస్ స్పందించడానికి నిరాకరించింది. మరోవైపు ఉద్యోగుల కోతలకు సంబంధించి యూనియన్‌లతో కూడా ఎయిర్‌బస్ చర్చలు జరుపుతోందని సమాచారం. ప్రముఖ విమానాల తయారీ సంస్థ బోయింగ్ కూడా ఇటీవల సంస్థలోని మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 10 శాతం మంది అంటే సుమారు 17 వేల మంది ఉద్యోగులపై వేటు వేయనున్నట్లు ప్రకటించింది. కంపెనీ తీవ్రమైన ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆ కంపెనీ సీఈఓ కెల్లీ ఓర్ట్‌బెర్గ్ తెలిపారు.

రికార్డ్ స్థాయిలో తరలిపోయిన ఎఫ్ఐఐలు

- నాలుగేండ్లలోనే అత్యధికం



ముంబయి : గత నాలుగేండ్లలో ఎప్పుడూ లేని విధంగా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్లు తమ పెట్టుబడులను తరలించుకు పోయారు. ప్రస్తుత అక్టోబర్‌లో ఇప్పటి వరకు ప్రతీ ట్రేడింగ్ సెషన్‌లోనూ నికర తరలింపులు చోటు చేసుకున్నాయి. 2020 మార్చి తర్వాత ఇదే గరిష్టం కావడం గమనార్హం. అక్టోబర్ 14 నాటికి విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ)లు ఏకంగా 7 బిలియన్ డాలర్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారని బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. కరోనా తర్వాత ఈ స్థాయిలో అమ్మకాలు చోటు చేసుకోవడం ఇదే తొలిసారి. చైనా ప్రభుత్వం వృద్ధి కోసం పలు చర్యలను ప్రకటించడంతో ఎఫ్ఐఐలు ఆ దేశానికి తరలిపోతున్నాయి. ఆ ప్రభావం భారత మార్కెట్లపై ఎక్కువగా పడుతోంది.

సెన్సెక్స్‌కు 319 పాయింట్ల నష్టం

ఆటో, ఐటి షేర్లలో అమ్మకాల ఒత్తిడితో బుధవారం సెషన్‌లో భారత స్టాక్ మార్కెట్లు నష్టాలను చవి చూశాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, పలు కంపెనీల ఆర్థిక ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశకు గురి చేయడం, విదేశీ మదుపర్ల విక్రయాలు తదితర పరిణామాలు నష్టాలకు ప్రధాన కారణమయ్యాయి. ఈ నేపథ్యంలోనే బీఎస్ఈ సెన్సెక్స్ 319 పాయింట్లు కోల్పోయి 81,501కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 86 పాయింట్ల నష్టంతో 24,971 వద్ద ముగిసింది.

టీకేఎం నుంచి కొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్

న్యూఢిల్లీ : పండుగ సీజన్ కోసం అర్బన్ క్రూయిజర్ టైజర్ ప్రత్యేక ఎడిషన్‌ను విడుదల చేసినట్టు టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) తెలిపింది. ఈ పరిమిత ఎడిషన్ రూ.20,160 విలువ కలిగిన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టీజీఏ) ప్యాకేజీతో వస్తుందని ఆ సంస్థ పేర్కొంది. లీటర్‌కు 21.5 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని తెలిపింది.

తగ్గిన వాణిజ్య లోటు

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది సెప్టెంబర్‌లో భారతదేశ దిగుమతుల్లో 1.6 శాతం తగ్గుదల చోటు చేసుకోవడంతో దేశ వాణిజ్య లోటు 20.78 బిలియన్ డాలర్లకు తగ్గింది. మరోవైపు ఎగుమతులు 0.5 శాతం పెరిగాయి. కాగా.. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక ఆందోళన పరిణామాల నేపథ్యంలో సరుకులకు డిమాండ్ సన్నగిల్లింది. ఇంతక్రితం ఆగస్టు నెలలో భారత వాణిజ్య లోటు ఏకంగా 29.7 బిలియన్ డాలర్లకు ఎగిసి 10 నెలల గరిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది.

ఎబిక్స్‌క్యాష్‌కు రూ.25 కోట్ల కాంట్రాక్టు

హైదరాబాద్ : ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ ఎబిక్స్‌క్యాష్ గ్లోబల్ సర్వీసెస్ (ఈసీజీఎస్) విజయవంతంగా ఏడాదికి రూ.25 కోట్ల చొప్పున ఆర్డర్‌ను దక్కించుకున్నట్టు తెలిపింది. ఈ కాంట్రాక్టులు హెల్త్‌కేర్, ఈ-కామర్స్, అగ్రికల్చర్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్, టెలికం రంగాల నుంచి పొందినట్టు పేర్కొంది. టాటా టెలి బిజినెస్ సర్వీసెస్‌ని సులభతరం చేయడంతో పాటుగా అమ్మకాలు, కస్టమర్ సర్వీసు కార్యకలాపాలను మెరుగుపర్చనున్నట్టు ఈసీజీఎస్ తెలిపింది.

డిజిటల్ విద్యకు స్టాండర్ట్ కాపిటల్ మద్దతు

న్యూఢిల్లీ : బ్యాంకింగేతర విత్త సంస్థ స్టాండర్ట్ కాపిటల్ కొత్తగా విద్యాసంస్థలకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐఎఫ్‌పి)లతో తరగతి గదులను డిజిటైజ్ చేయడానికి సున్నా వడ్డీతో ఈఎంఐ సౌలభ్యాన్ని అందిస్తున్నట్టు తెలిపింది. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సాంకేతికతతో నడిచే అభ్యాస అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చేందుకు మద్దతును అందించనున్నట్టు పేర్కొంది. తరగతి గదులను ఆధునీకరించడమే కాకుండా సుద్ద, మార్కర్ల వంటి వినియోగ వస్తువుల ధరపై గణనీయంగా ఆదా చేయడంలో పాఠశాలలకు సహాయపడనున్నట్టు తెలిపింది.

బజాజ్ ఆటోకు రూ.2,005 కోట్ల లాభాలు

న్యూఢిల్లీ : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ బజాజ్ ఆటో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 9 శాతం వృద్ధితో రూ.2,005 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,836 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.10,777 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ2లో 22 శాతం వృద్ధితో రూ.13,127 కోట్లకు చేరింది. ఇదే సమయంలో కంపెనీ నికర అమ్మకాలు 22 శాతం పెరిగి 7,76,711 యూనిట్లుగా నమోదయ్యాయి. ఎగుమతులు 7 శాతం వృద్ధితో 4,44,793 యూనిట్లుగా చోటు చేసుకున్నాయి.

రూ.10 నాణెంపై చైతన్య క్యాంపెయిన్

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వెల్లడి

హైదరాబాద్ : రూ.10 నాణేలను అంగీకరించడంపై తెలంగాణ వ్యాప్తంగా ప్రజా చైతన్య క్యాంపెయిన్‌ను నిర్వహించినట్టు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తెలిపింది. రాష్ట్రంలోని తమ 430 శాఖలు, 542 బిజినెస్ కరస్పాండెంట్ల ద్వారా రెండు రోజుల పబ్లిక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ (పీఏసీ) ఏర్పాటు చేసినట్టు పేర్కొంది. ఈ నాణెం చెల్లిబాటుపై ఉన్న అపోహలను తొలగించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపింది. ఈ క్యాంపెయిన్‌కు ఆర్‌బీఐ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం సహకారం అందించిందని పేర్కొంది.

ఏంఓఎంఎఫ్ నుంచి డిజిటల్ ఇండియా ఫండ్

ముంబయి : మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ (ఏంఓఎంఎఫ్) కొత్తగా డిజిటల్ ఇండియా ఫండ్‌ను ప్రారంభించినట్టు ప్రకటించింది. ఇది అక్టోబర్ 25 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. డిజిటల్ స్పేస్‌లో పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ ఈక్విటీ స్కీమ్ అని తెలిపింది. టెక్నాలజీ సంబంధిత కంపెనీల ఈక్విటీలు, ఈక్విటీ సంబంధిత సాధనాల్లో ప్రధానంగా పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలికంగా మూలధన రాబడులను కోరుకునే వారి కోసం ఈ ఫండ్‌ను రూపొందించినట్లు ఆ సంస్థ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ నికేత్ షా పేర్కొన్నారు.

ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- రూ.650 కోట్లు చెల్లిస్తే డిగ్రీ, పీజీ కాలేజీల్లో పనిచేసే 12 లక్షల మందికి మేలు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలంటూ టీపీడీఎంఏ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారక రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలంటూ కేటీఆర్‌ను బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ ప్రయివేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీ యాజమాన్యాల సంఘం కోరింది. కేటీఆర్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ప్రయివేట్ డిగ్రీ, పీజీ కాలేజీలకు ప్రభుత్వం తక్షణమే రూ.650 కోట్లు చెల్లిస్తే తమ సమస్య చాలా వరకు తీరుతుందని వారు కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరించటం కారణంగా కాలేజీల భవనాల అద్దె, సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేవలం రూ. 650 కోట్లు చెల్లిస్తే ప్రయివేట్ డిగ్రీ, పీజీ కాలేజీలపై ఆధారపడిన దాదాపు 12 లక్షల మందికి మేలు జరుగుతుందని ఈ సందర్భంగా వారు కేటీఆర్‌కు వివరించారు. ప్రభుత్వంపై ప్రధాన ప్రతిపక్షంగా ఫీజుల విడుదల కోసం కొట్లాడతామని వారికి కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వ మెడలు వంచైనా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించేలా ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల బకాయిలంటూ మాటలు చెప్పకుండా వెంటనే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడక ముందు అంతకముందున్న కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తాము చెల్లించామని ఆయన గుర్తు చేశారు. తప్పకుండా ప్రయివేట్ డిగ్రీ, పీజీ కాలేజీలకు ఫీజు బకాయిలు చెల్లించే విషయంలో ప్రభుత్వాని నిలదీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీడీఎంఏ నాయకులు ఎ పరమేశ్వర్, ఈ నర్సింహ యాదవ్, రామారావు, భాస్కర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు తెరుచుకోని ప్రయివేట్ డిగ్రీ, పీజీ కాలేజీలు

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ డిగ్రీ, పీజీ కాలేజీలు చేపట్టిన మూసివేత కార్యక్రమం రెండోరోజు బుధవారం కూడా కొనసాగింది. కాలేజీలు తెరుచుకోలేదు. పెండింగ్ ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని యాజమాన్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. రూ.2,500 కోట్లు బకాయిలున్నాయనీ, వాటిలో తక్షణమే రూ.650 కోట్లు విడుదల చేయాలని కోరాయి.

బంద్‌కు ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాల సంఘీభావం

రాష్ట్రంలోని ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజీ యాజమాన్యాలు చేపట్టిన కాలేజీల బంద్‌కు తెలంగాణ ఇంజినీరింగ్, ప్రొఫెషనల్ కాలేజీ యాజమాన్యాల సంఘం సంఘీభావం ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర చైర్మెన్ ఎన్ గౌతంరావు, కార్యదర్శి కె సునీల్‌కుమార్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత మూడేండ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడం లేదని తెలిపారు.

దీంతో రాష్ట్రంలోని అన్ని ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజీలు తీవ్ర ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వల్ల ఈ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, ఇతర సిబ్బంది తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన స్పందించి అన్ని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలనీ, తద్వారా విద్యాసంస్థల మనుగడను, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు.

ప్రభుత్వం చర్చలు జరపాలి : ఆర్ కృష్ణయ్య

మూడు రోజులుగా డిగ్రీ, పీజీ కాలేజీ యాజమాన్యాలు బంద్ నిర్వహిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోదా?అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ప్రశ్నించారు. కాలేజీ యాజమాన్యాలతో తక్షణమే చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనేక పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం వద్ద ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులకు నిధుల్లేవా?అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏయే బిల్లులను చెల్లించిందో శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాలేజీల బంద్ వల్ల పేద విద్యార్థులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

వరద బాధితులను ఆదుకోవాలి

- శంకుస్థాపనలపై ఉన్న శ్రద్ధ నష్టపరిహారం ఇప్పించడంలో లేదు : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
- సీపీఐ(ఎం), సీపీఐ, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వరద బాధితుల ధర్నా



ముగ్గురు మంత్రులున్నా అందని సాయం

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా వరద బాధితులకు నష్టపరిహారం ఇప్పించడంలో విఫలమయ్యారని, వారికి శంకుస్థాపనలపై ఉన్న శ్రద్ధ బాధితులకు సాయం అందించడంలో లేదని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. గత నెల ఒకటో తేదీన కురిసిన భారీ వర్షాల కారణంగా ఖమ్మం మున్నేరు ఉప్పొంగడంతో వరద ముంపునకు వేలాది ఇండ్లు నీటమునిగి ప్రజలు సర్వం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్సారం చేయడంతో నిరసనగా బుధవారం ఖమ్మం అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం), సీపీఐ, బీఆర్ఎస్ ఆధ్వర్యం లో బాధితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.16,500 సాయం ఇంకా వందల మంది బ్యాంక్ అకౌంట్‌లలో జమ కాలేదన్నారు. ఇండ్లు తీవ్రంగా దెబ్బతిన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షలు మంజూరు చేయడంలో వైఫల్యం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వరద ముంపు బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీకాంత్, సీపీఐ జిల్లా నాయకులు నూనె శశిధర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్‌జేసీ కృష్ణ, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, భూక్య శ్రీనివాసరావు, నంద్ర ప్రసాద్, దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, బండారు యాకయ్య, ఎస్కే ఇమామ్, శీలం వీరబాబు, ఎస్కే అమీనా, తమ్మినేని రంగారావు, బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిది రోజుకో మాట

- మంత్రుల శాఖలకు సంబంధం లేకుండా కామెంట్లు
- బడాబాబుల కోసమే హైడ్రా
- మూసీ బాధితులకు బీఆర్ఎస్ అండ: కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైడ్రా, మూసీ సుందరీకరణపై సీఎం రేవంత్ రెడ్డి రోజుకో మాట మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన హైదరాబాద్ నగర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమై మూసీ ప్రాజెక్టుపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర మంత్రులు తమ శాఖలకు సంబంధం లేని వాటిపై ఒక్కొక్కరూ ఒక్కోలా కామెంట్లు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బడాబాబుల కోసమే హైడ్రా పని చేస్తున్నదని తెలిపారు. మూసీ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బాధిత ప్రజల వద్దకు వెళతామని తెలిపారు. మూసీ ప్రాజెక్టు బాధితులు తెలంగాణ భవన్‌కు రావాలని ఆహ్వానించారు.

ప్రభుత్వం అనాలోచితంగా ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. మూసీ సుందరీకరణ, నల్లగొండకు నీళ్ల కోసం, రూ.1.50 లక్షల కోట్లు ఎక్కడివి?, డీపీఆర్ లేనేలేదు అంటూ రకరకాలుగా మాట్లాడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వమే 50 ఏండ్ల క్రితం అనుమతించి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే కూలగొడతామంటే కుదరదని హెచ్చరించారు. వంద శాతం మురుగునీటి శుద్ధి ప్లాంట్లను రూ.4 వేల కోట్లతో బీఆర్ఎస్ పాలనలోనే నిర్మించామని గుర్తుచేశారు. తాము చేసిన మూసీ శుద్ధితో నల్లగొండకు శుద్ధి చేసిన నీళ్లే వెళ్తాయని స్పష్టం చేశారు. తాము మూసీ సుందరీకరణ చేసినా ఒక్క పేదవానికి అన్యాయం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కలిసి హైదరాబాద్‌లోని ఎస్టీపీలను సందర్శిస్తామనీ, ప్రజలను కలుస్తామని చెప్పారు. కాంగ్రెస్ దిక్కుమాలిన పాలనతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ దెబ్బతిన్నదని విమర్శించారు. నిర్మాణం కాకుండా విధ్వంసం చేస్తే అప్పులు పుట్టవని హెచ్చరించారు. మూసీ సుందరీకరణ అంటూనే అదే ప్రాంతంలో 12 లక్షల చెట్లు నరికేసేందుకు ఎలా ఒప్పుకున్నారని ప్రశ్నించారు.

పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి



- వరద బాధితులందరికీ నష్ట పరిహారం అందలేదు
- మంత్రి చెప్పేవన్నీ అబద్ధాలే : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకయ్య

నవతెలంగాణ-మణుగూరు

ఏడుగురు సభ్యులతో కూడిన ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా ఏర్పాటు చేయాలని, వరద బాధితులందరికీ నష్టపరిహారం అందలేదని సీపీఐ(ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. మణుగూరు మండలంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో బుధవారం ఆర్.శ్రీను అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో కనకయ్య పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు, తదితర సంక్షేమ పథకాల అమలు కోసం గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను ప్రభుత్వం నియమిస్తుం దన్నారు. అందులో ముగ్గురు సభ్యులను స్థానిక ఎమ్మెల్యేలు సూచించే అవకాశం ఉందని తెలిపారు. ముగ్గురు సభ్యులను రాజకీయాలకతీతంగా, పారదర్శకంగా ఎమ్మెల్యేలు నియమించాలని, అలా అయితేనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

వరదల్లో నష్టపోయిన కుటుంబాలందరికీ నష్టపరిహారం అందలేదని డిమాండ్ చేశారు. జిల్లా స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి వరద బాధితులందరికీ నష్టపరిహారం అందించామని చెప్పడం అబద్ధమని తెలిపారు. పగిడేరు, శాంతినగర్, గాంధీ నగర్, సుందరయ్య నగర్, ఆదర్శనగర్, అశోక్ నగర్ గ్రామాల్లో నష్టపరిహారం అందనివారు రోజూ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు సరైన సమాధానం చెప్పలేక ప్రజలని తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. రెండో విడత లిస్టులో పేరు ఉన్న వారికి కూడా బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు పడలేదని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొడిశాల రాములు, సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు లెనిన్ బాబు, తోట పద్మ, అల్లే సుధాకర్, బొల్లం రాజు, ఆర్.శ్రీను, గిరిజన సంఘం మండల అధ్యక్షులు కోంద్రు గౌరీ, సుదర్శన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

బంధన్ ఎంఎఫ్ నుంచి రెండు కొత్త ఫండ్స్


ముంబయి : బంధన్ మ్యూచువల్ ఫండ్స్ కొత్తగా రెండు ఫండ్స్‌ను ఆవిష్కరించింది. ఇవి 2024 అక్టోబర్ 14న ప్రారంభం కాగా... 24న ముగియనున్నట్లు తెలిపింది. బంధన్ నిఫ్టీ 500 వాల్యూ 50 ఇండెక్స్ ఫండ్, బంధన్ నిఫ్టీ 500 మోమెంటం 50 ఇండెక్స్ ఫండ్‌లను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. వీటిల్లో ఇన్వెస్టర్లు కనీసం రూ.1000 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుందని తెలిపింది. కేటాయింపుల తర్వాత ఒక వేళ 15 రోజుల్లో వెనక్కి తీసుకుంటే 0.25 శాతం ఎగ్జిట్ ఛార్జ్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

బరోడా బీఎన్‌పీ పరిబాస్ ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

ముంబయి : బరోడా బీఎన్‌పీ పరిబాస్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా బరోడా బీఎన్‌పీ పరిబాస్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్‌ను విడుదల చేసింది. ఈ ఎన్ఎఫ్ఓ అక్టోబర్ 14న తెరుబడి.. 28తో ముగియనుంది. కనీస పెట్టుబడిని రూ.1,000గా నిర్ణయించింది. ఈ స్కీం రెగ్యూలర్, డైరెక్ట్ రెండు ప్లాన్ల ఆప్షన్స్ ఉంటాయని తెలిపింది.

పుతిన్‌కు 'న్యూ వరల్డ్ ఆర్డర్' కావాలి

జర్మనీ గూఢచార అధిపతి



మాస్కో అంతిమ లక్ష్యం నాటోను విభజించడం, ప్రస్తుత ప్రపంచ క్రమాన్ని మార్చడం అని జర్మన్ ఫారిన్ ఇంటెలిజెన్స్ సర్వీస్ (బీఎన్‌డీ) అధిపతి బ్రూనో కాహ్ల్ చెప్పాడు. సైనిక వ్యయం విషయంలో రష్యా నాటో దేశాలను అధిగమించిందని, అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ "పశ్చిమ దేశాల సహనం స్థాయిని పరీక్షించడం కొనసాగిస్తారని, ఘర్షణను మరింత తీవ్రతరం చేస్తారని" కాహ్ల్ సోమవారం బుండెస్టాగ్‌లోని ఎం.పి. లతో అన్నాడు. "నాటోతో ప్రత్యక్ష సైనిక ఘర్షణ మాస్కోకు ఒక ఎంపికగా మారింది" అని అతను చెప్పాడు.

గత నెలలో, ఉక్రెయిన్‌తో నాటో ప్రత్యక్ష భాగస్వామ్యాన్ని, మాస్కో ఇప్పటికే వీక్షిస్తున్న రష్యా లోపలికి ఉక్రెయిన్ ద్వారా అమెరికా క్షిపణులను ప్రయోగించే ముప్పుకు ప్రతిస్పందనగా రష్యా అణు సిద్ధాంతంలో మార్పులను పుతిన్ ప్రకటించాడు. రష్యా భూభాగంలోని సుదూర లక్ష్యాలపై దాడులకు విదేశీ సరఫరా చేసిన ఆయుధాలను ఉపయోగించడానికి అనుమతించమని కీవ్ పాశ్చాత్య దేశాలపై ఒత్తిడి చేయడంతో ఈ సవరణ జరిగింది.

"అమెరికాని యూరప్ నుంచి బయటకు నెట్టడం", 1990ల చివరి నాటి సరిహద్దులకు నాటోను కుదించడం రష్యా నాయకుడి అంతిమ లక్ష్యం అని కోల్ పేర్కొన్నాడు. "రష్యన్ ప్రభావ ప్రాంతాన్ని" ఏర్పరచాలని, "కొత్త ప్రపంచ క్రమాన్ని" స్థాపించాలని మాస్కో ప్రయత్నిస్తుంది. ఉక్రెయిన్‌తో అమెరికా నేతృత్వంలోని కూటమి సైనిక సహకారంతో పాటు నాటో తూర్పు వైపు విస్తరణను రష్యా సంఘర్షణకు మూల కారణాలలో ఒకటిగా పేర్కొంది.

వాషింగ్టన్ "ఏకపక్షవాదం" నుంచి విముక్తి పొందే అంతర్జాతీయ సంబంధాల బహుళ ధ్రువ ప్రపంచాన్ని మాస్కో ఇష్టపడుతుందని పుతిన్ చెప్పాడు. రష్యా దాని మిత్రదేశాలు "ఐక్యరాజ్య సమితి కీలక పాత్రతో అంతర్జాతీయ చట్టం యొక్క విశ్వవ్యాప్తంగా గుర్తించబడిన సూత్రాల ఆధారంగా న్యాయమైన ప్రపంచ క్రమం ఏర్పడాలని కోరుతున్నాయి" అని ఆయన ఈ నెలలో కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్ (సిఐఎస్) నాయకుల సమావేశంలో అన్నాడు. "ప్రపంచ వైవిధ్యాన్ని ప్రతిబింబించే కొత్త ప్రపంచ క్రమం ఆవిర్భవిస్తోంది. ఈ ప్రక్రియ అనివార్యం, తిరుగులేనిది" అని గత శుక్రవారం తుర్క్‌మెనిస్తాన్‌లో జరిగిన అంతర్జాతీయ ఫోరమ్‌లో పుతిన్ అన్నాడు. రష్యాపై మొదట దాడి చేయకపోతే నాటో సభ్య దేశంపై రష్యా దాడి చేయదని కూడా అతను గతంలో నొక్కి చెప్పాడు.

అంతర్జాతీయం

తైవాన్ దిగ్బంధం లక్ష్యంగా చైనా సైనిక విన్యాసాలు



బీజింగ్ తైవాన్ ద్వీపం చుట్టూ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ) కి చెందిన సంయుక్త ఆర్మీ, నేవీ, వైమానిక, రాకెట్ ఫోర్స్ దళాల విన్యాసాలను ప్రారంభించినట్టు చైనా సైనిక ప్రతినిధి సోమవారం ప్రకటించాడు. ఈ మిశ్రమ విన్యాసాలు చైనా బలగాల ఉమ్మడి సామర్థ్యాలను పరీక్షిస్తాయని, తైవాన్ ద్వీపంలోని వేర్పాటువాద శక్తులకు హెచ్చరికగా ఉపయోగపడతాయని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ ప్రతినిధి సీనియర్ కెప్టెన్ లి జి చెప్పాడు. "అక్టోబర్ 14న, పీఎల్ ఏ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ తైవాన్ జలసంధి, ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో 'జాయింట్ స్వోర్డ్-2024బి' కోడ్ పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహించడానికి దాని సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, రాకెట్ ఫోర్స్ దళాలను పంపుతోంది" అని లీ ప్రకటించాడు.

నౌకలు, విమానాలు వివిధ దిశల నుండి తైవాన్‌కు చేరుకుని వివిధ శక్తులు సమన్వయాన్ని అభ్యసించడానికి వీలు కల్పిస్తాయి. ఈ విన్యాసాలు "సముద్ర-వాయు పోరాట-సన్నద్ధత పెట్రోలింగ్‌లు, కీలకమైన ఓడరేవులు, ప్రాంతాల దిగ్బంధనాలు, సముద్ర, భూ లక్ష్యాలపై దాడులు, అలాగే ఉమ్మడిగా సమగ్ర ఆధిపత్యాన్ని సాధించడం, థియేటర్ కమాండ్ దళాల ఉమ్మడి కార్యకలాపాల సామర్థ్యాలను పరీక్షించడం"పై దృష్టి పెడతాయని కెప్టెన్ లి జి ఆ ప్రకటనలో చెప్పాడు.

"ఈ డ్రిల్ 'తైవాన్ ఇండిపెండెన్స్' దళాల వేర్పాటువాద చర్యలకు వ్యతిరేకంగా కఠినమైన హెచ్చరికగా కూడా పనిచేస్తుంది," అని లి నొక్కిచెప్పాడు. "దేశ సార్వభౌమాధికారం, జాతీయ ఐక్యతను కాపాడటానికి" ఈ విన్యాసాలు అవసరమని ఆయన చెప్పాడు. తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ సోమవారం ఉదయం తైవాన్ చుట్టూ "25 పిఎల్ ఏ విమానాలు, 7 పిఎల్ ఏ నేవీ నౌకలు, 4 అధికారిక నౌకలు" పని చేస్తున్నాయని ప్రకటించింది. దానికి ప్రతిస్పందనగా తైవాన్ తన యుద్ధ విమానాలను, నౌకాదళ నౌకలను, క్షిపణి వ్యవస్థలను మోహరించింది.

తైవాన్ నాయకుడు లై చింగ్-తే చేసిన "తైవాన్ స్వాతంత్ర్యం" ప్రకటనను చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించిన కొద్ది రోజుల తర్వాత ఈ సైనిక విన్యాసాలు జరుగుతున్నాయి. గురువారం నాడు లై చింగ్-తే ఒక ప్రసంగంలో బీజింగ్‌కు తైవాన్ ద్వీపంపై ఎటువంటి అధికారం లేదని, "తైవాన్‌కు ప్రాతినిధ్యం వహించే హక్కు చైనాకు లేదు" అని లై నొక్కిచెప్పాడు. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ తన రాజకీయ ప్రయోజనాల కోసం తైవాన్ జలసంధిలో ఉద్రిక్తతలను రెచ్చగొట్టేలా లై ప్రకటనలు చేశారని విమర్శించాడు. లై వేర్పాటువాద ప్రకటనలను బీజింగ్ గతంలో ఖండించింది.

1949లో చైనీస్ అంతర్యుద్ధం ముగిసినప్పటి నుంచి కమ్యూనిస్టుల చేతిలో ఓడిపోయిన కోమింటాంగ్ దళాల చివరి అవశేషాలకు నిలయంగా వున్న తైవాన్ వాస్తవంగా స్వయం-పరిపాలనలో ఉంది. ప్రపంచంలో 12 దేశాలు మాత్రమే ఈ ద్వీపాన్ని సార్వభౌమ దేశంగా గుర్తించాయి. బీజింగ్ వన్-చైనా సూత్రాన్ని కొనసాగిస్తుంది. తైవాన్‌ను చైనా భూభాగంతో విడదీయరాని భాగమని చైనా పరిగణిస్తుంది. చైనా శాంతియుత ఏకీకరణను ఇష్టపడుతున్నప్పటికీ, విదేశీ సహాయంతో తైపీ స్వాతంత్ర్యం కోరితే బలాన్ని ఉపయోగించుకునే హక్కును చైనా కలిగి ఉందని పేర్కొంది.